ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 329, పేజీలు : 10+4 వెల : 6.50



ఉత్తర ప్రదేశ్‌లో ఐదుగురు సజీవ దహనం 5లో

టిక్‌టాక్ యాప్‌పై అమెరికా నిషేధం


# బాబు సభలో తొక్కిసలాట



బుధవారం కందుకూరు రోడ్‌షోలో తొక్కిసలాట దృశ్యం

## కందుకూరులో అపశ్రుతి

### ప్రాణాలు కోల్పోయిన 8 మంది

### పలువురి పరిస్థితి విషమం

### రోడ్‌షో ప్రాంతంలో మిన్నుముట్టిన ఆక్రందనలు

### బాధిత కుటుంబాలకు రూ. 10లక్షల పరిహారం, చదువు సాయం ప్రకటించిన చంద్రబాబు



**కందుకూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో బుధవారం రాత్రి అపశృతి చోటు చేసుకుంది. చంద్రబాబు సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఒక్కసారిగా జరిగిన తోపులాటలో 7మంది మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొందరికి ఊపిరి ఆడకపోవడం నడ్డిరోడ్డుపై అపస్మారక స్థితిలో పడిపోవడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే పెద్దఎత్తున జనాలు తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ప్రసంగాన్నివీక్షించే నేపథ్యంలో ఒకరినొకరు తోపులాటలో ఈ దుర్ఘటన జరిగింది. ≫2



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలిసి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

# 'హోదా' ఇవ్వండి

- ప్రధాని మోడీని కలిసి మళ్లీ విన్నవించిన సిఎం జగన్
- పోలవరం నిర్వాసితులకు డిబిటి ద్వారా నష్టపరిహారం అందజేయండి
- కడప స్టీల్ ప్లాంట్‌కు సహకరించండి

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పనపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి తీవ్రంగా దెబ్బతిందని వ్యాఖ్యానించారు.విభజన వలన ఏపీకి కలిగిన నష్టాన్ని, రాష్ట్రం ఆయా రంగాల్లో ఎదు ర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రధాని నరేంద్ర మోడీకి వివరించారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వడం ద్వారా రాష్ట్ర అభ్యున్నతికి సహకరించాల న్నారు. అనేక సమస్యలకు ప్రత్యేకహోదా శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత వాటి సంఖ్య 26కు చేరిందని, కొత్త మంజూరు చేసిన మూడు వైద్యకళాశాలతో కలిపి ఇప్పటికి 14 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఒక్కొకటి మెడికల్ కళాశాల వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే అనుమతి లభించిన కాలేజీల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఆహార భద్రత, కడప స్టీల్ ప్లాంట్, తెలంగాణా డిస్కంల నుంచి రాష్ట్రానికి చెల్లించాల్సిన ≫6

# త్వరలోనే కొత్త ఐటి పాలసీ

### యాంకర్ ఐటి కంపెనీలను విశాఖకు తీసుకువస్తాం

### ఫిబ్రవరిలో ఐటి ఇన్సెంటివ్‌ల విడుదలకు చర్యలు

### రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఐటీ పాలసీని తీసుకురానుందని రాష్ట్ర పరిశ్రమల ఐటీమంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 16,17 తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ టెక్ సమ్మిట్ ఏర్పాట్లు తదితర అంశాలపై పల్సస్ గ్రూప్ లిమిటెడ్ సిఇఒ గేదెల శ్రీనుబాబు నేతృత్వంలో బుధవారం ఒక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సామావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఐటీ రంగంలో హైదరాబాద్, బెంగళూరు వంటి నగ ≫2

## సామాజిక పెన్షన్లు ఎందుకు తొలగించారు?

### సిఎం జగన్‌కు పవన్ లేఖ

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సామాజిక పింఛన్లు తొలిగింపు విషయంలో ప్రభుత్వం చెబుతున్న కారణాలు సరిగ్గా లేవని జెపిస్పీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరోపించారు. సహేతుకంగా లేని కారణాలను పెన్షన్లు తొలిగించడం ఏమీటని? ప్రశ్నించారు. పెన్షన్ మొత్తాన్నిపెంచి మరో పక్క ఈ ఘాతుకానికి పాల్పడతారా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆయన లేఖ రాసారు. వృద్ధులు, వితంతువు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రతి నెలా ≫2






బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్‌కు జ్ఞాపికను అందిస్తున్న సిఎం జగన్

# కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరమైన పర్యావరణ అనుమతుల విషయంలో కేంద్రం పరిపూర్ణ సహకారం అందిస్తోందని కేంద్ర అటవీ.పర్యావరణ శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి పర్యావరణ అనుమతుల జాప్యం వలన కలుగుతున్న ఇబ్బందులన్నింటి పరిష్కరిస్తామన్నారు.బుధవారం ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌ను కలుసుకున్నారు.ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి,శ్రీవెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహుకరించారు.కేంద్రమంత్రితో బేటీలో రాష్ట్రంలో సీమ ప్రాంతానికి మంచినీరందించేందుకు, సేద్యపు నీటి కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టుల గురించి వివరించారు.కొన్ని ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతల గురించి ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు సంబంధించి పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం జగన్ కోరారు.కరువుతో అల్లాడే ఈ ప్రాంతానికి మంచి,సాగునీరు అందించడానికి ఈ పథకం అత్యంత కీలకమైందని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న శ్రీశైలం.నాగార్జున సాగర్ రిజర్వాయర్లకు సంబంధించి పలు అంశాలను సీఎం జగన్ కేంద్రమంత్రికి వివరించారు.ఈ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు.కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్‌బోర్డు యొక్క అన్ని ఆపరేనల్ ప్రోటోకాల్స్‌ను, ఒప్పందాలను,ఆదేశాలను ఉల్లంఘిస్తోందన్నారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తనకు కృష్ణానదిపై తనకున్న వాటా హక్కులను కోల్పోవాల్సి వస్తోందని సీఎం జగన్ తెలిపారు.2021-22,2022-23 సంవత్సరాలలో తెలంగాణా రాష్ట్రం సీజన్ ప్రారంభమైన తొలిరోజు నుంచి అంటే జూన్1వ తేది నుంచే విద్యుత్తు ఉత్పత్తికోసం నీటిని వినియోగించడం ప్రారంభించిందని సీఎం జగన్ వివరించారు,.శ్రీశైలం జలాశయంలో కనీస నీటి స్థాయి 834 అడుగుల కంటే తక్కువగా ఉన్నప్పటికి, తెలంగాణా ప్రభుత్వం విద్యుత్త ఉత్పత్తి నీటి విడుదల చేయడంతో పాటు,కెఆర్ఎంబీ ముందు కనీసం ఇండెంట్‌కుడా లేకుండానే,ఏకపక్షంగా నాగార్జునసాగర్, కృష్ణాడెల్టాకు అవసరంలేన్నటికి నీటిని విడుదల చేసిందని సీఎం జగన్ తెలిపారు, విద్యుత్తు ఉత్పత్తి కోసం తెలంగాణా ప్రభుత్వం ప్రతీ ఏటా 796 అడుగుల వరకు నీటిని దిగువకు విడుదల చేయడం వల్ల శైలం రిజర్వాయరులో కనీస నీటిమట్టం నిర్వహణకు సహకరించడంలేదన్నారు,దీని వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందిని తాను గతంలో కేంద్రం దృష్టిలోకి తీసుకుని వచ్చారు.సీఎం జగన్ చెప్పినవివరాలనువిన్న కేంద్రమంత్రి భూపేంద్రయాదవ్ మాట్లాడుతూ ఏపీలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అన్ని విధాలుగా సహకరిస్తామని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సీఎం జగన్‌కు వాగ్దానం చేసారు.గిరి,మైదాన ప్రాంతాల్లో అడవుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి సీఎం జగన్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకునివెళ్లారు.ఆవిషయంలో ఆంధ్రప్రదేశ్ కృషి అభినందనీయ మన్నారు. కేంద్ర మంత్రిని కలుసుకున్న అనంతరం సిఎం జగన్‌ను ఆయనబసలో ఒడిశామంత్రి అశోకచంద్ర కలుసు కున్నారు. ఉభయ రాష్ట్రాల సాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు,పలు సమస్యలపై వారి మధ్య చర్చ జరిగింది.



బుధవారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానంతరం ఆలయం లో చైర్మన్, ఇఒలతో జస్టిస్ చంద్రచూడ్ దంపతులు

## అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**తిరుచానూరు,డిసెంబరు 28 ప్రభాతవార్త:** బుధవారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్ కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు.వీరికి ఆలయం వద్ద టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి,ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌లు ఘన స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.ధ్వజస్థంభానికి మొక్కుకున్న అనంతరం జస్టిస్ చంద్రచూడ్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు.అర్చకులు అమ్మవారి శేషవస్త్రంతో సన్మానించి,వేద ఆశీర్వాదం చేశారు.అనంతరం ఆశీర్వాద మండపంలో సిజేఐకి చైర్మన్,ఈఓ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి వస్త్రంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వీర్రాజు,టిటిడి సివిఎస్వో నరసింహ కిషోర్,డిప్యూటీ ఈఓ శాంతి,విజిఓ మనోహార్, అదనపు ఎస్పీ కులశేఖర్,డిఎస్పీ మురళీ కృష్ణ, ఆలయ ఏఈఓప్రభాకర్‌రెడ్డి,ఏవిఎస్ఓ శైలేంద్రబాబు, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కొత్త ఐటి పాలసీ

రాలతో విశాఖ పోటీపడుతోందని చెబుతూ వచ్చే ఏడాది కాలంలో విశాఖ నగరానికి పలు ఐటీ దిగ్గజ కంపెనీలు రాబోతున్నాయని వివరించారు. విశాఖను బీచ్ ఐటీ డెస్టినీగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించుకుని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయలు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ కంపెనీలకు తెలియజేసే ఉద్దేశంతోనే జనవరి నుంచి ఏప్రిల్ వరకు పలు జాతీయ అంతర్జాతీయ సదసు స్సలతోపాటు గ్లోబల్ టెక్ సదస్సునుకూడా విశాఖలో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. జనవరి 6, 7, 8 తేదీలలో ఇన్ఫినిటీ ఐటీ సదస్సు జరుగుతుందని ఆయన చెప్పారు. ఫిబ్రవరి మూడు నాలుగు తేదీలలో జి 20 సదుస్సు మార్చి మూడు, నాలుగు తేదీలలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు విశాఖలోనే నిర్వహిస్తున్నామని మంత్రి అమర్నాధ్ పేర్కొన్నారు. ఈ సదస్సు వల్ల విశాఖ నగరం అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందని చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు, గ్లోబల్ టెక్ సమ్మిట్ దార్వరా పెద్దఎత్తున ఐటీ పరిశ్రమలు, భారీ పరిశ్రమలు విశాఖకు వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఒకటి, రెండు నెలల్లో ఇన్ఫోసిస్ కార్యలాపాలు ప్రారంభిస్తుందని ఆమోజాన్ త్వరలోనే విశాఖలో అడుగుపెట్టబోతుందని అలాగే హెచ్ సిఎల్ విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, గుంటూరులలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిందని ఆయనచెప్పారు. ఐబీఎంనుకూడా విశాఖ తీసుకొచ్చేందుకు చర్యలు జరుపు తున్నామని వివరించారు. ఐటీ రంగానికి చెందిన యాంకర్ యూనిట్లు విశాఖకు వస్తే ఐటీ హాబ్‌లుగా పేరొందిన వివిధ నగరాల సరసన విశాఖ కూడా నిలుస్తుందని అమర్నాధ్ చెప్పారు.

వివిధ దేశాలలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులలో 14 శాతం మంది తెలుగు వారే ఉన్నారని ఇందులో తొమ్మిది శాతం మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే కావడం గమనార్హం అని మంత్రి చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులో కూడా ఫుడ్ ప్రాసెసెఇంగ్ టూరిజం, ఏరోస్పేస్, డిఫెన్స్, తదితర రంగాలకకు చెందిన పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి విశాఖలో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు తెలియజేస్తామని ఆయన చెప్పారు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎంఎస్ఎంఈలతోపాటు ఐటీ ఇన్సెంటివ్‌లను కూడా విడుదల చేస్తామని మంత్రి అమర్నాధ్ ఈ సందర్భంగా చెప్పారు. పల్సస్ గ్రూప్ లిమిటెడ్ సిఇఒ గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ గ్లోబల్ టెక్ సమిట్‌కు సుమారు వేయి మంది ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ సమ్మిట్‌కు సంబంధించి ఇప్పటికే భువనేశ్వర్, ఢిల్లీ, హైదరాబాద్‌లో రోడ్ షోలు నిర్వహించామని చెప్పారు. అదేవిధంగా జి 20 దేశాలలో కూడా ఈ సదస్సు ప్రాధాన్యత వివరించి ఐటీ రంగానికి చెందిన పారిశ్రామిక వేత్తలను సదస్సుకు ఆహ్వానించనున్నామని ఆయన చెప్పారు. ప్రతి ఏడాది మన రాష్ట్రంలో 40 నుంచి 50 వేల మంది ఐటీ ప్రొఫెషనల్స్ ఇక్కడ ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారని, విశాఖను ఐటీ డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి సఫలీకళ్ళతమైతే ఈ ప్రాంతానికి చెందిన ఐటీ ప్రొఫెషనల్స్‌కు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయని ఆయన సభ వ్యక్తం చేశారు.

## మంచేస్తున్న మంచు

### అమెరికాలో 66మంది మృతి

**న్యూయార్క్, డిసెంబర్ 28:** అమెరికాలో మంచు తుఫాన్ విలయం కొనసాగుతోంది. బాంబు సైక్లోన్ ప్రారంభమైనప్పటి నుంచి అత్యంత ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో దాదాపు 20 వేల జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. మంగళవారం ఉదయం వరకు 66 మంది మరణించారు. ఒక్క బఫెలో నగరంలోనే 34మంది చనిపోయారు. బఫెలో నగరం మంచులో కూరుకుపోయింది. దాంతో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

# బాబు సభలో తొక్కిసలాట

రాత్రి సమయం కావడంతో ఒక్కసారి చోటు చేసుకున్న తోపులాటలో కొంతమంది మురుగు కాలువలో పడిపోవడం, మరొకొందరు తొక్కిసలాటలో పడిపోవడంతో అగస్మాత్తుగా జరిగిన జరిగిన ఈ సంఘటనతో ఎక్కడ ఏమిజరుగుతుందోనని ప్రజలు బీతిల్లిపోయారు. చంద్రబాబు తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసి జరిగిన సంఘటనపై ఆరాతీసేలోపే ఘోరప్రమాదం చోటుచేసుకుంది. రోడ్‌షోలో ప్రజలు కిక్కిరిసిపోవడంతో జరిగిన ఈ ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున తరలివచ్చిన



ఆసుపత్రిలో బాధితుల కుటుంబాలను పరామర్శిస్తున్న చంద్రబాబు

టిడిపి శ్రేణులలో జోష్ నింపే చంద్రబాబు పర్యటనలో చోటుచేసుకున్న అపస్మతితతో పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ఊహించని విధంగా ప్రజలు తరలిరావడం రోడ్డుషోకు ఇరు వైపుల ఇరుకైన ప్రాంతం కావడం ఏర్పాటు అవస మేర చేయక పోవడం వంటి కారణాలతోనే జరిగిన ఈ దుర్ఘటనలో ఇంతమంది ప్రాణాలు కోల్పోయారు. రాత్రి సమయం అయినప్పటికి చంద్రబాబును చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలి రావడం జరిగింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘోరప్రమా దంతో రోడ్డు షోలో ఆర్తనాదాలు మిన్నంటాయి. అర్ధగంట సేపు ఎవరు చనిపోయారో, ఎవరు గాయపడ్డారో తెలుసుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేయాల్సి వచ్చింది. కుటుంబసభ్యులను కోల్పోయిన వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. తీవ్రంగా గాయపడిన వారిని వైద్యులు బతికించడానికి డాక్టర్లు ప్రయత్నం చేసినప్పటికి ఆకుటుంబాల్లో విషాదం మిగిలింది. ఆ కుటుంబాల్లో పెద్దదిక్కును కోల్పోవడమే కాకుండా, ఇరువురు మహిళలుకూడా ప్రాణాలుకోల్పోయారు. వైద్యశాలలోచికిత్స పొందుతున్న వారుకూడా అప్పస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన సేవలు అందించడంలో అధికార యంత్రాంగం శ్రమిస్తుంది. ఈ ఘోరప్రమాదాన్ని కన్నులార చూసిన చంద్రబాబుసైతం విషాదవదనంతో బాధితకుటుంబాలను ఆదుకోవడానికి నడుం బిగించారు. బాధిత కటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమేకుండా, అండగా నిలుస్తానన్న చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మృతులకు అంత్యక్రియలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఎనిమిదికి చేరిన మృతులసంఖ్య:**

ఒక్కసారిగా జరిగిన ఈ దుర్ఘటనతో సభాప్రాంగణంలో అందరూ భీతిల్లిపోయ్యారు. ర్యాలీలో తోపులాట జరగడంతో ఈ పరిస్థితి జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఈ ఘటనలో గుడ్లూరు మండలం అమ్మవారిపాలెంకు చెందిన చిన్న కొండయ్య, కందుకూరు పట్టణం గుర్రంవారి పాలెంకు చెందిన కాకుమాను రాజా, ఆత్మకూరుకు చెందిన దేవినేని రవీంద్ర, కొండములుసుపాలెంకు చెందిన కలవకూరియానాది, కందుకూరు మండలం ఒగూరుగ్రామానికి చెందిన గడ్డం మధుబాబు, కందుకూరు పట్టణానికి చెందిన పురుషోత్తమ్, ఉలవపాడుకు చెందిన విజయ్‌తో పాటు మరో మహిళ మృతిచెందారు.

**మృతులకు ఒక్కొక్కరికి రూ.10లక్షల పరిహారం:**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన ఒక్కొక్క మృతుల కుటుంబాలకు ఒక్కొరికిక రూ.10లక్షలు చొప్పున చంద్రబాబు పరిహారం ప్రకటించారు.

## తొలగించారు?

ఇచ్చే ఫించన్లను తగ్గించుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పేదలను ఇబ్బందుల పాలు చేసే విధంగా ఉందని లేఖలో ఆరోపించారు.పించన్లు ఎందుకు తొలిగించకూడదో చెప్పాలంటూ సుమారు 4లక్షలు మంది లబ్దిదారులకు నోటీసు జారీ చేసారు. పేదలైన వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులను ఇప్పటి వరకు పొందుతున్న పించన్లకు దూరం చేయడం కోసమే నోటీసులు ఇచ్చారని అర్థం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.నోటీసులో పేర్కొన్న కారణాలు సహేతుకంగా లేవన్నారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలంలో కొందరు వృద్ధులకు వేల ఎకరాల భూములు ఉన్నాయని కారణం చూపారన్నారు. అదే కనుక నిజమైతే వృద్ధులకు ఆ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

పెనుకొండ ప్రాంతంలో రజక వృత్తిపై ఆధారపడిన రామక్కకు 158 ఇళ్లు ఉన్నాయని నోటీసులో చూసారు.నిజంగా అన్ని ఇళ్లకు ఆమెకు ఉంటే వెంటనే ఆ ఇళ్లు చూపించి ఇళ్ల తాళాలు ఇవ్వండన్నారు.మీ ప్రభుత్వ రికార్డుల ప్రకారం అంతటి ఆస్తి పరులే అయితే ఫించన్ల కోసం కార్యాలయాల చుట్టూ, మీవాలంటీర్ల చుట్టూ ఎందుకు తిరుగుతారు? అని ప్రశ్నించారు.విద్యుత్తు బిల్లు పెరిగిందనో,ఇంటి విస్తీర్ణం ఎక్కువైందనో రద్దు చేయాలని చూడటం విచిత్రంగా ఉందని పవన్ తన లేఖలో పవన్ పేర్కొన్నారు

## వైకుంఠద్వారదర్శనానికి పటిష్ట ఏర్పాట్లు

### పదిరోజులు భక్తులకు సకల సౌకర్యాలు : టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల, డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1, వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలతో బాటు 11వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. సామాన్య భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లుచేస్తున్నామన్నారు.

వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, విజిఓ బాలిరెడ్డితో కలసి తిరుమలలో క్యూలైన్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, అన్న ప్రసాదం భవనం తదితర వాటిని పరిశీలించారు. జనవరి 1నుంచి 11వరకు తిరుమలకు విచ్చేసే భక్తులకు తాగునీరు, టీ,కాఫీ అన్నప్రసాదాలు విస్తృతంగా పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జనవరి 1నుంచి 11వ తేదీ వరకు బ్రేక్ దర్శనాల కోసం విఐపిల సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపారు. స్వయంగా వచ్చే విఐపిలకు బ్రేక్ దర్శనాలు కల్పిస్తా మన్నారు. సామాన్యభక్తులు తిరుపతి ఆఫ్‌లైన్‌లో టోకెన్లు పొంది వైకుంఠ ద్వార దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల త్వరితగతిన వైకుంఠద్వార దర్శనం చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. తిరుమలలో టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తు లతో చైర్మన్ సుబ్బారెడ్డి సంభాషించి అభిప్రాయం రాబట్టారు.

### వారం - వర్జ్యం

29-12-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ

సప్తమి రా.12-04; పూర్వాభాద్ర సా.05-46

వర్జ్యం తె.03-02 ల 04-34

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** సహోద్యోగులతో సఖ్యత ఏర్పడు తుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**వృషభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృధా ఖర్చులను నివారిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి. స్త్రీలకు శుభ యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** క్రీడాకారులకు, కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయాణ సూచన.

**తుల:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** శుభ వార్తలు వింటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహన యోగం.

**కుంభం:** విలువైన వస్తువులు కొనుగోలు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.

**మీనం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థానచలనం/పదోన్నతి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.19 కోట్లు

మరణాలు-66.86 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 194

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 12

మృతులు -0

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 972762
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
08981 16970 31288 40806 54018
62394 71662 74179 75376 85143
4th Prize Rs.200/-
0819 1999 2714 3084 4440 5317 8263
9017 9230 9616
5th Prize Rs.100/-
0092 0323 3426 3690 4242 4339 4924
6241 8495 8965
6th Prize Rs.50/-
0006 2002 3132 4887 5928 7497 8760
0240 2099 3222 4959 5976 7549 8808
0508 2194 3401 4967 6267 7562 8857
0540 2234 3409 5054 6392 7769 9006
0610 2251 3542 5102 6534 7907 9231
0619 2316 3850 5108 6555 7931 9555
0814 2352 3870 5384 6562 7970 9599
0865 2562 3880 5534 6688 8025 9797
1467 2626 4061 5570 6692 8177 9933
1597 2729 4159 5587 6698 8192 9951
1692 2794 4319 5623 6699 8251
1717 2845 4420 5652 6778 8652
1755 2906 4709 5684 6938 8707
1838 2916 4784 5792 7169 8721
1929 3087 4864 5871 7296 8726

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 248327
2nd Prize Rs.7000/- 15231
3rd Prize Rs.3500/-
00605 23509 29642 36170 48358
71570 78562 78952 85727 91738
4th Prize Rs.200/-
0573 2436 2964 3301 3496 4957 7465
8609 8673 9849
5th Prize Rs.100/-
0176 0700 1193 1557 3650 3726 3998
4913 6532 7579
6th Prize Rs.50/-
0008 1768 3122 5113 6696 7864 8939
0227 1771 3383 5116 6779 7905 9062
0259 1860 3617 5369 6979 7950 9105
0519 2081 3738 5497 6998 8068 9204
0765 2114 3791 5735 7026 8120 9242
0852 2133 3811 5966 7124 8352 9625
0911 2230 3865 6148 7197 8386 9629
1076 2271 4064 6186 7254 8464 9670
1181 2354 4089 6232 7319 8530 9700
1296 2464 4462 6287 7357 8598 9947
1464 2517 4556 6294 7413 8640
1552 2614 4784 6352 7491 8674
1553 2952 4952 6481 7494 8695
1682 3031 4956 6558 7679 8866
1717 3091 5093 6565 7839 8884

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 885431
2nd Prize Rs.7000/- 34019
3rd Prize Rs.3500/-
03890 11540 30281 58000 66190
75073 85028 95180 96792 99867
4th Prize Rs.200/-
1147 1789 3620 4096 4652 4936 7581
8471 9415 9435
5th Prize Rs.100/-
1368 2139 2247 4299 5613 7049 7525
8613 9466 9881
6th Prize Rs.50/-
0089 1263 2354 3360 4931 6193 7982
0130 1275 2395 3601 5074 6244 8068
0188 1459 2450 3746 5337 6258 8519
0291 1596 2578 3756 5355 6303 8597
0330 1620 2584 3974 5409 6394 8645
0345 1630 2642 3993 5421 6481 8906
0488 1654 2889 4074 5501 6631 8999
0565 1692 2911 4266 5536 6660 9260
0602 1834 2933 4282 5594 6683 9301
0771 1868 2986 4321 5659 6924 9439
0870 2054 3180 4325 5665 7471
0974 2128 3192 4406 5763 7482
1040 2171 3224 4422 5797 7889
1135 2188 3285 4428 5809 7907
1225 2352 3342 4697 5930 7948

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 652679
2nd Prize Rs.7000/- 24628
3rd Prize Rs.3500/-
11087 14749 23425 31350 44747
48083 48873 52508 91546 99404
4th Prize Rs.200/-
2593 3791 4522 4738 5064 5965 6351
6644 8748 9865
5th Prize Rs.100/-
0447 1186 5175 5413 6077 6455 6542
9184 9781 9867
6th Prize Rs.50/-
0098 1295 3255 4750 5742 6926 9206
0312 1534 3284 4789 5813 7338 9232
0345 1597 3454 4801 5877 7603 9514
0466 1605 3599 4835 5941 7761 9539
0599 1678 3707 4843 5962 7911 9607
0686 1687 3803 4845 5995 7971 9630
0708 2016 3868 4928 6017 8011 9639
0751 2087 3903 5116 6066 8244 9687
0859 2246 3924 5184 6162 8657 9888
0947 2341 3974 5211 6304 8658 9992
0973 2726 4033 5276 6386 8896
1115 2858 4168 5460 6398 8964
1130 3076 4263 5465 6754 9076
1137 3170 4559 5525 6831 9106
1184 3237 4635 5591 6861 9189

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 184295
2nd Prize Rs.7000/- 71288
3rd Prize Rs.3500/-
13391 19656 28038 31797 36272
43330 71576 83552 88342 98494
4th Prize Rs.200/-
0317 1906 2175 2908 3225 6264 8671
8741 9509 9643
5th Prize Rs.100/-
1605 2873 3367 4862 5049 5617 5824
7203 9247 9729
6th Prize Rs.50/-
0029 1524 3362 4722 6605 7978 8979
0129 1586 3605 4894 6629 8076 9008
0151 1730 3648 4965 6858 8112 9225
0336 1800 3737 5053 6895 8279 9353
0481 1952 3809 5286 6916 8311 9399
0535 2055 3999 5427 6929 8420 9490
0550 2057 4035 5432 7041 8444 9557
0555 2287 4100 5447 7099 8471 9814
0765 2520 4103 5529 7120 8610 9898
0966 2683 4151 5541 7124 8673 9977
0992 2771 4184 5738 7404 8675
1015 2829 4259 5739 7421 8686
1033 2902 4450 5923 7487 8755
1148 3125 4455 6176 7571 8850
1361 3312 4488 6224 7832 8946

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 341584
2nd Prize Rs.7000/- 07724
3rd Prize Rs.3500/-
11190 13391 14727 16448 26789
42393 51199 62983 71024 95511
4th Prize Rs.200/-
0925 1162 1236 1595 1978 4098 4116
6005 6302 7564
5th Prize Rs.100/-
5114 5505 5648 6189 6697 6954 7850
8360 9682 9781
6th Prize Rs.50/-
0073 1655 2856 4659 6370 7976 9097
0386 1825 3153 4877 6717 8015 9183
0667 1968 3274 4884 6850 8034 9314
0724 1971 3483 4973 7036 8092 9325
0833 2036 3846 5318 7137 8236 9506
0941 2123 3895 5563 7376 8320 9645
0957 2218 4001 5605 7386 8512 9719
1053 2285 4079 5677 7414 8551 9810
1141 2322 4177 5814 7589 8565 9883
1281 2386 4222 5842 7620 8571 9919
1487 2416 4315 5930 7625 8578
1534 2433 4338 6022 7756 8649
1555 2539 4412 6140 7889 8872
1590 2762 4421 6154 7911 8935
1646 2801 4609 6291 7968 8950

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 469112
2nd Prize Rs.7000/- 93502
3rd Prize Rs.3500/-
32754 36340 38634 53368 59766
62217 68139 70579 71070 82685
4th Prize Rs.200/-
1283 1928 2537 2652 2811 4724 4920
5103 6423 9416
5th Prize Rs.100/-
0066 0337 1032 1313 4740 6717 6863
6892 6899 7141
6th Prize Rs.50/-
0032 2292 3944 5429 7099 8009 9073
0048 2361 4274 5469 7118 8114 9136
0064 2517 4296 5476 7128 8186 9204
0080 2580 4404 5569 7209 8399 9354
0107 2724 4470 5617 7215 8414 9552
0178 2779 4484 5747 7238 8458 9607
0216 3059 4531 5773 7377 8464 9716
0320 3234 4564 5805 7437 8544 9776
0368 3242 4571 5815 7543 8561 9902
0392 3336 4587 5904 7638 8657 9992
0812 3433 4796 5919 7645 8827
1186 3489 4863 6361 7728 8960
1905 3613 4942 6484 7764 8966
2022 3711 5192 6711 7867 8978
2273 3793 5224 6937 7998 9021

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 217128
2nd Prize Rs.7000/- 08788
3rd Prize Rs.3500/-
00999 03251 21251 25482 35274
43032 70219 77170 87731 98353
4th Prize Rs.200/-
0912 2020 2367 2693 4698 5236 5918
7427 8457 8757
5th Prize Rs.100/-
0396 0485 0895 1411 1689 3831 3876
4556 4745 6159
6th Prize Rs.50/-
0471 1974 2933 4550 5717 7295 9209
0581 1998 3019 4617 5730 7296 9217
0588 2040 3119 4708 5791 7476 9237
0620 2122 3145 4717 5801 7634 9266
0773 2174 3290 4730 6210 7722 9335
0781 2281 3297 4785 6304 7758 9364
0814 2291 3519 4790 6835 8318 9467
0859 2441 3521 4934 6858 8564 9582
0862 2481 3569 5083 7036 8599 9806
0904 2516 3879 5247 7096 8784 9879
1384 2600 4222 5365 7165 8821
1395 2630 4248 5392 7194 8834
1536 2656 4325 5417 7219 8854
1657 2790 4411 5444 7236 8979
1865 2800 4483 5478 7251 9167

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 127709
2nd Prize Rs.7000/- 47406
3rd Prize Rs.3500/-
03091 16418 21261 35925 42854
46160 46179 83753 92544 99527
4th Prize Rs.200/-
3297 5473 6015 6801 6802 7548 7950
8548 8589 9788
5th Prize Rs.100/-
2419 3546 4123 4324 4883 5723 5794
6673 6829 7518
6th Prize Rs.50/-
0122 1690 3026 4577 6412 7715 8960
0470 1743 3123 4629 6554 7915 9058
0476 1818 3192 4681 6561 7935 9251
0483 1885 3278 4687 6620 8001 9340
0520 1970 3502 4991 6641 8132 9502
0556 2008 3689 5022 6706 8217 9816
0562 2184 3704 5054 7023 8277 9856
0580 2211 3924 5190 7034 8291 9888
1029 2235 4074 5495 7122 8302 9948
1101 2247 4303 5522 7199 8448 9956
1323 2344 4330 5736 7257 8509
1343 2374 4384 5893 7466 8797
1365 2641 4449 6025 7546 8812
1592 2655 4485 6074 7593 8821
1677 2903 4529 6119 7656 8877

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 937345
2nd Prize Rs.7000/- 54135
3rd Prize Rs.3500/-
09442 16507 25078 31344 31491
33317 41143 63717 66958 86132
4th Prize Rs.200/-
0649 1916 2802 4034 5200 6700 6951
6985 7765 8112
5th Prize Rs.100/-
1345 2905 3677 4660 4781 5265 6446
6865 9191 9352
6th Prize Rs.50/-
0064 1621 3658 4586 6177 7881 9504
0320 1634 3708 4698 6583 7940 9610
0395 1845 3935 4828 6628 7981 9661
0550 1994 4154 4843 6669 8013 9678
0602 2017 4172 4915 6682 8327 9823
0676 2153 4204 4924 6721 8372 9841
0711 2262 4243 4927 6766 8507 9843
0720 2289 4274 4981 6940 8686 9861
0781 2700 4301 5002 7084 8809 9878
0931 2726 4323 5206 7210 8974 9899
0946 2728 4387 5385 7254 9063
1274 2882 4500 5484 7322 9109
1333 3046 4502 5736 7401 9214
1351 3443 4567 5938 7453 9223
1560 3509 4574 6062 7688 9481

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 468576
2nd Prize Rs.7000/- 79821
3rd Prize Rs.3500/-
13960 24137 35213 46262 57594
68406 79618 81336 81923 92635
4th Prize Rs.200/-
0059 1084 1105 2121 2193 3839 5792
8341 9286 9715
5th Prize Rs.100/-
0135 1959 2575 3245 3742 6108 7050
9073 9683 9717
6th Prize Rs.50/-
0119 1508 3737 5303 6380 7426 8702
0310 1650 3904 5370 6438 7490 8832
0314 1716 4006 5423 6459 7588 8868
0382 2243 4012 5467 6507 7593 9005
0384 2370 4100 5476 6511 7667 9117
0517 2645 4205 5608 6541 7872 9167
0736 2663 4457 5711 6726 7930 9212
0759 2741 4530 5749 6768 7957 9346
0885 2797 4542 5777 6866 8153 9628
0974 2897 4563 5867 6877 8240 9774
1008 3032 4599 5880 6934 8278
1116 3114 4885 6075 7011 8308
1137 3135 4998 6127 7132 8496
1314 3163 5139 6218 7255 8563
1315 3419 5299 6292 7379 8592

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 434411
2nd Prize Rs.7000/- 78762
3rd Prize Rs.3500/-
12905 23415 23926 34103 45384
56191 67644 78326 89743 91465
4th Prize Rs.200/-
0490 0603 1719 1738 1903 2655 5025
5218 6193 6497
5th Prize Rs.100/-
1798 3158 4223 4688 5850 5883 6838
6873 8325 8557
6th Prize Rs.50/-
0124 1587 2967 4136 5896 7310 8759
0192 1668 2977 4195 6109 7360 9089
0221 1760 3388 4591 6279 7747 9105
0250 2125 3404 4617 6384 7807 9176
0366 2144 3424 4679 6520 7901 9398
0660 2158 3455 4706 6633 7957 9501
0830 2203 3515 4747 6677 8002 9555
0951 2305 3528 4845 6774 8029 9559
1039 2345 3605 5319 6837 8181 9682
1129 2459 3637 5323 6924 8214 9781
1154 2477 3922 5457 7005 8334
1299 2480 3992 5544 7092 8366
1318 2793 4040 5662 7093 8582
1363 2919 4098 5676 7122 8736
1431 2939 4113 5798 7158 8748

## ఎమ్మెల్యే, పోలీస్ వేధింపులకు తాళలేక

# టిడిపి నేత ఆత్మహత్యాయత్నం

### కావలి ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించిన టిడిపి నేత, వైద్యశాలకు తరలింపు



డిఎస్పీతో మాట్లాడుతున్న బీద రవిచంద్ర

**కావలి(నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, పోలీసుల వేధింపు లకు తాళలేక బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన తెలుగుయువత నెల్లూరు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడి హర్ష ఎమ్మెల్యే నివాసం వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం మధ్యాహ్నం తీవ్ర సంచలనం సృష్టించింది. స్థాని కులు గుర్తించి కావలి డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసు కున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు హుటాహుటిన వైద్యశాలకు పరుగులు తీశారు. వైద్యశాలలో అపస్మారకస్థితిలో పడి వున్న పైడి హర్షను చూసిన ఆయన తల్లి, భార్య, కుటుంబ సభ్యుల రోదనలతో ఆ ప్రాంతం దద్ధరిల్లింది. దీంతో టిడిపి నేతలు ఉద్వేగానికి లోనయ్యారు. కావలి డిఎస్పీ,సిఐలు, ఎస్ఐలు వైద్యశాలకు తరలి వెళ్లారు. పైడి హర్ష పరిస్థితి విషమంగా వుందన్న వైద్యులు చెప్పడంతో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. అంబులెన్స్‌లో పోలీసులు ఎక్కడంతో టిడిపి నేతలు మండిపడ్డారు. పోలీసుల అవసరం తమకులేదని అంబులెన్స్ నుంచి దిగిపోవాలని కేకలు వేయడంతో పోలీసులు దిగిపోయారు. నెల్లూరు వైద్యశాల వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేస్తే మంచిపద్ధతి కాదని బీద రవిచంద్ర హెచ్చరికలు చేశారు.

**పైడి హర్ష సెల్ఫీ వీడియో...**

ఒక దళితుడుగా రాజకీయాల్లో తిరగడం నేరమా... కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పినట్లు వైఎస్సార్సీలో చేరలేదని తనపై రౌడీషీట్ ఓపెన్ చేయించారని ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిన తెలుగు యువత నేత పైడిహర్ష సెల్ఫీ వీడియో తీవ్ర సంచలనం సృష్టించింది. తనను ఆర్థికంగా వేధించి పోలీసుల చేత తన కడుపు కొట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళిత జాతి ఏకంకావాలని ఆ సెల్ఫీవీడియోలో పిలుపుని చ్చారు. ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు చేసినఅరాచకాలను సెల్ఫీ వీడియోద్వారా పైడి హర్ష బయటపెట్టడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.

**పోలీసులు బరి తెగించి ప్రవర్తిస్తున్నారు**

పోలీసులు బరితెగించి ప్రవర్తిస్తున్నారని, మీకు పెళ్లాం, బిడ్డలు వున్నారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో హెచ్చరి కలుచేశారు. అపస్మారక పరిస్థితులలో వైద్యశాలలో వున్న పైడి హర్షను చూసి బీద రవిచంద్ర చలించి పోయారు. పైడి హర్ష వీడియో రికార్డులు పరిశీలిం చడంతో బీద మీడియాతో మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రూరల్ సిఐ రాజేష్, బిట్రగుంట ఎస్ఐ వేధింపులకు తాళలేక, తట్టుకోలేక తెలుగుయువత నేత పైడి హర్ష పురుగు మందు సేవించి ఆత్మహత్యాయాత్నా నికి పాల్పడటం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. హర్ష ప్రాణాలకు ముప్పువాటిల్లితే కావలి ఎమ్మెల్యే, పోలీసులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. వైఎస్సార్సీలో చేరి కండవ వేసుకోకపోతే కాల్చేస్తామని పోలీసులు బెదిరించడం వ్యవస్థకే సిగ్గుచేటన్నారు.ఎంత మంది కాలుస్తారో రావాలని ఆయన పోలీసులకు సవాళ్లు విసిరారు.

## తాత్కాలికం కాదు... ఇకపై శాశ్వతమే!

### తిరుపతి జిల్లా కలెక్టరేట్ భవనాలుగా టిటిడి పద్మావతి నిలయం




**తిరుమల, డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం ఏడుకొండలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు వసతి కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుచానూరు సమీపంలో నిర్మించిన పద్మావతి నిలయం భవనాలు (ప్రస్తుతం తిరుపతి జిల్లా తాత్కాలిక కలెక్టరేట్) రానున్న రోజుల్లో పూర్తిగా జిల్లా కలెక్ట రేట్‌కు అప్పగించనున్నారని సమాచారం. ఇందుకు ఈ భవనాలను సుమారు 100 కోట్ల రూపాయలకు ప్రభుత్వానికి విక్రయించే యోచనలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ భవనాలను రానున్న రోజుల్లో పక్కాగా ప్రభుత్వానికి టిటిడి అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. గత ఏడాదిలో రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత చిత్తూరు జిల్లాను విభజించి కొన్ని మండలాలతో బాటు నెల్లూరుజిల్లాలోని కొన్ని మండలా లను తిరుపతి జిల్లాలో విలీనంచేశారు. గత ఏడాదికిపైగా తిరుపతి జిల్లా పాలన సాగిస్తున్నారు. ఈ భవనాలకు నెల వారీగా అద్దెరూపంలో టిటిడికి చెల్లిస్తోంది. ఇప్పుడు ఏకంగా ఈభవనాలను ప్రభుత్వానికి వంద కోట్లకు అప్పగిం చాలని నిర్ణయించింది. గతంలో రెండేళ్ల క్రిందట టిటిడి భక్తులకు సౌకర్యంగా 75కోట్లతో ఈభవనాలను నిర్మిచింది. తొలుత కోవిడ్ 19 పునరావాస కేంద్రంగా నిర్వహించుకోగా ఆ తరువాత జిల్లా కలెక్టరేట్ తాత్కాలిక భవనాలకు అప్ప గించింది. ఇప్పుడు ఈ భవనాలను 100 కోట్లకు ప్రభుత్వా నికి అప్పగించాలని ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

## సిఎం జగన్‌కు శ్రీవారి ఆశీస్సులుండాలి

### ఎమ్మెల్యే కొడాలి నాని



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందరికీ మంచిజరగాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులు జగన్‌పై ఉండాలన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజ ేశారు. 2023 నూతన సంవత్సర క్యాలండర్, డైరీలు బహుకరించారు.

## హామీలు నేరవేర్చకుండా ఓట్లు ఎలా అడగాలి?



బుధవారం గ్రామ వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి

**రాపూరు(నెల్లూరు), డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా మరలా ప్రజలను ఓట్లు ఎలా అడగా లని నెల్లూరుజిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లోని తెలుగు గంగ అతిధిగృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయం కన్వీనర్‌లు, గ్రామ వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగమైన సోమశిల..స్వర్ణముఖి కెనాల్ పనులు తిరిగి ప్రారంబించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన కాలువ పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిం దన్నారు. మళ్లీ తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఇది నమ్మిన ఈప్రాంత ప్రజలు పెద్దఎత్తున ఓట్లువేసి అధిక మెజారిటీ ఇచ్చారన్నారు. అయితే తనతోపాటు నాయకుల ఇచ్చిన హామీలు మాత్రం అమలు కాలేదన్నారు. తాను ఎన్నిసార్లు దీనిపై నివేదిక సమర్పించినప్పటికి ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు. గ్రామాలలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సమస్య పరిష్కరించాలని అధికారులను కోరితే కేంద్రం నుండి జలజీవన్ మీషన్ నిధులు వస్తాయని వాటితో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెపుతున్నారన్నారు.

ఈ మాట తాము ప్రజలకు చేపితే కేంద్రం నిధులతో మీరు పనులు చేస్తే మీరు ఎమ్మెల్యేలుగా ఎందుకని ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం ఫించన్‌లకు, పధకాలకు ఓట్లువేసే పరిస్థితివుంటే, గతంలో వున్న ప్రభుత్వం కూడా ఫించన్‌లు ఇచ్చిందని అయితే వారు కోంత తక్కువ ఇచ్చేవారని, మనం కోంత ఎక్కువ ఇస్తున్నామంటూ ఎమ్మెల్యే ఆనం మాట్లాడటంతో సభకు హాజరైన వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలుసైతం ప్రజలందరి మనస్సులలో వున్న మాటా ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి బహాటంగా బయటకు చేప్పారని ఇలా చెప్పటం ఒక్క అనం రామనారాయణ రెడ్డికే సాధ్యమంటూ చర్చించుకున్నారు. నాలుగేళ్ళ ప్రభుత్వంలో మనము ఒక్క ప్రాజెక్టు అయినా కట్టామా, లేక శంకుస్థాపన చేశామా ఇలా వుంటే ప్రజల దగ్గరుకు వెళ్లి మళ్లీ ఓట్లు ఎలా అడగాలి అంటూ ఆనం ఆవేదన వ్యక్తం చేశారు.

## మాంత్రికుని హత్య కేసులో ఆరుగురు అరెస్టు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిపట్టణానికి సమీపంలోని ఉపాధ్యాయ నగర్‌లో ఈనెల 21న జరిగిన మాంత్రికుడు,తాంత్రీకుడు చంద్రయ్య హత్యకేసు మిస్టరిని పోలీసులు వారంలో ఛేదించారు. ఈ కేసులో 6 గురిని అరెస్టు చేసినట్లు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డివైయస్‌పి విశ్వనాథం తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీకాళహస్తి ఉపాధ్యాయనగర్‌లో ఉంటూ భూత వైద్యుడుగా ప్రస్దిది చెందిన చంద్రయ్య (56)ను ఈ నెల 21న గుర్తుతెలియని వ్యక్తులు కిరాతంగా చంపారని ఆయనతనయుడు చంద్రగిరి రుద్ర టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు.ఈ మేరకుకేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులు చంద్రయ్య పీకను కోయడంతోపాటు, కడుపులో, ఎదరోమ్ములపై పొడిచిచంపి నట్లు గుర్తించా మన్నారు. నిందితులు హారికృష్ణ, సురేష్‌లు వారి కుటుంబ పరిస్థితి బాగా లేకుండా ఇంట్లో కొంత మందికి అనారోగ్యం ఉండడంతో భూత వైద్యుడు చంద్రయ్యాచ్చారివద్దకు వెళ్లి చంద్రయ్యకు సొమ్ములు చెల్లించి పూజలు చేయించారు. వారి ఇంట్లో ఆరోగ్యం నయంకాబడి మరల అనారోగ్యం రావటం, ఇంట్లోప్రమాదాలు జరుగుతుండటంతో ఇందంతా చంద్రయ్యకు విన్నవించారు. దీంతో చంద్రయ్య ముద్దాయిల వద్ద ఎక్కువ డబ్బులు డిమాండ్ చేసే వారని, ఇవ్వకుంటే వారిని వారి కుటుంబసభ్యులను హతమారుస్తామని బెదిరించటంతో ముందుగా ముద్దాయిలే చంద్రయ్యను చంపాలనుకొన్నారు.సురేష్ హారికృష్ణలు స్నేహితులు శ్రీనివాసులు, గుణశేఖర్, శశికుమార్,మల్లికార్జులకు రూ.2లక్షలు ఇవ్వటానికి ఒప్పందం కుదుర్చుకొని చంద్రయ్య ఆచారిని హత్య చేయించారు. ఈ కేసులో నిందితులు హారికృష్ణ(24),సరేష్ (29),శ్రీనివాసులు(20), గుణ శేఖర్(24), శశికుమార్ (25)మల్లికార్జున్ (48)లనుఆరెస్టు చేసినట్లు వివరించారు.

## సిఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం నేరమా?

### ఎవరో కాల్ చేస్తే వైఎస్సార్సీ నాయకుల దుకాణంపై పగ



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా ముఖ్యమంత్రికి జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు బహుమతిగా వైఎస్ఆర్సీ మైనారిటీ నాయకులు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్‌కు సంబంధించి కలర్స్ ప్లాజా వస్త్ర దుకాణం ముందు భాగంలో ఉన్న మెట్లు పగులకొట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్, వైఎస్సార్సీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కలర్స్ ప్లాజా వస్త్ర దుకాణాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికా రులు దొంగల లాగా అర్ధరాత్రులు పగులకొట్టారని తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ మున్వర్ వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంట నడిచినటువంటి వ్యక్తిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఇటీవల జరిగిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరల పంపిణీ చేసిన పాపానికి మున్సిపల్‌అధికారులు సయ్యద్ మున్వర్ దుకాణాన్ని కూల్చివేయడానికి రావడం మంచి పద్ధతి కాదన్నారు. విషయం తెలుసుకుని వెంటనే నేను మా పార్టీ కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు ఇక్కడికి వచ్చి అధికారులను నిలదీస్తే మాకు ఎవరో ఫోన్ చేశారు అని పొంతన లేని సమాధానాలు చెప్పి అక్కడ నుంచి అధికారులు జారుకున్నారని తెలిపారు.

కాలువ పూడికలు తీయాలనుకుంటే అన్ని దుకాణాల ముందు పగులకొట్టాలనే కానీ మున్వర్ దుకాణం ముందే ఎందుకు పగులకొట్టారని ప్రశ్నించారు. పక్కనే 25 అడుగుల రోడ్డులో 7 అంతస్థుల భవనం నిర్మాణం జరుగుతుంటే దాని మీద అనేక ఫిర్యాదులు వస్తే కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లు మూసుకునిపోయాయా అని తీవ్రంగా ఆరోపించారు. మున్వర్‌కు సంబంధించిన ఈ ఆస్తి ఆక్రమణ కాదని, ప్రభుత్వ ఆస్తి కాదని, చిన్నపాటి లోపం కూడా లేదని వివరించారు. అయితే కేవలం జగనన్న జన్మదిన రోజున కేక్ కట్ చేసి, పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన పాపానికి మంచి బహుమానము మున్సిపల్ అధికారులు ఇచ్చారన్నారు. వీటన్నింటికి కారణంవెనుక నుంచి ఎవరు నడిపిం చారో మీ అందరికి తెలుసునన్నారు.

మా జోలికొచ్చిన అధికారి ఎవ్వరూ కూడా ఇప్పటివరకు బాగుపడలేదని, ప్రశాంతంగా జిల్లా వదిలి వెళ్లలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కోసం పని చేసిన ఏ నాయకుల మీద, కార్యకర్తల మీద అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మేమందరం రాజన్న భక్తులం, జగనన్న సైనికులం, జగన్మోహన్‌రెడ్డి కోసం ప్రాణాలు సైతం అర్పించేదానికి సిద్ధంగా ఉన్నటువంటి వ్యక్తులమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి జన్మభూమి కమిటీల మీటింగులో మా మీద కేసులు, కౌన్సిల్ మీటింగ్‌లో కేసులు, అలాగే రౌడీషీట్లు, అన్ని భరించుకుంటే మా కష్టంతో గద్దెనెక్కిన కొంతమంది దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారన్నారు. నెల్లూరు నగరంలో ఏమి జరుగుతుందో తెలుసుకుని పార్టీ కోసం కష్టం చేస్తున్న వారికి అన్యాయం జరగకుండా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నటువంటి వారి మీద కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని జగనన్నను, జిల్లా పార్టీ పెద్దలను విజ్ఞప్తి చేసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు దామవరపు రాజశేఖర్, ఇంతియాజ్, గోగుల నాగరాజు, నాయకులు మున్వర్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (10-01-23): PX19GOL3404710; అదోని (10-01-23): P4J4GOL3479906, 3330469; అక్కయ్యపాలెం జీఎల్ (10-01-23): PI90GOL3437672; అమలాపురం (10-01-23): P5T2GOL3481423, 3481547, 3455399, 3438308, 3481235, 3481123, 3481251, 3481381; అనకాపల్లి (10-01-23): P570GOL3326699, 3390211, 3413769, 3384221; చీరాల (10-01-23): P6R9GOL3456126, 3390251, 3446200, 3382985, 3456223, 3457102, 3463657, 3462192, 3463133; కడప (10-01-23): P583GOL3438613, 3392608; డాబాగార్డెన్స్ జీఎల్ (10-01-23): PI55GOL3445158; ద్వారకానగర్ జీఎల్ (10-01-23): PI52GOL3484262, 3468330, 3319597, 3360809, 3441001, 3449691, 3441144; ఏలూరు (10-01-23): P566GOL3334278, 3334237, 3334319, 3374496, 3355305; గిద్దలూరు (10-01-23): PU35GOL3346669, 3453232, 3445472, 3382891, 3346784, 3445364, 3346850; గుడివాడ (10-01-23): P563GOL3469518, 3447804, 3482213, 3399172, 3342033, 3446360, 3340252, 3342113, 3429439; గూడూర్ (10-01-23): P5N7GOL3446235, 3446013, 3456504; గుంటూర్ (11-01-23): P443GOL3390401, 3353039, 3390207, 3384333, 3490672, 3413524, 3335777, 3408155, 3405479, 3352938, 3354265, 3335789, 3335738, 3352805, 3354331, 3342243, 3335531, 3413622, 3437304, 3437345, 3335800; హెచ్‌బీ కాలనీ జీఎల్ (11-01-23): PI58GOL3429546, 3482346, 3332979; హిందూపూర్ (11-01-23): P4J6GOL3381588, 3332976, 3431654, 3367972; జగ్గయ్యపేట (11-01-23): P6I2GOL3399570; జంగారెడ్డిగూడెం (11-01-23): PU29GOL3339016, 3341612; కాకినాడ (11-01-23): P469GOL3321459; కంచర పాలెం జీఎల్ (11-01-23): PI54GOL3393337, 3482698, 3432585, 3438615, 3471246; కాశీబుగ్గ (11-01-23): P6X9GOL3449313, 3382716, 3418825; కావలి (11-01-23): P6L6GOL3361467, 3347385, 3367719, 3361552, 3368455, 3367785; కొత్తపేట గుంటూరు (11-01-23): P73FGOL3413827, 3389352, 3332945, 3389423; కూర్మన్నపాలెం జీఎల్ (11-01-23): PI57GOL3339640, 3487461, 3383543, 3383788, 3383679, 3366153, 3476158, 3421249, 3444455, 3366558, 3461830, 3432652, 3470709; కర్నూలు (11-01-23): P482GOL3453197, 3454881, 3454781, 3326669, 3372043; మచిలీపట్నం (11-01-23): P5L7GOL3384720, 3404065; మధురవాడ జీఎల్ (11-01-23): PI93GOL3354837, 3352419, 3319907, 3438610, 3468268, 3419931; మార్కాపూర్ (12-01-23): PW03GOL3439386, 3439503, 3439545; మద్రిపాలెం జీఎల్ (12-01-23): PI94GOL3331304, 3355434, 3454603; నంద్యాల (12-01-23): P4J5GOL3321138, 3428748, 3414818, 3396829, 3361215, 3412380, 3404918; నెల్లూరు (12-01-23): P468GOL3400642, 3494366, 3476086, 3438612, 3421492, 3413214, 3438033, 3455850, 3422514, 3458264, 3494602, 3439700, 3461030, 3422554, 3445749, 3374427, 3348507, 3413727, 3422476, 3373829, 3398567, 3420678, 3413155, 3413762, 3422583, 3430562, 3333035, 3361293, 3461410, 3457822, 3460786, 3432098, 3334362, 3348628, 3439893; నెల్లూరు జీఎల్ (12-01-23): P19IGOL3431989, 3489079, 3445769, 3432193, 3358038, 3325347, 3432307, 3428741, 3333421, 3333466; కొత్త గాజువాక జీఎల్ (12-01-23): PI53GOL3455845, 3463116, 3325694; పాత గాజువాక జీఎల్ (12-01-23): PB47GOL3366198, 3324961, 3389955, 3382155, 3439221, 3445262, 3322030, 3383269, 3384970, 3439423; ఒంగోలె (12-01-23): P564GOL3439154; పాలకొల్లు (12-01-23): P6Y1GOL3480582, 3456114; పెద్దవాల్తైర్ జీఎల్ (12-01-23): PI56GOL3445527, 3488796, 3367122, 3365213, 3390159, 3481422, 3340144, 3482730, 3421270, 3470512; పెందుర్తి జీఎల్ (12-01-23): PI92GOL3456129, 3335707, 3330703, 3359122, 3479635, 3321750, 3334710, 3491618, 3448991, 3429223, 3354570, 3420618, 3351571, 3397155, 3325273, 3431573, 3480671, 3385431, 3359901, 3432370, 3436685, 3333076, 3441024; పిడుగురాళ్ల (12-01-23): PT59GOL3464075; పీలేరు (12-01-23): P6U9GOL3339742, 3330329; రెల్వే కోడూరు (13-01-23): PW04GOL3342174, 3342430, 3420968, 3342504, 3331165, 3420173, 3420426, 3342322, 3338606, 3341939; రాజమండ్రి (13-01-23): P467GOL3339480, 3406437, 3383083; రాజం (13-01-23): PU36GOL3429356, 3429212, 3368693; రాజంపేట (13-01-23): PT66GOL3445279, 3347645, 3438088; రవీంద్ర నగర్ జీఎల్ (13-01-23): PI95GOL3335169, 3488019, 3414677, 3476273, 3444957, 3372570, 3386447, 3439337, 3481130, 3483799, 3482955; రాయచోటి (13-01-23): P6Y3GOL3338285, 3338700, 3332724, 3331299, 3333533, 3438969, 3358895, 3374100, 3373219, 3422054, 3373165, 3331251, 3338506, 3338553; శ్రీకాకుళం (13-01-23): P525GOL3354942; శ్రీకాళహస్తి (13-01-23): PX96GOL3354659, 3431322, 3489058; శృంగవరపు కోట (13-01-23): P25WGOL3383173; సూళ్లూరుపేట (13-01-23): PT47GOL3334527, 3326871, 3398511; తాడిపత్రి (13-01-23): P6F5GOL3445342, 3398064, 3398161, 3445757, 3329967, 3385688, 3411769; తణుకు (13-01-23): P6I4GOL3406824, 3331028, 3353043, 3405682, 3470353; తెనాలి (13-01-23): P5L0GOL3437484, 3405576, 3428558, 3405536, 3405690, 3405650; తిరుపతి (16-01-23): P442GOL3398212, 3382096, 3438690, 3453873, 3382040, 3453775; తుని (16-01-23): P6I3GOL3341447; విజయవాడ (16-01-23): P409GOL3428613, 3405027, 3326309, 3399045, 3366154; విజయవాడ అడిషనల్ (16-01-23): PA76GOL3420645, 3431357, 3321466, 3431601, 3445709; వైజాగ్ (16-01-23): P408GOL3384371, 3384553, 3327065, 3397620, 3432091, 3419261, 3322297, 3445189, 3463168, 3412532, 3463240, 3397942, 3422070, 3338352, 3463065, 3463131, 3362013, 3441242, 3445103, 3412439, 3384633, 3384447, 3440310, 3391083, 3444868, 3362575, 3428719, 3455135, 3397380, 3475723, 3412928, 3441410, 3338098, 3340368, 3391625, 3334342, 3480692, 3455411, 3390885, 3382951, 3464429, 3412914, 3490312, 3397575; వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (16-01-23): PB91GOL3431166, 3334173, 3398552, 3398492, 3468218; విజయనగరం (16-01-23): P470GOL3492184, 3368083, 3492425, 3322879, 3436749, 3493526, 3471433, 3404870, 3406389, 3483319, 3325314, 3456356, 3321889, 3456151, 3358526, 3416197

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనిషి ఎదగడానికి ఇరవైయేళ్లుగాని ఇంకాఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెంకడ్ల యుద్ధం చాలు.

-కింగ్ బడోయిన్

# వణుకుతున్న అగ్రరాజ్యం!

తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. పర్యావరణానికి మానవుడు ఎంతగా కీడు చేస్తున్నాడో అంతకు వందరెట్లకుపైగా మానవజాతిపై ప్రకృతి విరుచుకుపడుతున్నది. నానాబీభత్సం చేస్తూ వందల, వేలాది ప్రాణాలతోసహా కోట్లాది రూపాయల ఆస్తులకు నష్టాన్ని కలిగిస్తున్నది. అభివృద్ధి పేరుతో మానవుడు వాతావరణానికి చేస్తున్న కీడు తిరిగి మానవజాతి జీవనానికే విఘాతం కలిగిస్తున్నది.పరిస్థితి ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పర్యావరణం పేరుతో శాస్త్రజ్ఞులు ఎన్నివిజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకునేవారే కరవైపోయారు. పర్యావరణ పరిరక్షణకు ఏదో నామమాత్రపు సమావేశాలు, సభలు పెట్టి తీర్మానాలు చేసి చేతులు దులుపుకుంటున్న ఫలితంగా విపత్తుల మీద విపత్తులు మానవజాతిపై దాడిచేస్తున్నాయి. అగ్రరాజ్యంగా విర్రవీగే అమెరికా ప్రస్తుతం బాంబ్‌సైక్లోన్ చేస్తున్న బీభత్సంతో చిగురుటాకులా వణికిపోతున్నది. ప్రధానంగా ఉత్తర అమెరికాలో వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడంతో రహదారులు, భవనాలు, కాలనీలకు కాలనీలే మంచులో కూరుకుపోయాయి. జనం ఎటూ కదలలేని పరిస్థితుల్లో నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్నారు. మంగళవారం వరకు అరవైఆరు మంది మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. కెనడాలోనూ తుఫాన్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. రహదారులపై వాహనాలు కూడా కన్పించనంతగా మంచుకురుస్తుంది. ఈ మంచుకుప్పల కింద మరెంత మంది సమాధి అయ్యారో తెలియని అయోమయపరిస్థితి. అమెరికాలోని అధిక ప్రాంతాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. మైనస్ నలభై డిగ్రీల కన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదు కావడంతో ఐదు నిమిషాలు కూడా బయట ఉండలేని పరిస్థితి. కొన్ని మియామిలో, నష్లవ్ తదితర ప్రాంతాల్లో మైనస్ యాభైరెండు డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. మరొకపక్క గంటకు డెబ్బైఒక్కమైళ్ల వేగంతో చలిగాలులు వీయడంతో వాతావరణం బీభత్సంగా తయారైంది. న్యూయార్క్‌లోని స్నైడర్‌లో యాభైఆరు అంగుళాలు, వాటర్‌టౌన్‌లో ముప్పైనాలుగు అంగుళాలు మంచుకురి సినట్లు నమోదు అయింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎనిమిది అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. దాదాపు ఇరవై కోట్ల మందిపై సైక్లోన్ ప్రభావం ఉందని అధికార వర్గాలే చెబుతున్నాయి. అధికశాతం విమాన సర్వీసులు రద్దు చేశారు. ఏయిర్ పోర్టులు మూసి వేశారు. కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లు పద్దెనిమిది అడుగులు మంచుతో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ సరఫరా లేక లక్షలాది మంది చీకట్లో మగ్గుతున్నారు. బాంబ్‌సైక్లోన్ అమెరికాపై విరుచు కుపడడం ఇది మొదటిసారి కాదు చివరిది కూడా కాకపో వచ్చు. ఎప్పటి నుంచో ఈ మంచు తుఫాన్‌లు దాడికి అమెరికా గురవుతున్నా 1980లో అంచనాలకు మించి విపరీతంగా మంచు కురవడం, గాలులు వీయడంతో బాంబ్‌సైక్లోన్ పేరు పెట్టారు. 1988, 1993, 1996, 2016 ఇలా ఎన్నోసార్లు ఈ బాంబ్‌సైక్లోన్ విరుచుకు పడుతూనే ఉంది. ఇవేకాదు ఎన్నో తుఫాన్‌లు హరికేన్లు సృష్టించిన బీభత్సం అంతా ఇంతాకాదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరిన్ని బాంబ్‌సైక్లోన్లు విరుచుకుపడే అవకాశం ఉందని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో వస్తున్నమార్పుల కారణంగా మొత్తం ప్రపంచమే రాబోయే రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కోబోతుందని వారు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది కూడా గత వేసవిలో భారత్‌లో కూడా తీవ్రమైన ఎండలతో అతలాకుతలమైన విషయం గుర్తు చేస్తున్నారు. రాబోయే వేసవి మరింత తీవ్రంగా ఉండవచ్చునని హెచ్చరిస్తున్నారు. వీటన్నింటికి కారణం మానవుడు పర్యావరణం పట్ల వ్యవహరిస్తున్న తీరేనన్నే విషయం కాదనలేని వాస్తవం. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రపంచ నేతలు అంతర్జాతీయ సదస్సుల్లో చర్చోపచర్చలు చేయడం, ప్రకటనలతో కాలం గడుపుతున్నారే తప్ప ఆచరణకు వచ్చేసరికి ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీనివల్ల అటు వాతావరణంలోనూ, భూమి అంతర్భాగంలోనూ ఎన్నోమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా భూతాపం పెరగుదల కారణంగా యేడాదియేడాదికి వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దానిఫలితంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. ఎప్పుడు వర్షాలు వస్తాయో? ఎక్కడ భారీ వర్షాలు కురుస్తాయో? ఎక్కడ కుంభవృష్టి చెప్పలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణ వర్షపాతం ఇరవై నుండి ముప్పై మిల్లీమీటర్లు ఉంటే ఇప్పుడు గరిష్టంగా కొన్ని ప్రాంతాల్లో నాలుగైదు గంటల్లో పదిహేను నుంచి ముప్పై సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయ్యేలా వాతావరణం వికటించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పట్టణాలు, ఎన్నో నగరాలు వరదముంపునకు గురవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మాటలతో కాకుండా త్రికరణ శుద్ధిగా పటిష్టమైన కార్యాచరణతో అడుగులు వేయాల్సిన తరుణమిది. ఈ బాధ్యతను పాలకులపైనే వదలకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రపంచాధినేతలు అందరూ కలిసి కట్టుగా నడుం కట్టకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

కవులూ, రచయితలూ బతికినంత కాలం చచ్చినట్టు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.



ముని మాణిక్యం

## ప్రజావాక్కు



### విద్యార్థులకు నాసిరకం బియ్యం సరఫరా

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నెలకుసరిపడా బియ్యాన్ని ప్రభుత్వం పౌర సరఫరాశాఖ ద్వారా సరఫరా చేస్తుంది. జయశంకర్ జిల్లాలో మాత్రండిసెంబర్‌నెలలో ప్రభుత్వపాఠశాలలకు వచ్చిన బియ్యం నాసిరకంగా ఉండి ఎరుపురంగులో ముక్కవాసన వస్తున్నాయి. కొన్ని బియ్యం బస్తాలలో తెల్లపురుగులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. పేద, బడుగు, బలహీన విద్యార్థులకు బలవర్థకమైన ఆహారాన్నిఅందించాలని లక్ష్యంతో మధ్యాహ్నభోజనాన్ని ప్రవేశ పెట్టారు.పౌరసరఫరాశాఖ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం నాసిరకంగాఉండడంతో విద్యార్థులు అన్నాన్నితినకుండాకడుపు మార్చుకుంటున్నారు. ఇకనైనా పౌరసరఫరాలశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన, రుచికరమైన తెలుపు రంగులో ఉండే బియ్యాన్ని సరఫరా చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### కేంద్ర పథకాలకు గ్రహణం!

రాష్ట్రప్రభుత్వం తన వాటాగా సమకూర్చవలసిన నిధులు విడుదల చేయకపోవడంతో పలు కేంద్ర అభివృద్ధి పథకాలు రాష్ట్రంలో అమలు కాని దుస్థితి నెలకొంది. తాజాగా కేంద్రం 70 శాతం నిధులు సమకూర్చే సాగునీటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 30 శాతం నిధులు ఇవ్వకపోవడంతో కేంద్రం ఆప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం లేదన్న వార్త చాలా బాధ కలిగిస్తున్నది. రాష్ట్ర జనాభాలో 70 శాతం మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయరంగం మీద ఆధారపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వఆర్థిక పరిస్థితికి వ్యవసాయ రంగమే కీలకం. అలాంటి కీలక రంగంపై నిధులు వెచ్చించకుండాఉదాసీనంగా ఉండటంపాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతున్నది. రానున్న కాలంలో ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర భవిష్యత్తు మరింత అంధకారమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ,విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిసంవత్సర కాలం గడచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు,పాలనవికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశ్రమల్లో భద్రతా లోపాలు

పరిశ్రమలలో భద్రతా లోపాలు కార్మికుల పాలిట శాపంగా మారుతున్నాయి. భద్రతాప్రమాణాలను గాలికొదిలేసి పరిశ్రమల నునడుపుతున్న యాజమాన్యంపై ప్రభుత్వాలుఎలాంటి నిఘా, నియంత్రన వ్యవస్థ నెలకొల్పకపోగా,వారిపై ఎలాంటి క్రమశిక్షణాచర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. యాజమాన్యాల నిర్లక్ష్యంతో చోటు చేసుకుంటున్న అగ్నిప్రమాదాలు, పేళ్లల్లో ఉద్యోగులతోపాటు పరిసర ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ప్రమాదాలు జరిగినప్పుడల్లా తత్సంబంధిత అధికారులు హంగామా చేయడం, హడావిడిగా కమిటీలు వేయడం, మొక్కుబడి ఎంక్వయిరీలు చేయడం, తర్వాత ఆ నివేదికలను బుట్టదాఖలుచేయడం నిత్యకృత్యమైపోయింది.ఇప్పటికైనా కర్మాగారాల,అగ్నిమాపకఅధికారులు స్పందించిపరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల భద్రతా చట్టం మరింత పకడ్బందీగా అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యం అందుబాటులో ఉండాలి

ప్రసవం కోసం నరకయాతన అనుభవించి తల్లీబిడ్డ మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకోవడం బాధాకరం.డాక్టర్లు, వైద్యసదుపాయాలు లేక 180 కిలోమీటర్లు అంబులెన్స్‌లోనేప్రయాణించి మృత్యువాతపడటం విషాదకరం. స్థానిక ఆస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు లేక మూడు దావఖానాలకు తిప్పినఘటన ప్రభుత్వఆస్పత్రుల నిర్వహణపై సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటలు ప్రయాణించి నరకయాతనతో ప్రసవించి బిడ్డకు జన్మనిచ్చి ఆమె ఆ తర్వాత పసిగుడ్డు మరణించడం వారి కుటుంబంలోతీవ్రశోకం మిగిల్చింది.ఇలాంటిసంఘటనలు మారుమూల ప్రాంతాల్లో ఎక్కడా జరగకుండా ప్రభుత్వం24గంటల వైద్యం, డాక్టర్లు, నర్సులను తప్పకుండా అందుబాటులో ఉంచాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### వసతులు కల్పించాలి

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అన్ని వసతులతో నిర్మించినప్రయాణికులు వేచిఉండే గది,మరుగుదొడ్లు 24 గంటలు తాళాల వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.రైలు ఆలస్యమైతే గంటల కొద్దీఎదురుచూసేందుకు వృద్ధులు,మహిళలు,పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

-ఎం.రాఘవేంద్ర, కర్నూలు


# న్యాయ విచారణే సరైన పరిష్కారం..

అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమే మిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరంఉంది.లేనిపక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తామునిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికిచేసేఎత్తుగడగా భావించకతప్పదు.ఈ అతిసంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయవిచారణ జరిపి దోషులనుకఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి.



నీలం సంపత్

యూనిటరీ, ఫెడరల్ లక్షణాలు కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధమైన తమ అధికార పరిధులకు లోబడి భారత యూనియన్‌లో ఏ రాష్ట్రంలో జరిగిన నేరాలపైనైనా రాష్ట్ర లేదా కేంద్ర నేర విచారణ సంస్థల చేత విచారణ జరిపే వెసులుబాటు ఉంటుంది.ఈనేపథ్యంలో మనదేశంలో గత 75సంవత్సరాల కాలంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అనేక ఆర్థికనేరాలు, కుంభకోణాలపై ఆయా రాష్ట్రాల పోలీసుశాఖలు సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా కొన్ని ప్రత్యేకమైన కేసులను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన పనిచేస్తున్న సి.బి.ఐకి అప్పగించినప్పుడు నిష్పాక్షిక విచారణతో నేరాల మూలాలలోకి వెళ్లి నేర విచారణను పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వాధినేతలను సైతం నేరస్తులుగా రుజువు చేసి వారికి శిక్షపడేలా చేసిన సంఘటనలూ ఉన్నాయని చరిత్ర చెబుతోంది.భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయపార్టీ నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు జరిగినంతకాలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలకాస్కారమే లేకుండేదేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎప్పుడైతే జాతీయ రాజకీయపార్టీలకు ప్రత్యామ్నాయంగా వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాల ఏర్పాటు మొదలై కేంద్రంలోనూ సంకీర్ణాల యుగం ప్రారంభమైందో అప్పటి నుండి కేంద్రం ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్రాల అధికారాలను హరిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నదీ జలాల పంపిణీ వివాదాలు, సరిహద్దుల వివాదాలు, రాష్ట్రాల జిఎస్టీ వాటాను రాష్ట్రాలకు కేటాయించడం లేదనే వాదనలతోపాటు ఇంకా జాతీయస్థాయి ప్రాజెక్టులతోపాటు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించడం లేదనే ఆరోపణలూ షరామామూలుగా వినపడుతున్నాయి. 2014 కన్నా ముందు ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ తర్వాత కేంద్రంలో ఏర్పాటైన ప్రభుత్వం తమ పార్టీ అధికారంలో లేని రాష్ట్రాల అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా పూర్తిస్థాయి వివక్షతో కక్షపూరితంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వైనం బహిరంగ రహస్యమే. మరోవైపు రాష్ట్రాలు కూడా కేంద్ర నిధులను దారిమళ్లిస్తూ క్రిమినల్ చర్యలకు పూనుకుంటున్నాయనే అభియోగాలలోనూ తోసిరాజనలేం. యూనిటరీ, ఫెడరల్ స్ఫూర్తే ఆరో ప్రాణంగా కొనసాగాల్సిన పాలనకు దిక్సూచిగా రాజ్యాంగమే స్వయంగా కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను తయారు చేయడం గమనార్హం. వాటిని త్రికరణ శుద్ధిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాటించాల్సిందేనని ఆదేశించినా రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తిలోదకాలిస్తూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలూ, ప్రత్యారోపణలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెల్లబుచ్చుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ క్రీడలో నష్టపోతున్నది మాత్రం ఖచ్చితంగా ప్రజలేనని చెప్పకతప్పదు. రాజ్యాంగవ్యవస్థల్లో భాగంగా పూర్తి స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన సంస్థగా నేర పరిశోధన, నేర విచారణ బాధ్యతను నిర్వర్తించాల్సిన సి.బి.ఐతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఐ.టి విభాగాలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వ్యవహరిస్తాయనే విమర్శలను ఆది నుండీ ఎదుర్కొంటున్నప్పటికీ 2014 తర్వాత సదరు దర్యాప్తు ఏజెన్సీలు కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో వారి ఆదేశాలతో వారి




రాజకీయ శత్రువులపై వేల సంఖ్యలో కేసులను నమోదు చేసి వేధిస్తున్నాయనే ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి. 95 శాతం ఈడి కేసులు దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతలపైనే నమోదు కావడం దిగ్భ్రాంతి గొలుపుతోంది. అయితే వేల సంఖ్యలో కేసులు నమోదు చేసినా పదుల సంఖ్యలో కూడా నేర నిర్ధారణ జరిపి శిక్షలు వేయించలేకపోవడాన్ని బట్టి సదరు నేరారోపణలన్నీ కుట్రపూరితాలేననే ప్రతిపక్ష పార్టీల భావనకు బలం చేకూరుతుంది. దీనికి బలాన్ని చేకూర్చే విధంగా పై చట్టాల ఉల్లంఘనకు సంబంధించి ఎన్ని కేసులున్నా అధికారపార్టీలో చేరిన మరుక్షణమే అన్ని కేసులపై విచారణ ఆటోమెటిక్‌గా సద్దుమణగడం విస్మయాన్ని కలిగిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో దుబ్బాక, హుజురాబాద్, శాసనసభ ఉప ఎన్నికల తర్వాత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్యసంబంధాలు ఉప్పూనిప్పుగా మారడం గమనార్హం. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫాంహౌస్‌లో నలుగురు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల కొనుగోలుకు ఎర వేసి తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర చేసినారనే అభియోగంపై ముగ్గురువ్యక్తుల అరెస్టు బహిరంగ రహస్యమే. ఈ పరిణామాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యంత సమర్థులైన పోలీసు అధికారులచే సిట్‌ని ఏర్పాటు చేసి దర్యాప్తుని ప్రారంభించింది. ఈ సిట్ దర్యాప్తులో సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వాధినేత జోక్యం చేసుకుంటూ విచారణ తాలూకు ఆడియోలు, వీడియోలను దేశవ్యాప్తంగా లీకులు చేయడం దర్యాప్తు తాలూకు ప్రాథమిక నియమాల ఉల్లంఘనగా భావించి తమకు న్యాయం జరగాలంటే ఎమ్మెల్యేల ఎర కేసుని సి.బి.ఐ చేత విచారణకు ఆదేశించాలని ముద్దాయిలు చేసిన విజ్ఞప్తితోపాటు, సదరు కేసులో ఏ సంబంధం లేకున్నా తమ పార్టీపెద్దలను అందులో ఇరికించి తమపై తమ పార్టీపై బురద జల్లుతున్నారనే సాకుతో బిజెపి నాయకులు సైతం సిట్‌ని రద్దు చేసి సిబిఐ చేత విచారణ జరిపించాలని హైకోర్టుని ఆశ్రయించగా వారి అభ్యర్థనను అంగీకరిస్తూ సిట్‌ని రద్దు చేసి కేసుని సి.బి.ఐకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ తీర్పుని రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించడంగమనార్హం. కేంద్ర ప్రభుత్వ జేబుసంస్థ అయిన సి.బి.ఐచే దర్యాప్తు ఉత్తర్వులపై కేంద్ర మంత్రి చంకలుగుద్దుకోవడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలను బట్టి ఈ తీర్పుని హైకోర్టు డివిజన్ బెంచ్ ద్వారా గాని లేదా సుప్రీంకోర్టులో గాని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సిట్ సవాల్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రపంచంలో రెండో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వెలుగొందుతున్న మనదేశ నేరవిచారణ సంస్థల ప్రతిష్టపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కొలువుతీరిన రాజకీయ పార్టీల నేతలే బురద జల్లుతున్న వైనంతో సదరు నేర విచారణ ఏజెన్సీలతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్లనే ప్రజలకు విశ్వాసం సన్నగిల్లే ప్రమాదముందని చెప్పకతప్పదు. సాక్షాత్తూ శాసనసభ్యులనే 100 కోట్ల రూపాయల ధరతో అంగట్లో సరుకులలాగా ఓ ముగ్గురు సభ్యుల ముఠా కొనుగోలు చేయడానికి ప్రయత్నించిందనే రాజకీయ అవినీతి ఆరోపణకు సంబంధించిన ఓ అత్యంత హేయమైన, దురదృష్టకరమైన ఈ సంఘటన సిట్ ద్వారా వద్దని ఒకరు, సిబిఐ ద్వారా వద్దని మరొకరు న్యాయపోరాటం చేస్తున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజల్లో ఈ రెండు నేర విచారణ సంస్థలు అధికార పార్టీల అడుగులకు మడుగులొత్తుతూ అంతిమ తీర్పుని వారికి అనుకూలంగా ఇచ్చేవే అనే అభిప్రాయాన్ని కలిగించినట్లేననే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో సదరు అత్యంత దురదృష్టకర సంఘటనను సిట్టింగ్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించడం సరైందనే నిర్ణయానికి రెండుప్రభుత్వాలు రాకపోవడానికి కారణమే మిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో రెండు ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంతో ఈ ఎమ్మెల్యేల ఎరకేసులో ఎదుటివారిని దోషులుగా మార్చి తాము నిర్దోషులంటూ ప్రజలకు చెప్పుకోవడానికి చేసే ఎత్తుగడగా భావించక తప్పదు. ఈ అతి సంవేదనా శీలవాతావరణంలో దేశ సర్వోన్నత న్యాయస్థానమే సుమోటోగా ఈ కేసుపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ నాలుగో మూలస్తంభమైన మీడియా తగిన చొరవతో ఈ ప్రజాభిష్టాన్ని ఈదేశ సర్వోన్నత న్యాయస్థానానికి చేరవేసి ఎమ్మెల్యేల ఎరకేసు పరిష్కారానికి కృషి చేయాలి. ●

# ముడుపుల అవినీతికి చరమగీతం పాడేదెలా?

ఎస్. జైనుల్లా అబెద్దీన్ బాష

రాష్ట్రంలోని ఖజానా కార్యాలయాల్లో అవినీతి జడలు విప్పింది. కమిషన్లు ఇచ్చుకోనిదే బిల్లులు పుచ్చుకోలేక పోతున్నామని పలువురు వాపోతున్న విషయం అందరికీ తెలిసిందే.వివిధ శాఖల ఖర్చులకు సంబంధించిన బిల్లులపై ఆంక్షలు అమలులో ఉండడం ముడుపులకు ఊతమిస్తున్నది. ఆర్థికశాఖ ఏ బిల్లుల చెల్లింపులపై ఎప్పుడు ఆంక్షలు విధిస్తుందో తెలియని పరిస్థితుల్లో సాధ్యమైనంత త్వరగా తమ బిల్లులను మంజూరు చేయించుకొని బయటపడాలని చేతులు తడిపేందుకు సిద్ధమవుతున్నారు. ఆంక్షల నుంచి మినహాయింపు పొందిన శాఖల సమాచారాన్ని అధికారులు దాచి పెడుతూ ఆయా బిల్లులకు సంబంధించిన ముడుపులు చెల్లిస్తే వెంటనే మంజూరు చేయిస్తున్నారు. దీంతో ముడుపుల కోసమే బిల్లులు తొక్కిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రంలోని ఖజానా శాఖకు 23 జిల్లాస్థాయి కార్యాలయాలతోపాటు 297 ఉప ఖజానా కార్యాలయాలున్నప్పటి పరిస్థితినే ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయిన తర్వాత కూడా నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడి 26 జిల్లాల్లోని 211 సబ్ ట్రజరీలు అవినీతి అడ్డగా మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు, జీతభత్యాలు, పెన్షన్లు మొదలుకొని కార్యాలయాల ఖర్చులు, విద్యార్థుల ఉపకారవేతనాలు, మధ్యాహ్నభోజన ఖర్చుల బిల్లులన్నింటికీ ఇక్కడే ఆమోదముద్ర పడాలి. ఖజానా కార్యాలయాల నుంచి సమాచారం అందితేనే బ్యాంకులు డబ్బు చెల్లిస్తాయి. రోడ్డు భవనాలు వంటి శాఖలు తమ గుత్తేదారులకు చెక్కులు ఇచ్చినా బ్యాంకులో అవిచెల్లుబాటు లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను ఇక్కడే ఇవ్వాలి. ఇటీవల పంచాయతీరాజ్ మున్సిపాలిటీ విభాగాలకు చెందిన ఉద్యోగులు దాదాపు లక్షల మంది ఖజానాశాఖ పరిధిలోకి రావడంతో వారి జీతభత్యాలను ఈ శాఖ చెల్లిస్తున్నది. దీంతో సిబ్బందిపై పరిహారం పెరిగింది. ప్రభుత్వ శాఖల



అధికారులకు ప్రైవేట్ వాహనాలు సమకూర్చే వ్యక్తులు నెలవారి అద్దె బిల్లులు అందుకోవాలంటే సిబ్బంది చేతులు తడపక తప్పడం లేదు.కనీసం ఐదు శాతం కమిషన్ ఇవ్వాల్సిందేనని వాహన యజమానులు అక్కడక్కడ వాపోతున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఖర్చులకు సంబంధించి బిల్లులు నిత్యం అనేకం వస్తుంటాయి. వీటన్నింటికి గుత్తేదారులు ముడుపులు ఇవ్వాల్సిందే. లేకుంటే బిల్లుల్లో ఏదో ఒకలోపం ఉందంటూ దాన్ని తిరస్కరిస్తారు. పంచాయతీరాజ్ సంస్థల నిధులపై ఆర్థికశాఖ ఆంక్షలు సడలించగానే గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం తదితర ఖర్చుల బిల్లులను ఒక్కసారి మంజూరు చేయాల్సివచ్చింది. ఆ సమయంలోనూ పలుచోట్ల ముడుపులు చేతులు మారాయి. తాము దాచుకున్న జిపిఎఫ్ మొత్తాలను చెల్లించడానికి చేతులు తడపాల్సి వస్తుందని కొందరు ఉద్యోగులు ఆవేదన పడుతున్నారు. ఆ మధ్య కాలంలో బోధన రుసుముల బకాయిలు విడుదలైనప్పుడు కళాశాలల యాజమాన్యాలకు ఇదే పరిస్థితి ఎదురైంది. నిబంధనలు గాలికి వదిలి బిల్లుల రిజిస్టర్ ఆయా శాఖల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలను ఖజానా అధికారులు సరిచూసుకోవాలనే నిబంధన సరిగ్గా అమలు కావడంలేదని చెప్పవచ్చు. దీంతో నకిలీ బిల్లులు వస్తున్నాయేమో తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. పైస్థాయి అధికారులు తనిఖీలు తూతూ మంత్రమయ్యాయి. బిల్లుబిల్లుకు మామూలు నిర్బంధ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బందిపై, ఆపై అధికారులు చర్యలు తీసుకొని అవినీతిని అరికట్టాలి. ఇప్పటికే రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కార్యాలయాలలో పౌర సేవలు అవినీతి నిరోధించేందుకు ఎసిబి టోల్‌ఫ్రీ నెంబర్‌తోపాటు వాట్సాప్ ఏర్పాటు చేసినా వాటి ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేస్తారేమో అన్న భయం లంచగొండి అధికారులలో కాస్తయినా భయం లేకపోవడం కుక్కతోక వంకరలాగే తమ పనితీరు మాత్రం మారలేదనే చెప్పాలి. ఆయా శాఖలపై సంబంధిత అధికారులతోపాటు ఎసిపి అధికారులు వరుస దాడులు నిర్వహించి అవినీతి అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతోనే దేశ ఐక్యత

సంగనభట్ల రామకిష్టయ్య

స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం. ముఖ్యమైన అంశం. దీనికోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. డిసెంబరు 29 ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు దినం సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి తెలిపే ప్రయత్నం.ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886- 22 ఆగస్టు 1959) 15 అక్టోబర్ 1951 నుంచి 30 మే 1952 సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా, 1956 నుండి 1959 వరకు అసోం గవర్నర్‌గా ఉన్నారు.భారతదేశ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి ఉంది. పార్ట్-ఎలో అసోం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఉన్నాయి. పార్ట్ -బిలో హైదరాబాద్, జమ్మూఅండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటియాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర ట్రావెన్కోర్-కొచ్చిన్, వింధ్యప్రదేశ్, పార్ట్-సిలో రాష్ట్రాలు పది ఉన్నాయి. అవి అజ్మీర్, కూర్గ్,- కూచ్-బీహార్, భోపాల్, బిలాస్‌పూర్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపుర ఉన్నాయి. పార్ట్ డిలో అండమాన్ అండ్ నికోబార్ దీవులున్నాయి. ఇవన్నీ బ్రిటిష్ వారి రాజకీయ, సైనిక వ్యూహాత్మక ప్రణాళికకు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్విభజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతిపాదనల్లో ఒకటి. 1920నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సులను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తామన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. ఇది 1945-46 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్తపాతం, హింస చోటు చేసుకోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ, తొలి ఉపప్రధాని గృహమంత్రి వల్లభాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. 1948లో రాజ్యాంగ అసెంబ్లీఅధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి) జె.ఎల్.లాల్ (న్యాయవాది) పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజనాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచనలను అధ్యయనం చేయడానికి జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయిపటేల్, పట్టాభి సీతారామాయ్యలతో జెవిపి కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటుకు ప్రస్తుతం సరైన సమయం కాదనీ ఆ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబరు 29, 1953 భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పునఃసమీక్షించడంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమిషన్‌లో ఫజల్ అలీ కె.ఎం.ఫణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రూలు ఉన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను,రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి. భాష, సాంస్కృతికపరమైన సజాతీయత ఉండాలి. ఆర్థిక పరిపాలనాపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. జాతీయాభివృద్ధితోపాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కమిషన్ చేసిన సలహాల్లో కొన్నింటిని కేంద్ర ప్రభుత్వం 1956నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం,1956లో పరిగణనలోకి తీసుకుంది. దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్-ఎ, పార్ట్-బి, పార్ట్-సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించింది. ఫలితంగా 14రాష్ట్రాలు, ఆరు కేంద్ర పాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చింది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది. బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టి గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. అసోం రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి నాగాలాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది. పంజాబ్‌ను పునర్వ్యవస్థీకరించి హిందీ మాట్లాడే ప్రాంతాన్ని హర్యానా రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. షా కమిషన్ సూచన మేరకు చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతమైన హిమాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 18వరాష్ట్రం. ఈశాన్య రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన మణిపూర్‌ను 19వ రాష్ట్రంగా మార్చారు. కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురను 20వ రాష్ట్రంగా మార్చారు. అసోంలోని ఉపరాష్ట్రంగా ఉన్న మేఘాలయను పూర్తి రాష్ట్రంగా మార్చారు. 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. సిక్కిం 22వ రాష్ట్రంగా ఏర్పాటైంది.కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరాంకు 53వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 23వరాష్ట్రంగా ఏర్పాటైంది.అరుణాచల్‌ప్రదేశ్‌కు 55వ రాజ్యాంగ సవరణ ద్వారా సంపూర్ణ రాష్ట్ర హోదాను కల్పించారు. 56వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. గోవా,డయ్యూడామన్‌లను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు. ఇందుకోసం 1962లో 12వ రాజ్యాంగ సవరణ చేశారు.మధ్యప్రదేశ్‌రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి ఛత్తీస్‌గఢ్‌ను 26వ రాష్ట్రంగా ఏర్పాటుచేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించారు.ఉత్తరాఖండ్ 27వ రాష్ట్రంగా ఏర్పాటైంది. బీహార్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి 28వ రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవ స్థీకరించి 10 జిల్లాలతో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కరోనా ఆంక్షలు ఎత్తివేతతో ప్రపంచ యాత్రపై చైనీయుల ఆసక్తి!



**చైనా, డిసెంబరు 28:** దాదాపు మూడేళ్లపాటు జీరోకొవిడ్ పాలసీ కారణంగా దేశానికే పరిమితమైన చైనీయులు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమవుతున్నారు. జనవరి 8వ తేదీ నుంచి చైనాలో కొవిడ్ క్వారంటైన్ నిబంధనలు పూర్తిగా సడలించనున్నట్లు మంగళవారం ప్రకటించిన విషయం విదితమే. దీంతో అక్కడి ప్రజలు ప్రపంచ పర్యటక స్థలాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం దీనికి సంబంధించిన వార్తలు వెలువడినప్పటి నుంచి ట్రావెల్ వెబ్‌సైట్‌లకు రద్దీ విపరీతంగా పెరిగింది. చైనా మీడియా లెక్కల ప్రకారం, నిబంధనల సడలింపుపై ప్రచారం మొదలైన అరగంటలోనే ట్రావెల్ సైట్ల కోసం వెతికిన వారి సంఖ్య ఒక్కసారిగా 10 రెట్లు పెరిగింది. చైనా ట్రావెల్ ఏజెన్సీ క్యూనరా వద్ద విమానాలపై ఆరా తీసిన వారి సంఖ్య ఏడు రెట్లు ఎక్కువగా ఉంది. మరోవైపు రోజువారీ విమానాల సంఖ్యపై పరిమితిని కూడా చైనా ఎత్తివేసింది. దీంతో పాటు జనవరి 8వ తేదీన కొవిడ్ స్థాయి తగ్గించి బి-గ్రేడ్ ఇన్ఫెక్షన్‌గా ప్రకటించనుంది. మరోవైపు భారీ సంఖ్యలో ప్రజలు విదేశాలకు వెళ్లకుండా చూసేందుకు చైనా గ్రూప్, ప్యాకేజీ ట్రావెల్స్‌ను నిషేధించిందని డ్రాగన్ ట్రెయిల్ ఇంటర్నేషనల్ అనే మార్కెటింగ్ కంపెనీ పేర్కొంది. చైనీయులు ఎక్కువగా మకావ్, హాంకాంగ్, జపాన్, థాయ్‌లాండ్, దక్షిణ కొరియాకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొవిడ్‌కు ముందు 2019లో చైనా నుంచి యేడాదిలో 15.5 కోట్ల మంది ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కొవిడ్ మొదలైన 2020లో ఈ సంఖ్య రెండుకోట్లకు పడిపోయింది. దీంతో ఈ సారి జనవరి 22తో మొదలయ్యే లూనార్ న్యూఇయర్‌లో వివిధ ప్రాంతాల్లోని తమ బంధువులను కలుసుకొనేందుకు ఏర్పాట్లు చేసుకొంటున్నారు. మరో పక్క చైనా కొవిడ్ వేవ్‌ను చూసిన చాలా దేశాలు అక్కడి నుంచి వచ్చేవారిపై కఠిన ఆంక్షలను విధించాయి. ముఖ్యంగా చైనా పర్యాటకులు జపాన్ వెళ్లడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. కానీ జపాన్ మాత్రం చైనా నుంచి వచ్చే పర్యాటకులపై ఆంక్షలు విధించింది. జపాన్ చేసుకొన్నాక కొవిడ్ పరీక్షలో నెగెటివ్ రావాలని, లేని పక్షంలో కనీసం వారం రోజులు క్వారంటైన్ ఉండాలని పేర్కొంది. ఇక భారత్‌లో కూడా చైనా కొన్ని ఇతర దేశాల నుంచి వచ్చే వారికి కూడా కొవిడ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే దేశంలోకి ప్రవేశం ఉంటుంది.

## మంచు తుఫాన్.. ఆయా దేశాల్లో

# మిగిల్చిన విషాదాలు

**వాషింగ్టన్, డిసెంబరు 28:** హిమ విస్ఫోటం అమెరికాను వణికిస్తోంది. మంచు తుఫాన్ కారణంగా అమెరికా జనజీవనం స్తంభించిపోయింది. సరస్సులో పడి గుంటూరు జిల్లాకు చెందిన దంపతులు చనిపోవడం విషాదాన్ని నింపింది. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన ముద్దన నారాయణ, హరిత జారిపడి సరస్సులో గల్లంతయ్యారు. అమెరికా ఆరిజోనాలో టూర్‌కు వెళ్లాయి మూడు కుటుంబాలు. 11 మంది టూర్‌కు వెళ్లగా నారాయణ రావు ఫ్యామిలీ ఫొటో కోసం యత్నించింది. ఈ క్రమంలో నారాయణ రావు కింద ఉన్న మంచు కరిగి లోపలికి వెళ్లిపోయాడు. అతన్ని రక్షించేందుకు భారన, ఆమెను కాపాడేందుకు మరో తెలుగు వ్యక్తి గోకుల్ మేడీ శెట్టి వెళ్లారు. అక్కడున్న వారు రక్షించేందుకు యత్నించినా, ప్రయత్నం సఫలీకృతం కాలేదు. ప్రమాదంలో నారాయణ రావు, ఆయన భార్య హరిత, విశాఖ జిల్లాకు చెందిన గోకుల్ ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో ఉన్న తమ వారు ఎలా ఉన్నారో అని మన దేశంలో చాలా మంది టెన్షన్ పడుతున్నారు. అమెరికాలో చోటుచేసుకున్న మంచు తుఫాన్ ఘటనలు గతంలోనూ కొన్ని దేశాల్లో చోటు చేసుకుని తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లో 1972లో మంచు తుఫాన్ బీభత్సం సృష్టించింది. మంచు తుఫాన్ దాటికి ఏకంగా 4వేల మంది ప్రాణాలు కోల్పోయారు. తుఫాన్ కారణంగా 26 పీట్ల మంచు కురిసింది. 200 గ్రామాలను పూర్తిగా మంచు కప్పేసింది. వారం రోజుల పాటు కురిసిన మంచు కారణంగా వీస్ కాన్ సిన్ అనే ప్రాంతం పూర్తిగా మంచులో కూరుకుపోయింది. అఫ్ఘానిస్థాన్‌లో 2008లో మంచు తుఫాన్ జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. 2008 జనవరి 10న ప్రారంభమైన మంచు తుఫాన్ కారణంగా ఉష్ణోగ్రతలు -30 డిగ్రీలకు పడిపోయింది. 180 సెంటిమీటర్ల మంచు కురిసింది. ఈ మంచు తుఫాన్ కారణంగా మొత్తం 926 మంది కన్నుమూశారు. చరిత్రలో మూడో అతిపెద్ద మంచు తుఫాన్‌గా ఈ విషాదం నిలిచింది. మంచు తుఫాన్ కారణంగా లక్ష గొర్రెలు, మేకలు చనిపోయాయి. 3,15,000 పశువులు మృత్యువాత పడ్డాయి. బాంబ్ సైక్లోన్ మాదిరే 1888లో అమెరికాలో తీవ్ర మంచు తుఫాన్ సంభవించింది. ఆ ఘటనలో 400 మంది ప్రాణాలు కోల్పోయారు. 1900లో గాల్వెస్టన్ హరికేన్ అమెరికా చరిత్రలోనే అతిపెద్ద విపత్తుగా నిలిచింది. తుఫాన్ కారణంగా సుమారు 8వేల మంది మరణించారు. 1950, 1993లో అమెరికాలో సంభవించిన తుఫాన్‌ల్లో 300 మంది మృతి చెందారు. 1996లో ఏర్పడ్డ మంచు తుఫాన్‌లో 154 మంది మృతి చెందారు. ప్రస్తుతం అమెరికాను బాంబు సైక్లోన్ కలవరపెడుతోంది. కెనడాలోను దీని ప్రభావం కొన సాగు తోంది. ఇప్పటికే అమెరికాలో ఈ హిమోత్పాతానికి మృతుల సంఖ్య 66కు చేరింది. అతి శీతల ప్రభావంతో ఇళ్లు, రోడ్లు, హోటళ్లు అన్ని మంచులో కూరుకుపోయాయి. మంచు ప్రభా వం 20కోట్ల మందిపై ఉంటుందని అధికారులు తెలిపారు. మంచు తుఫాన్ పరిణామాలపై ఎప్పటికప్పుడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చాలా నగరాల్లో -40 డిగ్రీల కంటే తీవ్రమైన చలి నమోదవుతోంది. నప్లెస్‌లో -52 డిగ్రీల చలి నమోదైంది. మియామీలో కూడా -50 డిగ్రీల చలి రికార్డు అయింది. గతంలకు 71 మైళ్ల వేగంతో చలిగాలులు వీస్తు న్నాయి. 15 లక్షల మంది విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 41 యేళ్ల క్రితం అమెరికాలో సర్కస్ తుఫాన్ వల్ల 14 ఇంచుల మేర మంచు కురిసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 188

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,647

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 188 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,647కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,483 మంది కోలుకోగా 3421మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,696కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,552కి చేరగా,79,87,972మంది వరకు కోలుకున్నారు.1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,146కి చేరింది.అందులో 67,55,237మంది కోలుకున్నారు.71,551మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,854కి చేరింది.అందులో 40,30,299మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,377కి చేరింది.అందులో 35,56.273 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# జోడో యాత్రలో రాహుల్ భద్రతపై

# కాంగ్రెస్ ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సరైన భద్రత కల్పించాలని ఆ పార్టీ కేంద్ర ప్రభు త్వాన్ని కోరింది. రాహుల్ నిర్వహిస్తున్న 'భారత్ జోడో యాత్ర' భద్రతలో పలు ఉల్లంఘనలు జరిగాయని, రాహుల్‌కు సరైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. ఈ శనివారం ఢిల్లీలోకి ప్రవేశించిన తర్వాత యాత్ర భద్రతపై పలుమార్లు రాజీ పడ్డారని హోంమంత్రికి రాసిన లేఖలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణేగోపాల్ పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే ఢిల్లీ పోలీసులు భారీగా వస్తున్న జనాన్ని నియంత్రించడంలో విఫలం అయ్యారని చెప్పారు. అలాగే రాహుల్‌కు కేటాయించిన జడ్ ప్లస్ భద్రతను నిర్వహించడంలోనూ పూర్తిగా విఫలమయ్యారని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, రాహుల్‌తో కలిసి నడిచే వారే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చిందన్నారు. భద్రత ఉల్లంఘన జరిగినా ఢిల్లీ పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలి పోయారని విమర్శించారు. మరో వైపు యాత్రలో పాల్గొన్న వ్యక్తులను ఇంటె లిజెన్స్ బ్యూరో విచారిస్తు న్నదని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది. హర్యా నాలోని గుర్గావ్‌లో పార్టీ దాఖలు చేసిన పోలీసు ఫిర్యాదును కూడా వేణుగోపాల్ ఉదహరించారు. హర్యానా రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు భారత్ జోడో యాత్ర కంటైనర్‌లలోకి అక్రమంగా ప్రవేశించారని చెప్పారు. కాగా హర్యానాలో సంకీర్ణ ప్రభుత్వానికి బిజెపి నాయకత్వం వహిస్తోంది. భారత భూభాగం అంతటా తిరిగేందుకు ప్రతి పౌరుడికి రాజ్యాంగ హక్కు ఉందని లేఖలో వేణుగోపాల్ పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర దేశంలో శాంతి, సామరస్యాన్ని తీసుకురావడానికి చేపట్టిన పాదయాత్ర.

ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడ కూడదు, కాంగ్రెస్ నాయకుల భద్రతపై రాజీపడకూడదు అని పేర్కొన్నారు.

# ఇది ఇస్రో నామ సంవత్సరం

- ఎన్నో ప్రయోగాలు.. ఎన్నెన్నో పరిశోధనలు.. ఎక్కడెక్కడో ప్రదర్శనలు
- సౌండింగ్ రాకెట్ల నుంచి ప్రైవేటు రాకెట్ల దాకా - బుల్లి రాకెట్.. బాహుబలి రాకెట్ - పిఎస్ఎల్‌వీలతో హ్యాట్రిక్.. షార్‌కు అసలైన కిక్
- ఒక్కటే పరాజయం.. మిగతా అన్నీ ఘన విజయాలే

## 'షార్' 2022 సింహావలోకనం

**(పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట-తడ)**

అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు 2022 మరిచిపోలేని సంవత్సరం. ఇది ఇస్రో నామ సంవత్సరంగా చెప్పుకోవచ్చు. ఒకటి కాదు.. రెండు కాదు. ఎన్నో ప్రయోగాలు, పరిశోధనలతో ఈ ఏడాది గుర్తుండిపోయింది. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచానికి మన సత్తా ఎప్పుడో చాటిచెప్పినప్పటికీ అది ఆషామాషీగా వచ్చింది కాదని చరిత్ర తిరగరాసే సామర్థ్యం తమకే ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు నిరూపించారు. ఇస్రో నూతన సారధి ఎస్.సోమనాథ్ ఈ ఏడాది బాధ్యతలు స్వీకరించిన తర్వాత చకచకా అంతరిక్ష ప్రయోగ కార్యక్రమాలు ముందుకు దూసుకెళ్లాయి. జనవరి 14న ఇస్రో నూతన సారధిగా ఎస్.సోమనాథ్ నియమితులయ్యారు. సరిగ్గా నెలరోజులకు ఫిబ్రవరి 14న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-52 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భూపరిశీలన కోసం ఇఓఎస్-4 ఉపగ్రహంతో పాటు మొత్తం మూడు ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి చేర్చింది. ఏడాది కాలం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తల్లో విజయ దరహాసం కనిపించింది. ఇది 2022కు తొలి గఘన విజయం. 2020లో రెండు ప్రయోగాలు మాత్రమే షార్ నుంచి చేపట్టారు. 2021లోనూ రెండు ప్రయోగాలే జరగ్గా, అందులో ఒక జిఎస్ఎల్‌వి ప్రయోగం విఫలమైంది. కరోనా అడ్డంకులు అన్ని రంగాలలాగే అంతరిక్ష రంగం మీద కూడా తీవ్ర ప్రభావం చూపించాయి. అయితే అడ్డంకులు తొలగిపోవడంతో 2022 ఇస్రోకు నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చినట్లయింది. జూన్ 23 ఫ్రెంచి గయానా నుంచి మన భారతీయ కమ్యూనికేషన్ డిటిహెచ్ ఉపగ్రహం జిశాట్ 24ను శాస్త్రవేత్తలు విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. సరిగ్గా వారంరోజుల వ్యవధిలో జూన్ 30న పిఎస్ఎల్‌వి సి-53 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి సక్సెస్‌ఫుల్‌గా లాంచ్ చేశారు. పక్కా కమర్షియల్ ప్రయోగంగా మూడు సింగపూర్ దేశ ఉపగ్రహాలను ఈ రాకెట్ రోదశిలో ప్రవేశపెట్టింది. ఇది తిరుపతి జిల్లాలో శ్రీహరికోట చేరిన తర్వాత జరిగిన తొలి రాకెట్ ప్రయోగం.



**ప్రయోగాత్మక రాకెట్ ఎస్ఎస్ఎల్‌వి డి-1:** భారత శాస్త్రవేత్తలు తక్కువ దూరం ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి కొత్త తరహాగా స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి) సిరీస్‌కు ఈ ఏడాది శ్రీకారంచుట్టారు. ఆగస్టు 7న శ్రీహరికోట నుంచి ఈ బుల్లి రాకెట్‌ను ప్రయోగించారు. అయితే ఆజాది శాట్, ఇఓఎస్-2 ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రాకెట్ దిశ మారింది. ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, అటు ఆజాది శాట్ ఉపగ్రహాన్ని రూపొందించిన బుల్లి శాస్త్రవేత్తలు కూడా నిరాశ చెందారు.

**వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగంతో మహర్దశ:** యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాల శ్రేణిని మన జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడంతో ఇస్రో శాస్త్రవేత్తలు సత్తా చాటారు. ప్రపంచ వ్యాప్తంగా మనపేరు మార్మోగిపోయింది. ఎల్‌విఎం-3 పేరుతో ఈ అతిపెద్ద బాహుబలి రాకెట్ వెయ్యి కోట్ల ఆదాయాన్ని ఇస్రోకు ఆర్జించిపెట్టింది. అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచ అగ్రదేశాలన్నీ మన వైపు చూసేలా ఈ రాకెట్ ప్రయోగం గఘన విజయం సాధించింది.

**తొలి ప్రైవేటు రాకెట్:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆరు దశాబ్దాల చరిత్రలో నవంబర్ 18న మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ ప్రయోగంతో సరికొత్త దారులు తెరిచింది. ఒక ప్రైవేటు రాకెట్‌ను మన శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. హైదరాబాద్‌లోని స్కైరూట్ సంస్థ విక్రమ్-ఎస్ పేరుతో ఈ రాకెట్‌ను తయారు చేసి ఇక్కడి నుంచి ప్రయోగించింది. ఈ 'ప్రారంభోత్సవం తర్వాత ఎన్నో అంకుర సంస్థలు తమ రాకెట్లను ఇక్కడి నుంచే ప్రయోగించడానికి ముందుకొస్తున్నాయి. దేశంలోనే ఇది ఒక సరికొత్త విప్లవంగా భావిస్తున్నారు. అగ్నికుల్ అనే మరో సంస్థ ఏకంగా షార్‌లో ఒక చిన్న లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించుకొని ప్రయోగానికి సిద్ధమవుతోంది. నవంబర్ 26న పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్‌తో సముద్రాలపై అధ్యయనం కోసం ఇఓఎస్-6 ఉపగ్రహాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలను రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశపెట్టడం ద్వారా ఎక్కడైనా తమ పరిశోధనా సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రదర్శిస్తామని చాటిచెప్పారు.

**దేశ వ్యాప్తంగా ఇస్రోకు విస్తృత ప్రచారం:** శ్రీహరికోట నుంచి ప్రయోగించే రాకెట్ల ప్రయోగాల, ఉపగ్రహాల ఉపయోగాల గురించి 2022లో దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించారు. విజ్ఞాన మహోత్సవాలతో పాటు యువికా కార్యక్రమంతో యువ వైజ్ఞానిక సదస్సులు ఏర్పాటు చేశారు. ఇస్రో దేశ వ్యాప్తంగా ఆజాద్‌కి అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తోంది. కేవలం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో సరిపెట్టుకోకుండా ఈసారి ఇస్రో కార్యక్రమాలు దేశ వ్యాప్తమయ్యాయి. తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ, చెన్నై, గుంటూరు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యాలయాల్లోనూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా దేశంలోని వివిధ కేంద్రాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. గవర్నర్లు, ముఖ్యమంత్రులు వంటివారు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఇస్రోకు విస్తృత ప్రచారం కల్పించారు.




**ఎన్నెన్నో పరిశోధనలు:** ఒకవైపు రాకెట్ ప్రయోగాలతో పాటు మరోవైపు పరిశోధనలలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు 2022లో యమాబిజీగా గడిపారు. ముఖ్యంగా గగన్‌యాన్ ప్రయోగంపై ముందస్తు పరిశోధనలు, పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. భవిష్యత్‌లో వివిధ గ్రహాల పరిశోధనలకు ఉపగ్రహాలను రూపొందిస్తున్నారు. రన్‌వే ల్యాండింగ్‌కు సిద్ధమవుతున్నారు. పునర్వినియోగ ప్రయోగాలకు శ్రీకారంచుడుతున్నారు.

మొత్తంమీద భారత్ తొలి సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని జరిపి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సమయాన 2022లో రెట్టించిన ఉత్సాహంతో ఇస్రో దూసుకెళ్లింది. జయహో ఇస్రో.

## మహిళల విద్యపై తాలిబన్ నిబంధనలు..

# లైవ్‌లో డిగ్రీ పట్టాలను చింపిన ప్రొఫెసర్

**కాబూల్, డిసెంబరు 28:** అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వం మహిళల హక్కులకు అడుగడుగునా అడ్డుతగులుతోంది. ఇప్పటికే ఉద్యోగినులు, పాఠశాలలకు వెళ్లే బాలికలపై ఆంక్షలు పెట్టిన తాలిబన్లు, కొద్దిరోజుల క్రితం విశ్వవిద్యాలయాల్లో మహిళల ప్రవేశంపై నిషేధం విధించారు. దీనిపై అంతర్జాతీయ స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై కాబుల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ప్రొఫెసర్ బహిరంగంగా తన నిరసన వ్యక్తంచేశారు. టివి లైవ్‌లో తన డిగ్రీ పట్టాలను చింపేశారు.' ఈ రోజు నుంచి నాకు ఈ డిగ్రీలు అవసరం లేదు. ఎందుకంటే ఈ దేశంలో విద్యకు స్థానం లేదు. నా తల్లులు, సోదరీమణులు చదవలేకపోతే, ఈ విద్యను నేను అంగీకరించను' అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో అక్కడి ప్రభుత్వంలో విధాన సలహాదారుగా పనిచేసిన షబ్నమ్ నాసిమి దీనికి సంబంధించిన దృశ్యాలను ట్వీట్ చేశారు. లైవ్‌లో ఆయన తన పట్టాలను చింపడం ఆశ్చర్యపర్చిందన్నారు. గత యేడాది ఆగస్టులో అఫ్ఘానిస్థాన్‌లో పౌరప్రభుత్వాన్ని కూల్చి తాలిబన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. తమ విధానాల్లో కఠిన ఆంక్షలు ఉండవని హామీ ఇచ్చిన వారు, తర్వాత ఆ మాట నిలబెట్టుకోవడం లేదు. ఆంక్షలతో మహిళల అభ్యున్నతికి అడ్డుతగులుతున్నారు. వారం క్రితం వారిని విశ్వవిద్యాలయ స్థాయి విద్యకు దూరం చేస్తూ అక్కడి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిపై స్థానికంగా, అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# టిక్‌టాక్ యాప్‌పై అమెరికా నిషేధం!

**వాషింగ్టన్, డిసెంబరు 28:** భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందంటూ అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో టిక్‌టాక్‌ను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే నిషేధం దేశం మొత్తం కాకుండా కేవలం అమెరికా ప్రభుత్వ డివైజ్‌లలో వినియోగించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి మార్గదర్శకాల్ని విడుదల చేసింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు టిక్‌టాక్ వినియోగించే అవకాశం కోల్పోనున్నారు. చైనా దేశం బైట్ డ్యాన్స్ సంస్థకు చెందిన టిక్‌టాక్ వినియోగించడంతో సెక్యూరిటీ సమస్యలు ఉత్పన్నమవుతాయని అమెరికా ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా అమెరికా కాంగ్రెస్‌లో హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ టిక్ టాక్‌ను వినియోగించకుండా నిషేధం విధిస్తూ హౌస్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చట్టసభ సభ్యులు, ఇతర సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే వారు టిక్ టాక్‌ను వినియోగించేందుకు అనువుగా ఉండే అన్నీ డివైజ్‌లలో యాప్‌ను డిలీట్ చేయాలని కోరారు. ఇప్పటికే గత వారం టిక్ టాక్ యాప్ సాయంతో అమెరికన్లు, ఇతర అంతర్గత సమాచారాన్ని ట్రాక్ చేస్తుందని 19 రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నమెంట్‌కు చెందిన డివైజ్‌లలో మాత్రమే యాప్‌ను వినియోగించకుండా తాత్కాలికంగా బ్లాక్ చేశాయి.

కొద్ది రోజుల క్రితం అమెరికా ప్రభుత్వం సెప్టెంబరు 30, 2023 వరకు ఫెడరల్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్ విభాగాల నిర్వహణ కోసం 1.66 లక్షల కోట్ల డాలర్ల నిధులు విడుదల చేసేందుకు ఆమోదించింది. దీంతో పాటు టిక్ టాక్‌పై నిషేధం విధించాలని నిర్ణయం తీసుకుంది. సంబంధిత ఫైల్స్ మీద దేశాధ్యక్షుడు జోబైడెన్ సంతకం చేస్తే నిషేధం వెంటనే అమల్లోకి రానుంది.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ముగ్గురు ఉగ్రవాదులు మృతి

**శ్రీనగర్, డిసెంబరు 28:** జమ్మూకశ్మీర్‌లోని సిద్రాలో బుధవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భారత జవాన్లు మట్టుబెట్టారు. సంజ్‌తీర్థి-సిద్రా రహదారిపై వెళ్తున్న ట్రక్కులో ఉగ్రవాదులు దాక్కున్నారని జమ్మూకశ్మీర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు భద్రతా బలగాలను రంగంలోకి దింపాయి. ట్రక్కును అడ్డుకొని తనిఖీలు చేస్తుండగా, డ్రైవర్ పారిపోగా, అందులో దాక్కున్న ఉగ్రవాదులు సిబ్బందిపై కాల్పులు జరిపారు. వెంటనే సైనిక బలగాలు టెర్రరిస్టులపై ఎదురుకాల్పులు జరిపాయి. ఉదయం 7.30 గంటలకు కాల్పులు జరిగాయని, ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముఖేష్ సింగ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ స్థలంలో నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకి చెందిన ఒక కోడెడ్ షీట్, ఒక లెటర్ ప్యాడ్ పేజీ కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లాలో 15 కిలోల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌ను బలగాలు పసిగట్టి నిర్వీర్యం చేసిన తర్వాత ఎన్‌కౌంటర్ జరిగింది.



# యుపిలో ఐదుగురి సజీవదహనం

**మవు, డిసెంబర్ 28:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మవు జిల్లాలో విషాద సంఘటన జరిగింది. ఇంట్లో మంటలు చెలరేగడంతో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఓ మహిళ, పురుషుడు, ముగ్గురు చిన్నారులున్నారు. మవు జిల్లా షాపూర్ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లోని స్టవ్ నుంచి మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్ మృతులకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# చైనాలో పొగమంచు

## 200కుపైగా వాహనాలు ఢీ

**బీజింగ్, డిసెంబర్ 28:** చైనాలోని జెంగ్‌జువా నగరంలో పొగమంచు కారణంగా భారీ ప్రమాదం జరిగింది. నగరంలోని ఓ వంతెనపై బుధవారం ఉదయం 200కుపైగా కార్లు, ఇతర వాహనాలు ఒకదానికికొకటి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా,వారిలో ఒకరు మృతి చెందారు. మిగతావారిని స్థానిక ఆస్పత్రులకు తరలించినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. ఘటనా స్థలానికి పదుల సంఖ్యలో అగ్నిమాపక యంత్రాలు, రెస్క్యూ సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. హెనాన్ ప్రావిన్స్ కొన్ని రోజులుగా మంచు గుప్పిట్లో మునిగిపోయింది. ఉదయంవేళ పొగమంచుతో దారి కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం జెంగ్‌జువా నగరంలో జెంగ్‌జిన్ హువాంగే వంతెన ప్రాంతాన్ని పొగమంచు తీవ్రంగా కప్పేసింది. దాంతో ముందున్న వాహనాలు కనిపించక వందల సంఖ్యలో వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకున్నట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనతో రోడ్డుపై 400 వరకూ వాహనాలు ఇరుక్కుపోయాయని తెలిపింది. కార్లు, ట్రక్కులు ఒకదానిపై ఒకటి పేరుకుపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మంచు ప్రభావంతో వంతెనపై భయానక పరిస్థితి ఏర్పడిందని కొందరు వాహనదారులు వాపోయారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ప్రతియేటా ఆనందోత్సాహాలతో, అత్యంత వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సంబరాలను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు, జనవరి 03, 05, 07, 10, 12, 14, 17 తేదీల్లో ప్రతి శని, మంగళ, గురు వారాల్లో మచిలీపట్నం నుంచి సాయంత్రం 5:00 గంటలకు బయల్దేరి, మరుసటిరోజు ఉదయం 6:30 గంటలకు కర్నూలుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 04, 06, 08, 11, 13, 15, 18 తేదీల్లో ప్రతి ఆది, బుధ, శుక్రవారాల్లో కర్నూలు నుంచి రాత్రి 8:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:05 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. కాకినాడ టౌన్ నుంచి హైదరాబాద్ లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 04, 06, 09, 11, 13, 16, 18 తేదీల్లో కాకినాడ టౌన్ నుంచి రాత్రి 8:10 గంటలకు బయల్దేరి, హైదరాబాద్ లింగంపల్లికి 9:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07446 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 05, 07, 10, 12, 14, 17, 19 తేదీల్లోప్రతి సోమ, బుధ, శుక్ర వారాల్లో హైదరాబాద్ లింగంపల్లి నుంచి సాయంత్రం 6:25 గంటలకు బయల్దేరి, కాకినాడ టౌన్‌కు మరుసటి రోజు ఉదయం 7:10 గంలకు చేరుకుంటుంది. మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07185 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:15 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి, తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07186 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 11:55 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07095 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు జనవరి 01, 02, 04,06, 08, 09, 11, 13, 15, 16 తేదీల్లో త్రపి ఆది, సోమ, బుధ, శుక్ర వారాల్లో మచిలీపట్నం నుంచి సాయంత్రం 5:40 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు తెల్లవారు జామున 4:00 గంటలకు తిరుపతికు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07096 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 03,05, 07, 09, 10, 12, 14, 16, 17 తేదీల్లో ప్రతి సోమ, మంగళ, గురు, శనివారాల్లో తిరుపతి నుంచి రాత్రి 9:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 7:45 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. విజయవాడ నుంచి నాగర్సోల్ వెళ్లే నెంబర్ 07698 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 06, 13 తేదీల్లో ప్రతి శుక్రవారం సాయంత్రం 4:15 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 2:10 గంటలకు నాగర్సోల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్‌సోల్ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07699 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 7, 14 తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 10 :00 గంటలకు నాగర్‌సోల్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు సాయంత్రం విజయవాడకు 5:50 గంటలకు చేరుకుంటుంది. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 09, 16 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణా నుంచి బయల్దేరి, మరుసటి రోజు సాయంత్రం 05:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచిపూర్ణావెళ్లే నెంబర్ 07608 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 3:00 పూర్ణా చేరుకుంటుంది. తిరుపతి నుంచి అకోల వెళ్లే నెంబర్ 07605 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 06, 13 తేదీల్లోప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12:15 గంటలకు అకోల చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో అకోలా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07606 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం ఉదయం 7:10 గంటలకు అకోలా నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 06:25 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్07165 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 06, 13 తేదీల్లో ప్రతి శుక్రవారం రాత్రి 8:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 5:45 గంటలకు కటక్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కటక్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07166 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 07, 14 తేదీల్లో ప్రతి శనివారం రాత్రి 10:30గంటలకు కటక్ నుంచి బయల్దేరి మరుసటి రోజు రాత్రి 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. నాందేడ్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07431 జనవరి 07, 14 తేదీల్లో ప్రతి శనివారం మధ్యాహ్నం 3:25 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం బరంపురంకు 2:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరం పురం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07432 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 08, 15 తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 3:45 గంటలకు నాందేడ్ చేరుకుటుంది. నాందేడ్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07093 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 09 తేదీల్లో ప్రతి సోమవారం నాందేడ్ నుంచి బయల్దేరి మరుసటి రోజు నాందేడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 10 తేదీల్లో మంగళవారం యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు నాందేడ్ చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, మరుసటిరోజు ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 04, 11, 18 తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 03 : 50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు తెల్లవారు జామున 4:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 05, 12, 19 తేదీల్లో ప్రతి గురువారం రాత్రి 9:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 06, 13, 20 తేదీల్లోప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటిరోజు తెల్లవారు జామున 4:15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.



# ప్రగతి పథంలో విద్యుత్ రంగం

## విద్యుత్ సంస్థల విజయాల్లో సిబ్బంది కీలక పాత్ర

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సచివాలయం, డిసెంబర్28, ప్రభాతవార్త:** ప్రతి రంగం అభివృద్ధి చెందాలంటే విద్యుత్ రంగం ద్వారానే సాధ్యపడుతుందని రాష్ట్ర ఇంధన, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఏపీ పవర్ యుటిలిటీస్ డైరీ 2023 ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ మూడవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని పైవిధంగా తెలిపారు. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ పనిచేస్తుందన్నారు. విద్యుత్ రంగానికి తోడు వ్యవసాయ, పారిశ్రామిక, ప్రగతికి జీడీపీ ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. విద్యుత్ సంస్థలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ఆర్థికంగా పారిశ్రామికంగా పురోగతి సాధిస్తుందన్నారు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. తద్వారా వ్యవసాయ దిగుబడులు పెరిగేందుకు సహకారం అందిస్తున్నామన్నారు. 66 వేల మంది ఆక్వా రైతులకు యూనిట్ కేవలం రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌తో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమగ్ర వినియోగంలో భారత రాష్ట్రపతి చేతులు మీదుగా జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులు ఏపీకి దక్కిందన్నారు. విద్యుత్ రంగంపై కొందరు చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల్లో భాగంగా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 30 సంవత్సరాలు దాటిని సబ్ స్టేషన్‌లలో ఏజెన్సీల ద్వారా మరమ్మత్తులు చేస్తుమని.. ప్రజలు, ఉద్యోగ భద్రత కోసం పోల్ టు పోల్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని అత్యవసరంగా ఉపయోగిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయి అధికారి నుంచి ఉన్నతాధికారి వరకు టెక్నాలజీపై నిరంతరం శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ శ్రీధర్, ఏపీ ఈపీడీసీఎల్ ఎండీ సంతోష్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమంతో తెలుగుదేశం అడ్రస్ గల్లంతు

## - చంద్రబాబు తో జత కడితే అంతే సంగతులు
## - ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,డిసెంబర్28,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికలే చివరి ఎన్నికలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన వైయస్సార్ జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల్లోనే ప్రజలు తెలుగుదేశానికి 23 సీట్లతో చరమగీతం పాడినా ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ఆ 23 సీట్లు కూడా రావని, ఆ ఎన్నికలే తెలుగుదేశానికి చివరి ఎన్నికలని పేర్కొనా న్నరు. వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఇక టిడిపి అడ్రస్ గల్లంతు ఖాయమన్నారు. ఈ విషయం ముందే తెలుసు కాబట్టే తెలుగుదేశం అధినేత చంద్రబాబే స్వయంగా ఇవే తనకు చివరి ఎన్నికలని చెబుతున్నారని, సైకిల్ పోవాలని స్వయంగా ఆయనే సభలు పెట్టి మరీ చెబుతున్న విషయాన్ని మనం గుర్తించాలన్నారు. అలాగే ఆయన తనయుడు లోకేష్ కూడా ఒక సభలో మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలోనే కొన్ని కులాలకు న్యాయం జరిగిందని బాహాటంగానే చెబుతున్నారన్నారు. తెలుగుదేశానికి ఇక పుట్టగతులు లేవని తెలిసినా కొన్ని స్వార్థపర శక్తులు తమ స్వప్రయోజనాల కోసం ఎలాగైనా సరే తిరిగి తెలుగుదేశం పార్టీని బ్రతికించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పేదవాడిని బాగుచేయాలని ముఖ్యమంత్రి జగన్ ధర్మతలంపు తో ఉంటే పేదవాడు బాగుపడకూడదని ప్రతిపక్ష తెలుగుదేశం రాక్షస బుద్ధిని ప్రదర్శిస్తుందన్నారు. వచ్చే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి జరిగే యుద్ధమని, దేవతలకు, రాక్షసులకు జరిగే పోరాటమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అభివర్ణించారు. పేదవాడికి మంచి చేయాలని ధర్మం పక్షాన నిలబడిన ముఖ్యమంత్రి జగన్ కు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలతో పేదవాడు బాగుపడుతుంటే చూసి తట్టుకోలేకపోతున్న చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని అందరూ తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్మాన్ని వదిలేసి అధర్మం పక్షాన చేరినవాడు మంచివాడైనా దుర్మార్గుడే అవుతాడని, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పరిస్థితి ఇలాగే ఉందని మంత్రి కొట్టు పేర్కొన్నారు. జగన్ సంక్షేమ పథకాలతో పేదవాడికి మంచి జరుగుతుంటే ధర్మం పక్షాన నిలబడడం పోయి ధర్మాన్ని ఓడించడానికి అధర్మంతో జనసేన జత కట్టేందుకు తాపత్రయపడుతోందని విమర్శించారు.

ధర్మం కావాలో, అధర్మం కావాలో, దేవతలు కావాలో, రాక్షసులు కావాలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తేల్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. ఉదాహరణకు భారత యుద్ధంలో దుర్యోధనుడి పక్షాన నిలిచిన కర్ణుడు, భీష్ముడు, ద్రోణుడు తదితర మహామహులు విషయంలో ఏం జరిగిందో, ఇప్పుడు తెలుగుదేశం పార్టీతో జత కట్టే వారి పరిస్థితి కూడా అంతే అని ఆయన స్పష్టం చేశారు.



# సంక్షేమ మహాయజ్ఞం నిర్విఘ్నంగా సాగాలి

## తిరుమలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల

**తిరుమల,డిసెంబర్ 28ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల సంతోషం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ మహాయజ్ఞం నిర్విఘ్నంగా సాగాలని, ఇందుకు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులుండాలని వేడు కున్నట్లు రాష్ట్రప్రభుత్వ సలహా దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పట్ల చూపుతున్న ప్రేమ ఆదరణలు మరింత రెట్టింపయ్యేలా చూడాలని స్వామివారిని ప్రార్థించా నన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలనపై దుష్టచతుష్టాయాలు లేనిపోని కుట్రలు పన్నుతున్నాయని, వీటన్నిటీనీ జగన్ తిప్పికొట్టే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నానని సజ్జల తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి బుధవారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు . 2023 నూతన సంవత్సర క్యాలండర్,డైరీలు బహుకరించారు.

# 'హోదా' ఇవ్వండి

≫ బకాయిలు తదితరంశాలపై చర్చించారు. బుధవారం సిఎం జగన్ ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవెంకటేశ్వరుని విగ్రహాన్ని ఇచ్చారు.ఆయనను సత్కరించారు.అనంతరం ప్రధానితో ఆయన రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితులపై చర్చించారు.పోలవరం నిర్వాసితులకు డిబిటి ద్వారా నష్ట పరిహారం చెల్లించాలన్నారు.దీని వలన సమయం ఆదా అవుతుందన్నారు.ఇందులో 41.15 మీటర్ల వరకు నిర్వాహితులను తరలించాల్సివుందన్నారు.ఇందుకు రూ.10,485.28 కోట్లు అవసరం ఉందన్నారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి అందాల్సిన అనేక ప్రయోజనాలు,అంశాలను వివరించారు.ఈ సందర్భంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసారు.ప్రాజెక్ట్ నిర్మాణానికి 2019 ఫిబ్రవరిలో సాంకేతిక సలహాకమిటి పోలవరం కోసం సవరించిన అంచనాలు రూ.55,548.87కోట్లు చెల్లించాలని కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణ దశలో ఉందని,పూర్తి కావాలంటే ఇంకా 31,188కోట్లు కావాల్సివుందని,ఈ నిధులు విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో 58శాతం జనభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరించారు,.2015-16లో తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.,15,454 ఉంటే,ఏపీకి రూ.8,979 మాత్రమే ఉందన్నారు.,తమ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు.రా ష్ట్రంలో అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్రంలో పరిష్కరించాల్సిన అంశాలు,సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేసారు.ఈ వినతి పత్రం ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి,2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వాత పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగేషన్ కాంపోనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మినహాయించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్-90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. తాగునీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన రూ.2100 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అవశేష ఆంధ్రప్రదేశ్‌కు రెవిన్యూ లోటును పూడుస్తామంటూ అప్పటి ప్రధానమంత్రి ఫిబ్రవరి 20, 2014న రాజ్యసభలో ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన జరిగే తేదీ నాటికి, 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలు తేదీకి మధ్యనున్న రిసోర్స్ గ్యాప్‌ను 2014-15 కేంద్ర బడ్జెట్ ద్వారా భర్తీ చేస్తామని పేర్కొన్నారు. 2014 జూన్ నుంచి మార్చి 31, 2015 వరకు ఉన్న రీసోర్స్ గ్యాప్ మొత్తం రూ.16,078.76 కోట్లని కాగ్ నిర్ధారించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రామాణిక వ్యయం (స్టాండర్డైజ్డ్ ఎక్స్‌పెండేచర్) పేరిట కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. రీసోర్స్ గ్యాప్‌ను కేవలం రూ.4,117.89 కోట్లకు పరిమితం చేసింది. దీంతో నిధుల కొరత వల్ల 2014-15 ఆర్థిక సంవత్సరంలో చాలా బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేకపోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేకపోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, ఇతర బకాయిలను పరిగణలోకి తీసుకుంటే రెవిన్యూ లోటు రూ.22,948.76 కోట్లకు చేరింది. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది కేవలం రూ.4,117.89 కోటుల మాత్రమే చాలా కాలంగా పెండిగులో ఉన్న మిగలిన రూ.18,830.87 కోట్లు చెల్లించి రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతున్నాను.. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్దిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులను చెల్లించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల గుర్తింపులో హేతుబద్ధత లేని విధానం వల్ల రాష్ట్ర తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతం మంది, పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో 41శాతం మంది లబ్దిదారులు ఉన్నారు.

# రాష్ట్రంలో తగ్గిన నేరాల సంఖ్య

## డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి

విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో మెరుగైన పోలీసింగ్‌తో అన్ని రంగాల్లో నేరాల సంఖ్యలో గణనీయంగా తగ్గుముఖం పట్టిందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు.మహిళలకు వ్యతిరేక నేరాలతో సహా క్రైమ్‌రేటు అదుపులో ఉందన్నారు.పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో సమర్దవంతంగా పనిచేస్తోందన్నారు.ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభించడం,పోలీసింగ్‌లో వినూత్న ఒరవడిని సృష్టించడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు.మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2023లో మరింత మెరుగైన పోలీసింగ్‌ను అందిస్తామన్నారు. గణనీయంగా నేరాలు తగ్గ్గదల వెనుక పోలీసు సత్యశోధకత,ఆధునీకత సాంకేతిక ఉన్నాయన్నారు. విజబుల్ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్ధవంత నిర్వాహణ, పీడి యాక్ట్ ప్రయోగం, నాటు సారాపై ఉక్కు పాదం మోపడం తదితర చర్యల వల్ల నేరాలు తగు గ్గముఖం పట్టాయని డీజీపీ తెలిపారు.2020లోనమోదైన కేసులు 2.92,565గా ఉంటే,2021లో 2,84753గా ఉన్నాయన్నారు.2022లో ఇప్పటి వరకు 2.31.359 కేసులు నమోదైనట్లు డీజీపీ తెలిపారు. హత్యలు,కొట్లాలు,విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపై నిఘా.పీడీ యాక్ట్‌లు,తక్షణ అరెస్ట్‌లు,బైండ్ ఓవరు తదితర చర్యలు హత్యలు,కొట్లాటలు, తొమ్మిలు తగ్గుముఖం పట్టాయన్నారు.2020లో 846 హత్యలు జరుగగా,2021లో 945 హత్య కేసులు నమోదైనట్లు తెలిపారు.2022లో ఇప్పటి వరకు 85 హత్య కేసులు నమోదైనట్లు వారు తెలిపారు. అదే విధంగా 2021లో 562 దొమ్మి కేసులు నమోదైతే,2022లో 442 దొమ్మి కేసులు నమోదైనట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు 2021లో 19203 జరిగితే 2022లో ఇప్పటి వరకు 1879 జరిగాయన్నారు.పోలీసుల పర్యవేక్షణ తదితర చర్యల ద్వారా మహిళలపై జరిగే తీవ్ర నేరాలు తగ్గాయన్నారు. 2021లో 1456 మానభంగాల కేసులు నమోదు కాగా,2022ఓ 1419 మా త్రమే కేసులు నమోదయ్యాయన్నారు.

# టిటిడి ఛైర్మన్ కుర్చీ ఎవరిని వరించేనో?

## - ఉత్తరాంధ్ర వైఎస్సార్సీ ఇన్‌ఛార్జిగా వైవి పూర్తి బాధ్యతలు
## - 2024 ఎన్నికలకు ముందే జగన్ కీలక నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ పాలన వ్యవహారాలు పర్యవేక్షించే పాలకమండలి ఛైర్మన్ పదవి కోసం పలువురు తమతమ స్థాయిలో ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ పదవిలో ప్రస్తుతం కొనసాగుతున్న ఒంగోలు మాజీ ఎంపి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయి అయిన వైవి సుబ్బారెడ్డికి 2024 ఎన్నికలకు ముందే ఉత్తరాంధ్ర వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ పూర్తిబాధ్యతలు అప్పగించేయోచనలో ఉన్నారు. ఇందుకు తగ్గట్లు ఇప్పటికే ఉత్తరాంధ్ర వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్న సుబ్బారెడ్డి ఆ ప్రాంతంపైపూర్తిగా దృష్టి సారించడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు టిటిడి ఛైర్మన్ పదవి కొంత ఆధ్యాత్మిక భావనతో ముడిపడటంతో సుబ్బారెడ్డిని ఆ కుర్చీ నుంచి తప్పించి పార్టీలో విశ్వాసంగా ఉంటున్న సమర్ధుడైన నాయకునికి అప్పగించాలని జగన్ మదిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిటిడి ఛైర్మన్ పదవి ఆశిస్తున్న వారిలో పలువురు వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నా ప్రధానంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి దగ్గరగా ఉన్న ,గతంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా సమర్ధవంతంగా, వివాదాలకు తావులేకుండా సేవలందించిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నెల్లూరుజిల్లాకు చెందిన మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, గుంటూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిపేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే వీరిలో అధికంగా భూమన కరుణాకర్‌రెడ్డికే అవకాశం ఉందని ఆపార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రెండురోజుల క్రిందట భూమన కరుణాకర్‌రెడ్డి స్వయంగా తాడేపల్లికి వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలవడం మరింత బలాన్ని చేకూరుస్తోంది. భూమనతో టిటిడి ఛైర్మన్ పదవి విషయంగా చర్చించినట్లు తెలుస్తోంది. తిరుపతిలో కరుణాకర్‌రెడ్డి వర్గీయులు మాత్రం సౌమ్యుడు, ప్రజలకు చేరువగాఉన్న ఎమ్మెల్యే భూమనకే మళ్ళీ టిటిడి ఛైర్మన్ పదవి లభించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మరీ జనవరి 16వతేదీ తరువాత టిటిడి ఛైర్మన్ పదవి భర్తీపై ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం తీసుకుంటారనేది కూడా చర్చ మొదలైంది.

-2024 ఎన్నికలే కీలకంగా...:!

ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికల్లో 151 స్థానాలు గెలుచుకుని అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి 2024 ఎన్నికల్లోనూ బలంపుంజుకుని అధికారం చేజిక్కించుకోవాలనే ఆశయంతో ముందుకు కదులుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడమేగాక మళ్ళీ అధికారంలోకి రావాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే పలు దఫాలుగా 151మంది ఎమ్మెల్యేలతో ,మంత్రులతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేల పనితీరుపై, ప్రజల మద్దతుపై ఖరాఖండిగా కొన్ని విషయాలు చర్చించారు. ఈ నేపథ్యంలో 2024ఎన్నికల నాటికి ఉత్తరాంధ్రలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవడమేగాక పూర్తిస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కార్యోన్ముఖుల్ని చేసే దిశగా వైవి సుబ్బారెడ్డి అవసరం ఎంతైనా వుందనేది జగన్ భావించారు. ఇందుకు టిటిడి ఛైర్మన్ పదవిని తప్పించి ఉత్తరాంధ్ర పార్టీ ఇన్‌ఛార్జి బాధ్యతలు సమర్ధవంతంగా చేపట్టేందుకు టిటిడి ఛైర్మన్ కుర్చీలో మరొకరిని కూర్చోబెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరో రెండు వారాల్లో టిటిడి బోర్డు నూతన ఛైర్మన్‌తో బాటు కొందరు సభ్యులను కూడా కొత్తగా తీసుకునే అవకాశం లేకపోలేదనేది టిటిడి వర్గాల అంచనా. ఇదిలా వుండగా 2020లో రెండవసారి టిటిడి బోర్డు ఛైర్మన్‌గా తిరిగి బాబాయి వైవి సుబ్బారెడ్డి పేరునే ముఖ్యమంత్రి జగన్ ఖరారుచేసినా టిటిడిలో అప్పటి పరిస్థితుల్లో ఆయన సుముఖత చూపలేదు. రెండవసారి పేరు ఖరారుచేసిన తరువాత కూడా నెలరోజుల వరకు బాధ్యతలు చేపట్టడానికి ముందుకు రాలేదు.

# వ్యక్తిగత అంశాలు కాదు..ప్రజా సమస్యలపై పోరాడాలి

**హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి**

**రాష్ట్రంలో, దేశంలో విపత్కర పరిస్థితులు**

**దేశ భద్రతను పట్టించుకోని బిజెపి.. దోచుకోవడానికే బిఆర్ఎస్ పార్టీ**

**జోడో యాత్ర అడ్డుకొనేందుకు కొవిడ్ పేరుతో కుట్ర**

**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**గాంధీభవన్‌లో ఘనంగా 138వ కాంగ్రెస్ ఆవిర్భావ వినోత్సవం**



బుధవారం గాంధీభవన్‌లో 138వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** వ్యక్తిగత అంశాలపై చర్చ పెట్టకుండా ప్రజల సమస్యలపై పోరాడేందుకు ముందుకు రావాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మనకున్న చిన్న చిన్న సమస్యల కంటే ప్రజల సమస్యలు పెద్దదని రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, బలరాం నాయక్, సంబాని చంద్రశేఖర్, పొన్నం ప్రభాకర్, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, సంగిశెట్టి జగదీష్, రోహిన్‌రెడ్డి, సమీర్ ఉల్లా, మెట్టు సాయికుమార్, నూతి శ్రీకాంత్, సునీతరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన తరువాత పార్టీ శ్రేణులను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంల విపత్కర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తెలంగాణ కెసిఆర్ చేతిలో బందీ అయిందన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడం అయిందన్నారు. కుటుంబ సభ్యులు పెరిగారన్నారు. వారి ఆశలు, ఆకలి పెరిగాయన్నారు. అందుకే బిఆర్ఎస్ పేరుతో జాతీయస్థాయిలో దోచుకోవడానికి కెసిఆర్ సిద్ధమయ్యారు. పార్టీ ఆఫీసుకోసం మూడురోజులు ఢిల్లీలో ఉన్న కెసిఆర్ ఏపి విభజన చట్టం ద్వారా మనకు హక్కుగా దక్కాల్సి ప్రాజెక్టుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదన్నారు. ఇటువంటి పరిస్థితులు నుంచి రాష్ట్రాన్ని రక్షించేందుకు జనవరి 26 నుంచి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పాల్గొనాలని, ప్రతి గుండెను, ప్రతి తండాను తట్టి బిజెపి, కెసిఆర్‌ల ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాలను వివరించాలని రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఉద్యమం నుంచి నేటి వరకు వ్యక్తుల ప్రయోజనం కంటే దేశ ప్రయోజనమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. దేశంలో కోసం చాలా మంది కాంగ్రెస్‌నేతలు ప్రాణాలు వదిలారన్నారు. అనాటినుంచి దేశసమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. దేశ సమగ్రతను ప్రజల కోసం, దేశం అభ్యున్నతికి రాజీవ్‌గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల ముందు శక్తి వంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు. భర్తను కోల్పోయి పుటెట్టడు దు:ఖంలో ఉన్న కూడా తన బాధ్యతను మరవకుండా సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించారు సోనియాగాంధీ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వాలు ఉపాధిహామి, విద్యాహక్కు, సమాచార హక్కు చట్టాల వంటి విప్లవత్మాకమైన చట్టాలను తీసుకువచ్చాయన్నారు. మహిళా సాధికారితకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడింది బిజెపి అని ఆరోపించారు. జానారెడ్డి పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్న 2011లో స్థానిక సంస్థల్లో మహిళల రిజర్వేషన్‌ను 50శాతానికి పెంచిందన్నారు. తెలంగాణ చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉందంటే అది కాంగ్రెస్ హాయాంలో తీసుకున్న నిర్ణయం అన్నారు.

దేశ భద్రతను పట్టించోకుండా బిజెపి ప్రభుత్వాలు కూల్చడం పనిగా పెట్టుకుందని మండి పడ్డారు. దేశానికి పొంచి ఉన్న ముప్పు నుంచి కాపాడేందుకు రాహుల్ గాంధీ పాదయాత్రయాత్ర చేపట్టారన్నారు. తెలంగాణ 375కిలోమీటర్ల రాహుల్ పాదయాత్ర చేశారన్నారు చార్మినార్‌లో జెండా ఎగరేసి తెలంగాణ ప్రజలకు సంపూర్ణం నమ్మకాన్ని కలిగించారు. మహాత్ముడి స్ఫూర్తితో ఆయన పాదయాత్ర కొనసాగిస్తున్నారు. కోవిడ్ పేరుతో రాహుల్‌గాంధీ జోడో యాత్రను ఆపాలని కుట్రచేస్తున్నారు. ఈ అంశంలో నేను అప్పుడే స్పందించానని అన్నారు. ప్రధాని, హోం మంత్రి కార్యక్రమంలో కోవిడ్ నిబంధనలు పాటించడం లేదని ప్రశ్నిస్తే సమాధానం లేదన్నారు.

## రైతు బంధులో రూ.607.32 కోట్లు జమ

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి 10వ విడత రైతు బంధు నిధులు విడదలయ్యాయి. ఈ పథకం కింద తొలి రోజు బుధవారం రాష్ట్రంలోని 21,02,822 మంది రైతులకు 607.32 కోట్ల రూపాయలు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. తొలి రోజు ఒక ఎకరం భూమి ఉన్న రైతులకు వీటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపింది. మొత్తంగా ఈ యాసంగి సీజనులో 70.54 లక్షల మంది రైతులకు ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున మొత్తం 7,676.61 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. కాగా గత తొమ్మిది విడతల్లో 57,882 కోట్ల రూపాయలు రైతు బంధు కిం జమ చేయగా, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న 10వ విడతతో కలిపితే మొత్తం 65,559.28 కోట్ల రూపాయలకు చేరనుంది.

## టిఎస్ అధికారుల సీనియార్టీని ఎపి ఎలా నిర్ణయిస్తుంది?

**తెలంగాణ హైకోర్టు వ్యాఖ్య**

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అధికారుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కలిక సీనియార్టీ జాబితాను ఎలా రూపొందించగలదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఎపి పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న తెలంగాణలోని ఉమ్మడి సంస్థకు చెందిన అసిస్టెంట్ డైరక్టర్ పోస్టుల క్యాడర్‌లో సీనియారిటీ జాబితాను సిద్ధం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మెమో జారీచేసింది. ఈ మెమోపై మహబూబ్‌నగర్ జిల్లా ఇన్సూరెన్స్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ డైరక్టర్ పిసునీతాబాయి సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటీషన్‌దాఖలుచేశారు. దీనిపై చీఫ్‌జస్టిస్‌ఉజ్వల్ భూయాన్, జస్టిస్ భాస్కర్‌రెడ్డిలతో కూడినడివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బుధవారం విచారణ నేపధ్యంలో తెలంగాణ రాష్ట్ర అధికారుల కోసం ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వంతాత్కాలిక సీనియార్టీ జాబితాను ఏవిధంగా రూపొందించ గల దని ఆ రాష్ట్ర న్యాయవాదిని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పిటీషనర్ లేవనెత్తిన సమస్యను నిశతంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరక్టర్ క్యాడర్‌లో అంతర్ రాష్ట్ర సీనియారిటీని నిర్ణయించే విషయంలో ధర్మాసనానికి సహకరించాలని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌ను ఆదేశించింది. మెటీరియల్ పేపర్‌తోపాటు, రిట్‌పిటీషన్ కాపీని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌కు అంద చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తూ ధర్మాసనం ఈ కేసును జనవరి 19వ తేదీకి వాయిదా వేసింది.

## హాస్టల్ వార్డెన్ పోస్టులకు మారిన విద్యార్హతలు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ హాస్టళ్ల వార్డెన్ పోస్టులకు సంబంధించి నిరుద్యోగుల ఆశలపై ఆ శాఖ అధికారులు నీళ్ల చల్లారు. అధికారులు అర్థంతరంగా తీసుకున్న అసంబద్ధ నిర్ణయంతో పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. వార్డెన్ పోస్టుల భర్తీ విషయంలో ఇప్పటి వరకూ ఉన్న అర్హతలను అధికారులు మార్చి మరిన్ని నిబంధనలు విధించారు. దీంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం అవుతున్నాయి. నాలుగేళ్ల క్రితం జారీ చేసిన ఉద్యోగ ప్రకటనలో పేర్కొన్న అర్హతలకు తాజాగా ఇచ్చిన ప్రకటనలో వెల్లడించిన వాటికి సంబంధం లేకుండా పోయింది. విద్యార్హతల్లో మార్పుల విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ప్రకటించకపోవడంతో పాటు, అసలు ఎందుకు మార్చాల్సి వచ్చిందనేది విమర్శలకు తావిస్తోంది. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో 581 గ్రేడ్-2 వార్డెన్ పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ మూడు రోజుల క్రితం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఉద్యోగాలు దరఖాస్తు చేసుకునేందుకు డిగ్రీతో పాటుగా బిఇడి తప్పనిసరని విద్యార్హతల్లో స్పష్టం చేసింది. అయితే గిరిజన సంక్షేమ శాఖలో గ్రేడ్-2 పోస్టుల విద్యార్హత విషయంలో అధికారులు మార్పు తీసుకొచ్చారు. 2018లో గరిజన సంక్షేమ శాఖ జివో 45 నెంబరు ప్రకారం గ్రేడ్-2 వార్డెన్ పోస్టులకు విద్యార్హతకు సంబంధించి డిగ్రీతో పాటుగా, డీఈడి లేదా బీఈడి అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులు. అయితే తాజాగా ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో డిగ్రీతో పాటు, బీఈడి తప్పనిసరి ఉండాలని నిబంధన తీసుకొచ్చింది. దీంతో డీఈడి చేసిన అభ్యర్థులు ఈ వార్డెన్ పోస్టులకు అనర్హులు అవుతున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న మాదిరిగా జివో నంబరు 45 ప్రకారం సంక్షేమ హాస్టళ్ల గ్రేడ్ -2 వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సీ గురుకులాల్లో మహిళా ఫ్యాకల్టీకై దరఖాస్తులు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల లా మరియు పిజి సెంటర్‌లో మహిళా గెస్ట్ ఫ్యాకల్టీ, పూర్తి సమయం నిమిత్తం దరఖాస్తులను అహ్వానిస్తోంది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో లెక్చరర్ కోసం అర్హత, అనుభవం కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ వెల్లడించింది. పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, ఎన్విరాన్‌మెంట్ లా/ లీగల్ లాంగ్వేజ్ రైటింగ్‌లోను, అలాగే హిస్టరీ, హిస్టరీ ఆఫ్ కోర్టులు, బిఎ (ఎల్ఎల్‌బి) 5 సంవత్సరాల విద్యార్థులకు బోధన, పిజిలో ఫిజికల్ క్రెమిస్ట్రీ సబ్జెక్టును గెస్ట్ ఫ్యాకల్టీగా బోధించేందుకు ఫిజికల్ కెమిస్ట్రీ లెక్చరర్, పూర్తి సమయం లెక్చరర్ కోసందరఖాస్తులు చేసుకోవాలని తెలిపింది. పూర్తి సమయం లెక్టరర్లకు 32,500రూపాయలు, లైబ్రేరియన్ పోస్టుకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వబడుతుందని వెల్లడించింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను ప్రిన్సిపాల్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల లా కాలేజీకి పంపాలని, అలాగే హైదరాబాద్, చైతన్యపురిలోని పిజి సెంటర్ లేదా ఈ మెయిల్‌లో పంపవచ్చని పేర్కొంది. మరిన్ని వివరాలకు 9603617134 నెంబరులో సంప్రదించవచ్చని గురుకుల విద్యాలయాల సంస్థ తెలియచేసింది.

## గీత కార్మికులందరికి ప్రమాద నివారణకు రక్షణ చర్యలు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గీత కార్మికులందరికి ప్రమాద నివారణకు రక్షణ చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంకోరింది. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘంరాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం కార్యవర్గ సభ్యులంతా రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహం పెట్టడానికి తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జీవో 560 ప్రకారం సొసైటీలకు 5ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని, కోటివ రాల పథకంలో ఇచ్చిన భూములకు నీటి వసతి కల్పించి తాటి, ఈత ఖర్జూర జీనుగు మొక్కలను ఇవ్వాలని కోరింది. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సభ్యులు ఎ.గోవింద్, వి.వెంకట నర్సయ్య బూదిద గోపి, ఎస్.రమేశ్‌గౌడ్, గౌని వెంకన్న, బాల్నే వెంకట మల్లయ్య,బోలగాని జయరాములు,బండకింద అరుణ్, అంజయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలపైనే విచారణ జరిపించాలని సిబిఐని కోరుతాం: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనుగోలు వ్యవహారంలో ఉన్న నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు పార్టీ మారిన వారేనని, పార్టీ మాని వారిలో బిఆర్ఎస్‌లో మంచి పదవులు ఇచ్చారని, ఇదీ అవినీతి కిందకే వస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఎమ్మెల్యేల ఎర ఇన్ కంప్లీట్ కేసు అందకే 2018లో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలను విచారించాలని సిబిఐని కోరతామన్నారు. రాజకీయ అవసరాల దర్యాప్తు సంస్థలను బిఆర్ఎస్, బిజెపిలు వాడుకుంటున్నాయన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ విచారణ అనగానే బిఆర్ఎస్, సిబిఐ విచారణ అనగానే బిజెపి నేతలు సంబర పడిపోతున్నారన్నారు. కానీ అసలు విచారణ పద్ధతి కాదని రేవంత్ వ్యాఖ్యానించారు.

ఎమ్మెల్యేలకు ఎర కేసు విచారణను సిబిఐకి అప్పగించిన నేప థ్యంలో కాంగ్రెస్ తరుపున కూడా వినతి పత్రం అందజే స్తామన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో రెండు కోణాల్లో చూడాలి. బిఆర్ఎస్, బిజెపి రెండింటిని బాధితులుగా చూపిస్తున్నారు. అలాంటప్పుడు దోషి ఎవరు? నేరం జరిగిందన్నారు కానీ విచారణ మేమే చెప్తామని బిఆర్ఎస్ చెప్పడం ద్వారా ఆ పార్టీలోపం బయటపడిందన్నారు. నేరం జరగలేదంటూనే సిబిఐ విచారణ కోరడంతో బిజెపి లోపం వెల్లడైందన్నారు.

రాజకీయ అవసరాలకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ ఇంప్లీడ్ పిటిషన్ వేయాలా? వద్దా అనే దానిపై చర్చిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలనూ విచారించాలని సిబిఐని కోరతామన్నారు.

## నవజాత శిశువులు తారుమారు

**ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంతో బాధితుల ఆందోళన, డిఎన్ఎ పరీక్షల అనంతరం కుటుంబాలకు అప్పగింత!**



నవజాత శిశువు, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రివద్ద ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** బాలింతకు తన బిడ్డను కాకుండా మరో శిశువును ఇవ్వడంతో గందరదోళ పరిస్థితి ఏర్పడిన ఘటన మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి జరిగింది. చెన్నూరు మండలానికి చెందిన ఓ గర్భిణీ ప్రసవం కోసం ఇటీవల ఆసుపత్రికి రాగా విధుల్లో ఉన్న వైద్యురాలు మంగళవారం రాత్రి శస్త్ర చికిత్స చేసింది. కొద్ది నిమిషాల తేడాతో మరో గర్భిణీకి సైతం చేయగా ఒకరికి ఆడ, మరొకరికి మగ బిడ్డ జన్మించారు. ఆడ శిశువును ఇవ్వాల్సిన చెన్నూరు మండల బాధిత బంధువులకు మగ శిశువును ఇవ్వడంతో ఆందోళన మొదలైంది. బాధిత కుటుం బసభ్యులను సముదాయించినా వినకపోవడం, వారు మగశిశువును ఇవ్వకపోవడంతో ఆసుపత్రిలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. చివరకు బాధిత తల్లి తనకు ఆడ శిశువే జన్మించిందని చెప్పినా నిర్లక్ష్యంగా ఎలా వ్యవహరిస్తారంటూ ప్రశ్నించారు. వైద్యురాలిని వివరణ కోరగా సిబ్బందికి వివరాలు తెలిపి సరిగ్గానే శిశువును ఇచ్చి పంపించామని, వారి తొందరపాటుతో ఇలా జరిగిందంటూ చెప్పారు. తల్లికి ముందే శిశువును చూపించినట్లు తెలిపారు. ఆమె సానుకూలంగా ఉన్నా కుటుంబసభ్యులు ఇబ్బంది పెడుతున్నారంటూ వివరించారు. కాగా ఆసుపత్రి పర్యవేక్షణాధికారి హరిశ్చంద్రారెడ్డిని వివరణ కోరగా పోలీసులకు సమాచారం ఇచ్చామని, బాధిత బాలింతలు చెబుతున్నా వినడంలేదని, పూర్తి నిర్ధారణ అయ్యే వరకు ఇద్దరిని శిశుసంక్షేమశాఖకు అప్పగిస్తామని చెప్పారు. డిఎన్ఎ పరీక్షతోనే నిర్ధారణ కానుండగా ఫలితం వచ్చేందుకు మాత్రం పక్షం రోజుల సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లను వెంటనే తొలగించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

ఆసుపత్రిలో శిశువులను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌లను విధుల నుంచి తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బాధితులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటపల్లి మండలంలోని రొయ్యల పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ ప్రసవం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారని, ఆపరేషన్ ద్వారా పండంటి మగ బిడ్డకి జన్మనిచ్చిందన్నారు. టిటి ఇంజక్షన్ వేయించుకుని వచ్చిన తర్వాత మీకు బాబు కాదు ఆడపాప పుట్టిందని చెప్పి,ఆ మగ బాబును తిరిగి ఇవ్వండి అని బెదిరించారని పేర్కొన్నారు. తల్లి బిడ్డలను వేరుచేసే నిర్లక్ష్యపు డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, జిల్లాకమిటి సభ్యులు ఎర్మ పున్నం, తెలంగాణ ఆదివాసి గిరిజన సం ఘం జిల్లా కార్యదర్శి, బంధువులు పాల్గొన్నారు. ఏది ఏమైనప్పటికిని బాలింతలకు పిల్లలు వేరవడం వారిని శిశుసంక్షేమ శాఖకు అప్పగించడం అక్కడ కనిపించే హృదయ విదారక సన్నివేశం, డిఎన్ఎ పరీక్షలు అయ్యేవరకు వేచిచూడడం తప్ప వేరే పరిష్కారం కనిపించడం లేదు.

## ఎస్‌బిఐ న్యూ ఇయర్ ఆఫర్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం సందర్భంగా ఎస్‌బిఐ తన ఖాతాదారులకు సరికొత్త ఆఫర్లను ప్రకటించింది. వివిధ రుణాలు తీసుకునే వారి కోసం పలు చార్జీలను మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్, కారు లోన్ వంటి వాటిపై బ్యాంకు ప్రాసెసింగ్ ఫీజును రద్దు చేసింది. ఇక నుండి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండానే రుణం తీసుకోవచ్చని తాజాగా ప్రకటించింది. ఎస్‌బిఐకు చెందిన యానో యాప్ ద్వారా ఖాతాదారులు రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రాసెసింగ్ ఫీజు ఉండదని తెలిపింది. అలాగే పర్సనల్ లోన్ తీసుకునే వారికి లక్ష రూపాయలకు 1,889 రూపాయలు, గోల్డ్ లోన్ తీసుకుంటే 3,161 రూపాయలు చొప్పున ప్రారంభంలో ఇఎంఐ కట్టాల్సి వస్తుంది. ఇక కారు లోన్ అయితే లక్ష రూపాయలకు 1.586 రూపాయల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. హోమ్ లోన్ తీసుకోవాలనుకునే వారికి కూడా జనవరి 31వ తేదీ వరకూ ప్రాసెసింగ్ ఫీజును మాఫీ చేసింది.

## సర్పంచ్‌లను ఉరికంబం ఎక్కిస్తున్న సిఎం దొర

**కేంద్ర నిధులను దొంగచాటుగా కాజేయడం సిగ్గుచేటు**

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** అమ్మపెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా ఉంది మన కల్వకుంట్ల కమిషన్‌రావు తీరు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాయతీలకు ఎలాగు నిధులు ఇవ్వడం లేదు, అటు కేంద్ర నుంచి వచ్చిన పదోపరకో సైతం దక్కినివ్వరన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలంటారు కానీ మన రాష్ట్రంలో ఆ కొమ్మలకే సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి, పనులు చేపిస్తే, గ్రామ పంచాయతీలకు అవార్డులు వస్తున్నాయన్నారు. రివార్డులు తీసుకుంటున్న కెసిఆర్ దొర బిల్లులు మాత్రం చెల్లించడం లేదన్నారు. ఒక్కో సర్పంచ్‌కి రూ.5లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఎగనామం పెట్టారన్నారు. కార్మికుల జీతాలు చెల్లించలేక, పంచాయతీ ఆఫీసుల కరెంటు బిల్లులు కట్టలేక, ట్రాక్టర్ల ఈఎంఐలు, డీజిల్ ఖర్చులు భరించలేక మహిళా సర్పంచులు మెడలో తాళి బొట్టు అమ్మి అప్పులు కడుతున్నారన్నారు. మరి అప్పులు పట్టక, అవమానం, భరించలేక ఇప్పటికే 11 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అయినా కెసిఆర్ స్పందించడం లేదన్నారు. బిల్లులు చెల్లించరు, పంచాయతీలు మాత్రమే ఖాళీ మందు బాటిళ్లు అమ్ముకుని ఆదాయం తెచ్చుకోవాలంటడు. ఇదేనా బంగారు తెలంగాణ అంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే నిధులు దొంగచాటున దోచేస్తున్న కెసిఆర్‌కు ఆసిఫాబాద్ జిల్లాలో 18 మంది సర్పంచ్‌లు మూకుమ్మడిగా రాజీనామా చేసి కెసిఆర్ చెంప చెళ్లుమనిపించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే చైతన్యం రావాలన్నారు. సర్పంచ్‌లకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందన్నారు.

## సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**



**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కి సంబందించిన సర్పంచ్‌లు నిధులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. స్థానికసంస్థలకు ప్రతినెల రూ.250 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉండగా అలాచేయడం లేదన్నారు. ప్రభుత్వం స్థానికసంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. సర్పంచ్‌లకు తెలియకుండా రూ.35వేలకోట్ల రూపాయలను డిజిటల్‌కీ ద్వారా ప్రభుత్వ ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. సర్పంచ్‌లు లేకుండా ప్రభుత్వ పాలన నడుస్తుందా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ తీరు వల్ల సర్పంచ్‌లు రోడ్డు ఎక్కారన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్28:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,324పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందినవారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5580 మందికి కరోనాపరీక్షలునిర్వహించారు.ఇప్పటివరకురాష్ట్రంలో 3,82,51,187 మందికి కరోనాపరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు కరోనానుంచి 8,37, 142మంది కోలుకోగా (99.50శాతం)బుధవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 71కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 8 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు

**కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్**



బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో మొట్టమొదటి బిఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్, హాజరైన కార్యకర్తలు

**హుస్నాబాద్,డిసెంబరు28,ప్రభాతవార్త:** ప్రతీ మనిషికి తిండిపెట్టే రైతన్నకు సాగుకోసం సమృద్ధిగా నీళ్ళు అందించాం, సాగుకోసం పైసలిచ్చి తోడ్పాటునిచ్చాం ఇక భారతీయ జనతాపార్టీ ఆడుతున్న ఆటలు ఏమాత్రం సాగబోవని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మొదటిసారిగా నియోజకవర్గస్థాయిలో నిర్వహిం చారు.రైతాంగంతో పాటు తెలంగాణ ప్రజలకు సంక్షేమం కోసం పాటు పడుతున్న క్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, వితంతు,వికలాంగ,వృద్ధాప్యపించన్లు,ఆసరా తదితర సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని సతీష్‌కుమార్ వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్,పార్టీ జిల్లా అధ్యక్షుడు ,ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ వెనుకబడ్డ హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కే దగ్గుతుందని,రైతుబంధు ద్వార నియోజకవర్గంలోని రైతులకు 520కోట్లు జమచేయడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు భీమా ద్వార 63 మంది రైతు కుటుంబాలకు రైతు బీమాను అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 48వేల మందికి ఆసరా ఫించన్లు అందిస్తున్నామని,కరెంటు సమస్యలు ఉన్న ప్రాంతాలలో 13 సబ్‌స్టేషన్లు మంజూరు చేసుకున్నామన్నారు.విద్యకు దూరంగా ఉన్న హుస్నాబాద్ ప్రాంతం నేడు ఎడ్యుకేషన్‌హబ్‌గా మారిందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ విషాయానికి వస్తే ప్రధాన మంత్రి మోడీ అధికారంలోకి వస్తే నల్లాధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్‌లో 15లక్షలు వేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణరావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసులక్ష్మన్‌రావు,పాతూరి సుధాకర్‌రెడ్డి,జడ్పి చైర్మెన్ సుధీర్‌కుమార్,సిద్దిపేట జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలని అనితశ్రీనివాస్‌రెడ్డి,వివిధమండలాల ఎంపిపిలు మాలోతు లక్ష్మిభీలునాయక్,కొక్కుల కీర్తిసురేష్, జడ్పిటిసిలు భూక్య మంగశ్రీనివాస్,శ్యామలతో పాటు కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**క్షీర లక్ష పుష్పార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే**

హుస్నాబాద్ పట్టణంలోని మరగత శివాలయంలో బుదవారం రోజున క్షీరా లక్ష పుష్పార్చన కార్యక్రమం తోగుట ఆశ్రమ పీఠాధి పతి మాదవానంద స్వామి చేతుల మీదుగా వైభవంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్,టిటిడి బోర్డు మెంబర్ మురంశెట్టి రాములు,జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సి పల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నలు హాజరై ప్రత్యేక పసూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీలు, సర్పంచ్‌ల సమస్యలపై**

## జనవరి 2న ఇందిరా పార్కువద్ద ధర్నా

**రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్**

**హైదరాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుంది రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన రూ.35వేల కోట్ల రూపాయల నిధులను దొంగచాటున వేరే అకౌంట్‌లకు బదిలీ చేసిందన్నారు. గ్రామంచాయతీలకు ప్రతినెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు జీత భత్యాలకు, అత్యవసరాల గురించి విడుదల చేయాల్సిన రూ.250కోట్ల రూపాయలను ఏడు నెలలుగా నిలిపివేయడంతో గ్రామపంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ పరిస్థితులలో గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌ల హక్కుల సాధన కోసం టిపిసిసి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జనవరి 2వ తేదిన ఇందిరాపార్కు వద్ద భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలనిపార్టీ నిర్ణ యించింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.




# అంచనాలకు మించి ఉంటుంది



## 'వాల్తేరు వీరయ్య' టీం ప్రెస్‌మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్నచిత్రం వాల్తేరు వీరయ్య... అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించేందుకు సిద్దంగాఉంది.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గానటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని. వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈచిత్రం నూతన సంవత్సరంలో జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..ఈ నేపథ్యంలో యూనిట్ తాజాగా మీడియాతో మాట్లాడింది.. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన భారీసెంట్‌లో గ్రాండగ్ ఈ ఈవెంట్‌జరిగింది. మెగాస్టార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని అందరూ ప్రేమతో చేశారన్నారు. ఆ ప్రేమ వాల్తేరు వీరయ్య ప్రతి ఫ్రేమ్‌లో ప్రతిభింభిస్తుందన్నారు. దర్శకుడు బాబీ కథ చెప్పినపుడు వినగానే నచ్చిందన్నారు. ఇందులోకంటెంట్ బావుందన్నారు. కథపై వర్క్‌చేసుకుని రమ్మన్నానని, బాబీ కథపై వర్క్‌చేసుకుని వచ్చారన్నారు. మొత్తం వినగానే ఆరోజే ఇది పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని చెప్పానన్నారు.. అదే నమ్మకంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలుఇంత భారీ బడ్జెట్‌తో సినిమాను నిర్మించటం ఆనందంగా ఉందన్నారు.. బాబీ ఈ కథతో వచ్చినపుడు తప్పకుండా గొప్పగా తెరపై ఆవిష్కరిస్తాడనే నమ్మకం ఆ నమ్మకం ఈ రోజు నిజమైందన్నారు. ఇపుడే ఈ సినిమాను చూసివస్తున్నానని,చాలా గొప్పగా అందంగా చూపిం చాడు బాబీ అని అన్నారు.. బాబీకి అడ్వాన్స్డ్ కంగ్రాట్స్ అన్నారు. దేవిశ్రీ అద్భుతమైన సంగీతం అందించాడని అన్నారు. మాస్, క్లాస్ హృదయాన్ని కట్టిపడేసి వర్చ్ఏశారన్నారు. అదేవిధంగా చంద్రబోస్ చక్కని సాహిత్యం అందించారన్నారు. ఊర్వశి అద్భుతంగా పెర్ఫార్మ్ చేసిందన్నారు. బాస్ పార్టీ పాట కూడ జనాల్లోకి వెళ్లి పోయిందన్నారు.. శ్రుతిహాసన్ సినిమాకోసం చాలా హార్డ్‌వర్క్‌చేసిందని తెలిపారు. రవితేజ మాట్లాడుతూ, చిరంజీవిగారికి నేను పెద్ద ఫ్యాన్ అని, అన్నయ్యతో సినిమాచేసినపుడు ఆ ఎక్సయిట్‌మెంట్ వేరుగా ఉంటుందన్నారు. బాబీ చెప్పినకథ అద్భుతంగా ఉందన్నారు. వాల్తేరు వీరయ్య ఓపండగలా ఉంటుందన్నారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, మెగాస్టార్‌తో సినిమా చేసేటపుడు మన అభిమానం, ప్యాషన్ ఇవన్నీ పక్కన పెట్టేసి, మనం ఆరాధించే దేవుడు, శక్తి, వ్యక్తిమన కళ్లముందు ఉన్నపుడు సినిమాలో ఏం పెట్టారో అన్నీ ఇందులో పెట్టేశామన్నారు.. అన్నయ్య నన్ను ఓ తమ్ముడిలా చేయిపట్టి నడిపించారన్నారు.ఆ కారణంగానే అద్భుతమైన కథ రెడీ అయ్యిందన్నారు.. ఫ్యాన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తారన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, జీవితంలో ఇదో గొప్ప అవకాశం అన్నారు. మెగాస్టార్‌గారు వేదికపై ఉండగా, మాట్లాడే అవకాశం రావటం వ్యక్తిగతంగా నాకు పెద్ద విజయం అన్నారు. ఈచిత్రం కంటెంట్ ఎక్స్‌టార్డీనరీగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్, ఊర్వశి రౌతేలా తదితరులు మాట్లాడారు.

## 2గంటలు వినోదం గ్యారెంటీ



### హీరో సాయిరోనక్

సాయి రోనక్, అంకిత సాహో, బిస్మిన వాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం... ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స పతాకాలపై మణిలక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తున్నారు. ఈ సినిమాఈనెల30న విడుదల కానుం ది..

ఈసందర్భంగా సాయిరోనక్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. రాజయోగం ఒక రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. ఇందులో నేను డ్రైవర్ పాత్రలో నటిస్తున్నారు. క్లాస్ సొసైటీలోకలిసేలా ఉంటానని నన్ను డ్రైవర్‌గా పెట్టుకుం టారు.. మా ఓనర్ స్థానంలో నేను ఒక అమ్మాయిని కలిసేందుకు పెద్ద హోటల్‌కు వెళ్తాను నేను కోటీశ్వ రుడిని అని ఆ అమ్మా యి , ఆ అమ్మాయికి డబ్బుందని నేను ఇలా ఇద్దరం ఒకరి మీద మరొకరం బాగా ఎక్స్ పెక్టేషన్స్ పెట్టుకుంటాం.. ఈ డ్రామా చివరకు ఎలా ముగిసింది అనేదే సినిమా., చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. పదివేల కోట్ల విలువైన డైమండ్స్ పాయింట్ కూడ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. ఫైట్స్, డాన్స్ వంటి కమర్షియల్ అంశాలతో పాటు రొమాన్స్ కూడ ఉంటుంది. అయితే ఇది రొమాంటిక్ ఫిల్మ్ అనేది బాగా బయటకు వచ్చింది అన్ని అంశాలుం టాయి..ప్రస్తుతం నీలకంఠ దర్శకత్వంలోథ్రిల్లర్ సినిమాతో పాటు అవికాగోర్‌తో పాప్‌కార్న్ అనే మూవీ, ఉషాకిరణ్ సంస్థలోఓచిత్రంలో నటిస్తున్నా.. ఇవన్నీ నాకు వెర్సటైల్ ఆర్టిస్టుగా పేరు తెస్తాయని ఆశిస్తున్నా.

## సందీప్ కిషన్ 'మైఖేల్' ఫస్ట్‌సింగిల్

ప్రామిసింగ్ స్టార్ సందీప్ కిషన్ తన మొదటి పాన్‌ఇండియాచిత్రం 'మైఖేల్' టీజర్‌తో ఆడియెన్స్‌కు మంచి థ్రిల్ అందించారు. ఇపుడు మైఖేల్ నిర్మాతలు బ్లాక్‌బస్టర్ నోట్‌లో మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ ఫస్ట్‌సింగిల్‌ను విడుదల చేశారు.. నువ్వుం టే చాలు.. పాట మ్యూజిక్ చార్ట్‌ల్లో అగ్రస్థానంలో నిలిచే అన్ని బాలలని కలిగి ఉంది.. హంటింగ్ థీమ్‌ను కలిగిఉన్న ఈ పాటను సామ్ సిఎస్ చాలా వండర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు.. సిద్‌శ్రీరామ్ ఆలపిం చారు.. దివ్యాంశ కౌశిక్ తన ఇంటి గేటు తెరచి సందీప్‌కి రొమాంటిక్ సిగ్నల్స్ ఇవ్వటంతో పాట ప్రారంభమవు తుం ది.. రంజిత్ జయకోడి దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పితో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తోంది.. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్‌రావుల జాయిం ట్ ప్రొడక్షన్ వెంచర్. .నారాయణ్‌దాస్ కె.నారంగ్ సమర్పకులుగా ఉన్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది. త్వరలోనే విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.



## 'టాప్‌గేర్'తో ఆది సాగిపోవాలి

### ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్

యంగ్ అండ్ లవ్లీ హీరో ఆదిసాయికుమార్ వరుస సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఇపుడు టాప్‌గేర్‌వేసి మరో యాక్షన్ థ్రిల్లర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారథ్యంలో ఈ టాప్‌గేర్ తెరకెక్కింది. ఆదిత్య మూవీస్ , ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సర్వ హంగులతో ఈసినిమాను రూపొందించారు.. ఈచిత్రం డిసెంబర్30న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖహీరో సందీప్ కిషన్, సాయికుమార్, బెక్కం వేణుగోపాల్, ఎన్.శంకర్, నిర్మాతలు దామోదర ప్రసాద్, అనిల్ సుంకర, రాధామోహన్, నటుడు డిఎన్ రావు, డైరెక్టర్ శేఖర్ సూరి, సత్తిబాబు, నారాయణ్‌గౌడ్ హరీష్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. హీరో సందీప్ కిషన్, డైలాగ్ కింగ్ సాయికుమార్ ఈచిత్రం బిగ్ టికెట్‌ను విడుదలచేశారు. అనంతరం సాయికుమార్ మాట్లాడారు.. మా నాన్నతో మొదలైన ఈ




జర్నీ ఆది వరకు వచ్చిందన్నారు. ఆదిని ఒక క్రికెటర్ అవ్వాలని కోరుకున్నానని, కానీ మెగాస్టార్ చిరంజీవి అన్నయ్య సాంగ్‌తో ఇండస్ట్రీకి వచ్చాడన్నారు.. మంచి సినిమాలు చేసుకుంటూ ముందుకు వెళున్నాడని అన్నారు. అందరూ ఈ చిత్రం ట్రైలర్, టీజర్ బాగుందని మెచ్చుకుంటున్నారని అన్నారు. మంచి కానె ్సప్ట్‌తో వస్తున్నఈసినిమా మా ఆదికి బిగ్‌బ్రేక్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఆది నాకు బెస్ట్‌ఫ్రెండ్ అని, ఈ సినిమాలో తను చాలా బాగా నటించాడని అన్నారు. తనకు ఈసినిమా బిగ్ హిట్ అవ్వటమే కాకుండా ఈ టాప్‌గేర్ సినిమాతో ఆది కెరీర్ బ్రేక్‌లేకుండా సాగిపోవాలి అన్నారు. నూతన సంవత్సరంలో ఆదితో ఒక సినిమా తీయటానికి ప్లాన్‌చేస్తున్నానని అన్నారు. చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడుశశి చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమాచేశానని అన్నారు. హీరో,హీరోయిన్లు ఆది, రియా ఇద్దరూ చాలాబాగా నటించారన్నారు. ఎన్నో హిట్ చిత్రాలకు కెమెరామెన్‌గా పనిచేసిన సాయి శ్రీరామ్ ఈచిత్రానికి అద్భుతమైన విజువల్స్ అందించారన్నారు. ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. హీరో ఆదిసాయి కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి సినిమాలను నిర్మాత శ్రీధర్‌గారు మళ్లీ తీయాలని అన్నారు. శశిగారు చాలా డిడికేషన్ ఉన్న వ్యక్తి అన్నారు. తను ఈసినిమాకు చాలా హార్డ్‌వర్క్‌చేశారన్నారు. హర్ష మంచి మ్యూజిక్ ఇచ్చారన్నారు. ఈసినిమా చాలా బాగా వచ్చిందన్నారు. ఈ మాచిత్రాన్ని అందరూ ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శశి మాట్లాడుతూ, థ్రిల్లర్, సస్పెన్స్ ఇలా అన్ని ఎమోషన్స్ ఉననిలాంటి మంచి కథ ఉన్న సినిమాకు ప్యాషన్ ఉన్న ప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి గారు లభించటంమే కాకుండా ఈసినిమాకు నన్ను సెలక్ట్ చేసుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రియా, సంగీత దర్శకుడు హర్షవర్ధన్, లిరిసిస్ట్ రామజోగయ్యశాస్త్రి, , ప్రముఖ దర్శకుడు శంకర్, నిర్మాత దామోదర్ ప్రసాద్,నిర్మాత అనిల్ సుంకర ,నిర్మాత కెకె రాధా మోహన్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, డైరెక్టర్ శేఖర్ సూరి, డైరెక్టర్ సత్తిబాబు, నటుడు డిఎస్ రావు, దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీవిశ్వనాద్, నటుడు రవిప్రకాష్ మాట్లాడారు.

## 'బేబీ' ఫస్ట్‌సింగిల్‌కు అద్భుత స్పందన

హీరో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం బేబీ.. ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్ , దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా త్వరలోవిడుదలకు సిద్ధమవుతోంది.. బిఫోర్ రిలీజ్ ఈ సినిమా మ్యూజిక్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.. ఇటీవల ఈచిత్రం నుంచివిడుదల చేసిన ఫస్ట్‌సింగిల్ ఓరెండు ప్రేమ మేఘాలిలా పాట స్పోటిఫై వంటి మ్యూజిక్ యాప్స్‌తోపాటు యూ ట్యూబ్‌లో టాప్ 5లో ట్రెండ్‌అవుతోంది. ఈచిత్రానికి విజయ్ బుల్గానిస్ సంగీతం అందిస్తున ఆనరు. త్వరలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



## ఫ్యామిలీ కలిసి చూడదగ్గ 'లక్కీ లక్ష్మణ్'

బిగ్‌బాస్ ఫేమ్ సయ్యద్ సోహైల్, మోక్ష హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం లక్కీలక్ష్మణ్... దత్తాత్రేయ మీడియా గ్యారెంటీడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎఆర్ అభి దర్శకత్వంలో హరిత గోగినేని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 30న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. బిగ్ టిక్కెట్‌ను దర్శకుడు అభి తండ్రి గంగిరెడ్డి ఆవిష్కరించి సోహైల్ తండ్రి సలీమ్‌కు అందించారు.కాగా కొరమీను టీంను ఈ వేడుకకు ఆహ్వానించారు.. ఈసందర్భంగా కొరమీను సినిమా హీరో ఆనంద్ రవి, హీరోయిన్ కిశోరి ధత్రిక్, లక్కీలక్ష్మణ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు



అతిథులుగా హాజరై ఈచిత్రం మంచి విజయంసాధించాలని కోరుకుంటూ ఆల్‌దిబెస్ట్ తెలిపారు. హీరో సోహైల్ మాట్లాడుతూ, తాను ఈస్థాయికి రావటం తెలుగు ప్రజలు కారణమన్నారు.. నా సక్సెస్ వెనుక మా నాన్న ఉన్నారన్నారు. మా నిర్మాత హరితగారు ఈసినిమాను ఓన్‌గా రిలీజ్ చేస్తున్నారని అన్నారు. డైరెక్టర్ అభి ఎంతోకష్టపడ్డారన్నారు. ఇది ఫ్యామిలీ సబ్జెక్ట్ మూవీ అనానరు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు.. తెలుగు ప్రజలే నా ధైర్యం అని అన్నారు. దర్శకుడు అభి, నిర్మాత హరిత గోగినేని, హీరోయిన్ మోక్ష, జుబేదా, కదంబరి కిరణ్, దేవీప్రసాద్, కొరమీను హీరో ఆనంద్‌రవి, కొరమీను హీరోయిన్ కిశోరి, ధత్రిక్, ఆర్పీ పట్నాయక్, నిర్మాత బెక్కం వేణుగోపాల్, సాయిరాజేష్, రాజా రవీంద్ర, ఇయన, మోహబూబ్, సమీర్, రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడారు.

## 'ఏ ఒక్కరినీ డిసప్పాయింట్ చేయదు'

ఆనంద్ రవి హీరోగా మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పెళ్లకూరు సమన్యరెడ్డి నిర్మిస్తున్న చిత్రం కొరమీను.. శ్రీపతి కర్రి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం డిసెంబర్31న గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.. ఈచిత్రాన్ని గంగ ఎంటర్‌టైన్ మెంట్స్, బ్యానర్‌పై మహేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.




ఈసందర్భంగా బుధ వారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.కాగా ఈ ఈవెంట్‌కు లక్కీ లక్ష్మణ్ టీంను కొరమీను టీం ఆహ్వానించింది.. నిర్మాత సమన్యరెడ్డి మాట్లాడుతూ, సినిమా బాగా వచ్చిందన్నారు. ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు శ్రీపతి మాట్లాడుతూ, ఒకప్రేక్షకుడిగా చెబుతున్నానని, ఈచిత్రం రోలర్ కోస్టర్ రైడ్‌లా ఉంటుందన్నారు.. ఆనంద్‌రవి మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ప్రమోట్ చేయటానికి వచ్చిన లక్కీ లక్ష్మణ్ టీంకు థాంక్స్ అన్నారు. అందరినీ అలరించేలా ఈచిత్రం ఉంటుం దన్నారు. కార్యక్రమలో హీరోయిన్ కిషోరి, లక్ష్మీ లక్ష్మణ్ సినిమా డైరెక్టర్,ప్రొడ్యూసర్స్ అభి, హరత, సోహైల్, కమెడియన్ వేణు, రైటర్ లక్ష్మీభూపాల,లిరిక్ రైటర్‌పూర్ణాచారి, లక్ష్మీ ప్రియాంక, హరీష్ ఉత్తమన్, నటుడు శత్రు, సంగీత దర్శకుడు సిద్ధార్ద సదాశివుని, ఇందు, కెమెరామెన్ కార్తీక్ తదితరులు మాట్లాడారు.

## రిలీజ్‌కు ముందే భారీ మొత్తంతో థియేట్రికల్ హక్కులు

### ఎస్5 నో ఎగ్జిట్: దర్శక, నిర్మాతలు భరత్ కోమలపాటి



తారకరత్న , ప్రిన్స్, సునీల్, ఆలీ సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నోఎగ్జిట్.. భరత్ కోమలపాటి (సన్నీ కోమలపాటి) ఈ చిత్రానికి దర్శకత ్వం వహిస్తున్నారు.. శౌరి ఎంటర్‌టైనర్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి , దేవు శామ్యూల్, షేక్ రహీమ్, మెల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలోవిడుదలకు సిద్ధమవుతోంది.. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను దర్శక, నిర్మాతలు భరత్ కోమలపాటి, నిర్మాత రామ్ కొండెపూడి తెలిపారు. భరత్ కోమలపాటి మాట్లాడుతూ తాను 2004లో ఇండస్ట్రీకి వచ్చానని, మొదట్లో హీరో కావాలనే ఆలోచన ఉండేదన్నారు.. ఆ తర్వాత ఓ కార్యక్రమంలో నేనుచేసిన డ్యాన్సులు చూసి బాగా డ్యాన్సులు చేస్తున్నావ్ అంటూ మిత్రులు ఎంకరేజ్ చేశారన్నారు.. ఆ తర్వాత ఆట కార్యక్రమంలో పార్టిసిపేట్ చేశానన్నారు.. ఏ పాట చేసినా దానికో కాన్సెప్ట్ రాసుకోవటం అలవాటైందన్నారు. అలా కొరియోగ్రాఫర్‌గా మంచి పేరొచ్చిందని, పూరి జగన్నాద్‌గారు జ్యోతిలక్ష్మిలో ఓ పాట చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు. ఇలా కొరియోగ్రాఫర్‌గా కొనసాగుతున్నా, నాకు డైరెక్షన్‌పై ప్యాషన్ ఉ ఒడేదన్నారు. ఖాళీగా ఉన్నపుడు రకరకాల కాన్సెప్ట్స్, కథలు రాసేవాడినని, అలా రాసుకున్న కథ ఎస్5 నో ఎగ్జిట్ . అన్నారు. హైదరాబాద్-విశాఖ వెళ్లే ఒక ట్రైన్‌లో ఒక కోచ్ మొత్తం మంటలు అంటుకుంటాయి.. సుబ్బు అనే పాత్రను తారకరత్న పోషించారని అన్నారు. ఆయన సిఎం సాయికుమార్ కుమారుడు, తన పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ కోచ్‌ను బుక్ చేసుకుంటారు.. అందులోని వారంతా బోగీని అలరించుకుని పార్టీచేసుకుంటారు. అపుడు సడెన్‌గా కోచ్ డోర్స్ క్లోజ్ అవుతాయి. నో ఎగ్జిట్ అన్న మాట.. అ తర్వాత అగ్నిప్రమాదం జరుగుతుంది.. అసలా ప్రమాదం ఎందుకు జరిగింది.. ఎలా జరిగింది. అ తర్వాత ఏమైందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందన్నారు. తారకరత్న ఈచిత్రం కోసం45 రోజులు కష్టపడ్డారన్నారు. మరో కీ రోల్‌లో సునీల్ నటన ఆకట్టుకుంటుందన్నారు. అందరినీ నచ్చుతుందనే నమ్మకం ఉందని, ఇకపై దర్శకుడిగానే కొనసాగుతానని అన్నారు. నిర్మాత గౌతమ్ కొండెపూడి మాట్లాడుతూ, భరత్ తనకు మంచి మిత్రుడని, తనకు అన్పించిన పాయిట్స్ స్టోరీస్ చెప్పేవాడని అన్నారు.. ఒక రోజు ఈ కథతో వచ్చాడని, నాకు బాగా నచ్చిందన్నారు. కథ చాలాబాగుంది ప్యాడింగ్ ఆర్టిస్టులతో చేయాలని అన్పించిందన్నారు. కథ ఓకే అయిన వారంలోనే సెట్‌వర్క్ స్టార్ట్‌చేశామని, సాయికుమార్, ఆలీ, సునీల్ వంటి మంచి ప్యాడింగ్‌తో ఎక్కడాకాంప్రమైజ్ కాకుండా నిర్మించామన్నారు. అందుకే ఎంతోమంది డిస్ట్రిబ్యూటర్లు కాంపిటీషన్‌కు వచ్చినా సాగా ఎంటర్‌టైన్‌మెంట్స్‌వారు భారీ అమౌంత్ ఇచ్చి , రిలీజ్ చేస్తున్నారంటే సినిమా మీద ఎంత నమ్మకమో మీరు అర్ధంచేసుకోవచ్చన్నారు. సినిమాటోగ్రాఫర్ గరుడవేగ అంజి మా సినిమాకు పెద్దబలం అన్నారు. దాదాపు 300కుపైగా థియేటర్లలో విడుదల కాబోతోందన్నారు. కచ్చితంగా మా టీం అందరికీ ఈచిత్రంతోమంచి పేరొస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

# వ్యాపారంలో స్ఫూర్తి ప్రదాతలుగా..

వ్యాపారమంటేనే ఓ పరుగు పందెం. ఏ మాత్రం అలసట చూపినా.. వెనకబడే ప్రమాదముంది. అయితేనేం సవాళ్లకు మే సై అంటూ వ్యాపార రంగంలోకి వస్తున్న మహిళలెందరో! నిరాశ, అనుమానాలు, అవమానాలూ.. అన్నింటినీ తట్టుకొని నిలబడి తమ తలరాతను తామే లిఖించుకుంటున్నారు. స్ఫూర్తిప్రదాతలుగా నిలుస్తున్నారు. ఈ ఏడాది ఔరా అనిపించిన కొందరు వీళ్లు..



### మొదటి ఘనత తనదే..

ఆర్థికరంగం అమ్మాయిలకు తగదన్న మాటల్ని తోసి పుచ్చి ఫిన్‌టెక్ రంగంలో దూసుకెళుతోంది రుచి కల్రా ! తొమ్మిదేళ్ల ఉద్యోగానుభవం. ఇక సొంతంగా ఏదైనా చేయాలని భర్తతో కలిసి 2016లో 'ఆఫ్‌బిజినెస్' ప్రారంభించింది. మధ్యతరగతి



అమ్మాయి. ఢిల్లీ ఐఐటిలో ఇంజినీరింగ్, ఐఎస్‌బి, హైదరాబాద్ నుంచి ఎంబిఎ చేసింది. ఇ-వాల్యూ సర్వ్, మెక్సిన్సే వంటి సంస్థలకు పనిచేసింది. కార్పొరేట్‌లకు వ్యాపార, ఆర్థిక సలహాలివ్వడానికి ఎన్నో సంస్థలుంటాయి. చిన్న మధ్య తరహా సంస్థలకు ఆర్థిక అండ ఇచ్చే వారు అరుదు. ఆ పని తానే చేయాలని 2017లో ఫిన్‌టెక్ సంస్థ 'ఆక్సిజో' ప్రారంభించింది. భర్త ఆశిష్ మహాపాత్రతోపాటు మరో ముగ్గురు తనతో కలిశారు. దీనికి 39 ఏళ్ల రుచి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్. ఈ ఏడాది ప్రారంభంలో భర్త సంస్థతోపాటు 'యూనికార్న్' (సంస్థ విలువ రూ.10వేల కోట్లకు పైమాటే) హోదా దక్కించుకొని యూనికార్న్ సంస్థలను నిర్వహిస్తున్న దంపతులుగా నిలిచారు. 'లాభయకరమైన ఫిన్‌టెక్ యూనికార్న్‌ను నిర్వహిస్తోన్న తొలి భారతీయ మహిళ కూడా తనే.

### సాయం వ్యాపారమైంది...

కొందరికి వ్యాపారం కల. బెంగళూరు అమ్మాయి రాజోషి ఘోష్‌కి మాత్రం ఇదో అలవాటు. సింగపూర్ యూనివర్సిటీ నుంచి కంప్యూటేషనల్ జీనోమిక్స్‌లో డిగ్రీ. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ చేసింది. అవెలింక్. టెక్ సలూన్, ఫైండ్ ఎ కడాయి, 34 క్రాస్ వంటి స్టార్టప్‌లను ప్రారంభించింది. తన ఫుడ్ స్టార్టప్ కోసం కోఫౌండర్ తన్మయ్‌తో కలిసి యాప్ తయారు చేసేప్పుడు ఎన్నో సమస్యలొచ్చాయి. అయితే తను వాటిని సులువుగా పరిష్కరించగలిగింది. దాన్ని చూసి ఓ స్నేహితుడు సాయమడిగాడు. ఇలా మరెందరికో చేసిచ్చారు. దీన్నే వ్యాపారంగా మలిస్తే అన్న ఆలోచనతో 2017లో 'హసుర' ప్రారంభమైంది. కన్సల్టేషన్, అప్లికేషన్ తయారీ వంటివన్నీ చేసిస్తుందీ సంస్థ. ఇన్నోవేషన్ విభాగంలో ఎన్నో పురస్కారాలు అందుకున్న 'హసుర'కి ఈ ఫిబ్రవరిలో 'యూనికార్న్' హోదా కూడా దక్కింది.

### మూడేళ్లలో రూ.వంద కోట్లు

కెరియర్ అయినా, వ్యాపారమైనా నచ్చినా దాంట్లో అడుగుపెడితే రాణించడం ఖాయమంటుంది కత్రినా కైఫ్. సినిమా తారగా సుపరిచితురాలైన తను 2019లో 'కే బ్యూటీ'తో వ్యాపారంలోకీ అడుగుపెట్టింది. తను వాడే ప్రతి మేకప్ ఉత్పత్తి గురించీ చాలా పరిశోధన చేస్తుంది. భారతీయుల అన్ని చర్మ తీరులకు తగ్గ ఉత్పత్తులు లభించకపోవడం, జంతు హింస లేనివాటిని అందించాలన్న



ఉద్దేశంతో ఏళ్ల పరిశోధన తర్వాత 'కే బ్యూటీ' ప్రారంభించింది. దాన్నీ ఏడాది రూ.100 కోట్లకు పైగా వ్యాపారంగానూ మలిచింది. ఏ వ్యాపారానుభవమూ లేకుండా ఈ దశకు చేరి 'ఫోర్బ్సు సెల్ఫ్ మేడ్ విమెన్-2022' జాబితాలో చోటునీ దక్కించుకుంది.

ఈ ఏడాది 21 సంస్థలు 'యూనికార్న్'లుగా నిలిస్తే.. వాటిలో ఏడింటికి మహిళలే కోఫౌండర్లు.
• మాబెల్ చకో (ఎపెన్) •షగుఫ్తా అనురాగ్ (లివ్‌స్పేస్)
• స్మితా దియోరా (లీడ్),- శ్రీవిద్యా శ్రీనివాసన్ (అమాగే) •
విల్మా మటిలా (ఫ్రైర్). వీళ్లే కాదు.. ఏ నేపథ్యం లేకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి రాణిస్తున్న మహిళలెందరో.. వాళ్ల స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగడమిక మనవంతు !



### 50లో వ్యాపారం..

ఒక మొక్కనీ పెంచి ఎరుగని అనుజ్ శ్రీవాస్తవ.. వేల మంది రైతులకు ఉపాధి కల్పిస్తోంది. తనది బెంగళూరు అమెరికాలో మార్కెటింగ్ అడ్వర్టైజింగ్ విభాగంలో పనిచేసింది. వ్యవసాయాధారిత దేశమైన భారత్‌లో రైతులెందుకు నష్టాలు చవిచూస్తున్నారో అర్థం కాలేదు. మార్కెట్‌లోనేమో ఆహార పదార్థాలకి విపరీతమైన గిరాకీ. ఈ సమస్యకొక పరిష్కారం కనుక్కోవాలని తిరిగొచ్చి పరిశోధన చేసింది. తులసి, ఆవ, పుదీన వంటి వాటిని పేస్ట్‌లుగా అమ్మితే.. వాటికి అన్యూహమైన డిమాండ్! దీంతో గుడ్‌గావ్‌లో మహిళా రైతుల సాయంతో 2012లో ఆరోగ్యకరమైన స్నాక్స్, డిప్స్, సాస్‌ల ఉత్పత్తి ('విన్ గ్రీన్స్ ఫామ్స్') ప్రారంభించింది. వేల మంది రైతులు, మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఈ సంస్థ వ్యాపారం రూ.400 కోట్లు పైమాటే. ఎన్నో అవార్డులను అందుకొన ఈమె ఈ ఏడాది స్వశక్తితో ఎదిగిన మహిళగా ఫోర్బ్సు జాబితాలోనూ నిలిచింది. ❑

# 14వ పాశురం

ఉజ్గళ్ పుళైక్కడై త్తోట్టత్తువావియుళ్
శెజ్గళునీర్ వాయ్‌నెకిళున్దు ఆమ్బల్
వాయ్ కూమ్బినకాణ్
శెంగల్ పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శంగిడువాన్ పోకిన్ఱార్
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్ వాయ్ పేశుమ్
నంగాయ్! ఎళున్దిరాయ్!
నాణాదాయ్! నావుడైయాయ్!
శంగొడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్
పంగయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్॥
పధ్నాలుగవ పాట



## తిరుప్పావై

మీ తోట బావిలో ఎఱ్ఱకలువలు విరిసె
నల్ల కలువలు ముకుళించె నాతి లేవమ్మా
ధవళ దంతాలు మెరయ, కావి వస్త్రాలు కట్టి,
దేవళాలు తెరచి దేవతార్చన సేయ
తాపసుల బృందాలు తరలివెళ్ళె
మమ్మే లేపదనంచు మాట ఇచ్చిన నీవు
లేశ మాత్రము బిడియంబు లేకపోగ
మైమరచి నిదురించ మర్మమేమి?శంఖ
చక్రాలు చేబూనువాని ఆజానుబాహుని
కమల నయనాల కరుణకురియువాని
మధురగీతాలు పాడుమా మా మంజువాణి

**భావం:** ఎఱ్ఱ తామరలు వికసించినవి, నల్లకలువలు ముడుచుకొన్నవి. జేగురురాళ్ల పొడితో రంగు అద్దిన వస్త్రములతో తెల్లని పలువరుస కలిగిన సన్యాసులు తమ దేవాలయమునకు ఆరాధన చేయుటకు పోవుచున్నారు. ఓ పరిపూర్ణులారా, ఓ సిగ్గులేనిదానా, ఓ మాటనేర్పుగలదానా మధురముగా మాటలాడుదానా శంఖ చక్రములు ధరించిన పొడవైన బాహువుల గల పుండరీకాక్షుని భజించుటకు రావమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** జ్ఞానము కలుగుతుంది.


# భోజనానికి ముందు.. తర్వాత !



హోటల్‌కెళ్తే భోజనం తర్వాత.. తప్పనిసరిగా కాసిని సోంపు పలుకులు రుచి చూస్తాం. లేకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. నోటికి తాజా పరిమళం ఇవ్వడంతోపాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనీ ఈ సోంపు అందిస్తుంది.

- సాధారణంగా భోజనం తర్వాత ఆరుగుదల కోసమని సోంపు తింటాం కదా.. ఈ సారి టిఫిన్‌కీ, భోజనానికి మధ్య కాసిని గింజలు నమిలి చూడండి. ఇలా చేయడం వల్ల మన సాధారణంగా తినేదానికన్నా తక్కువ తింటామట దాదాపుగా పదిశాతం తక్కువ కెలోరీలు అందుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- దీనిలో పీచు చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే సోంపు తిన్న తర్వాత మళ్లీ ఇంకా ఏదో తినాలన్న కోరిక ఉండదు. కడుపు నిండిపోయినట్టుగా ఉంటుంది. బరువు తగ్గాలనుకొనేవారు సోంపుని అలవాటు చేసుకుంటే మంచిది.
- సోంపుతో చేసిన టీని ఎప్పుడైనా తాగారా? వారంలో ఒకసారైనా తాగండి మూత్ర సమస్యలుంటే తొలగిపోతాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లకి ఒత్తిడిని అదుపులో ఉంచే శక్తి ఉంది.
- మంచి నిద్ర పట్టించి, అలసట లేకుండా చేస్తాయి సోంపు గింజలు. దాంతో తెల్లారి చురుగ్గా ఉంటూ వ్యాయామం చేయాలన్న కోరిక మనలో కలుగతుందట. రక్తాన్నిశుద్ధిచేస్తుందీ సోంపు. ❑

# రాతి అందాలు..



మీ ఇంట్లో రాతి పాత్రలేమున్నాయి? మహా అయితే రోలు, తిరగలి ఉండొచ్చు. అపార్ట్‌మెంట్ ఇళ్లలోనూ, పట్టణాల్లోనూ ఉంటే అదికూడా కష్టమే అంటారా? కానీ ఇప్పుడు రాతితో చేసిన వంటపాత్రలు ట్రెండుగా మారాయి. తేలిగ్గా ఉంటే వండుకోవడానికీ, వడ్డించుకోవడానికి కూడా సౌకర్యంగా ఉంటున్నాయి. డైనింగ్ టేబుల్‌పైనా చూడ్డానికి బాగుంటున్నాయి.















### చెలి చిట్కా

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑

# పుదీనా పరోటా

**కావలసినవి :** గోధుమ పిండి- మూడు కప్పులు, పుదీనా- అర కప్పు, పసుపు- పావు టీస్పూన్, కశ్మీరీ కారం । అర టీస్పూన్, జీలకర్ర- ఒక టీసూప్పన్, ధనియాల పొడి - పావు టీస్పూన్, గరంమసాల-పావు టీస్పూన్, అల్లం పేస్టు - ఒక టీస్పూన్, చాట్ మసాల- అరటీస్పూన్, మిరియాలు-పావు టీస్పూన్, నూనె సరిపడా, ఉప్పు- రుచికి తగినంత.



**తయారీ విధానం :** ఒక బౌల్‌లో రెండు కప్పుల గోధుమ పిండి తీసుకుని అందులో పుదీనా, పసుపు, కారం, జీలకర్ర ధనియాల పొడి, గరంమసాల, అల్లం పేస్టు, చాట్‌మసాల, దంచిన మిరియాలు, తగినంత ఉప్పు వేసి, కొద్దిగా నీళ్లు పోసి కలుపుకోవాలి. ఇప్పుడు పిండిని కొద్దిగా తీసుకుని చపాతీలా చేయాలి. పొడి పిండి అద్దుకుంటూ, రోల్ చేసుకుంటూ పరోటాలు తయారుచేసుకోవాలి. చేత్తో కూడా ఒత్తుకోవచ్చు. తరువాత స్టవ్‌పై పెనం పెట్టి నూనె వేసుకుంటూ రెండు వైపుల్ కాల్చుకోవాలి. ఏదైనా కర్రీతో వేడి వేడి పరోటాలు సర్వ్ చేసుకోవాలి. ❑

# మానసిక పరీక్షలు చేయించండి

వ్యధ




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి గత ఏడాదిగా తన గదికే అంకితమై పోయింది. రోజంతా తనగదిలోనే గడుపుతుంది. అప్పుడప్పుడు హాల్లోకి వచ్చి టివి చూస్తుంది. గదిలో ఉంటే సెల్‌ఫోన్ హాల్లో ఉంటే టివి తప్ప వేరే ధ్యాసే లేదు. అతికష్టం మీద ఇంటర్ పాసయ్యింది. తరువాత చదువుమానేసింది బి.టెక్ కష్టమైతే సాధారణ డిగ్రీ అయినా చదవమంటే తన వల్ల కాదంటూ మొండికేసింది. నేను, నాభర్త ఇద్దరం ఉద్యోగులం కావడంతో ఉదయం ఆఫీసులకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకుంటాము. అప్పటి వరకు ఆమెకు ఇతర పనులు, వ్యాపకం ఏమీ ఉండదు. తినడం, సెల్‌ఫోన్, టివితో గడపడం, నిద్రపోవడం తప్ప మరొక పనిచేయదు. 16 ఏళ్ళ అమ్మాయి కనీసం ఇంటిపని, వంటపని కూడ నేర్చుకోలేదు. చదువుకోక పోయినా పెళ్ళయిన తరువాత ఇంటిని చక్కబెట్టుకోవడం కోసం అంతో ఇంతో నేర్చుకోవాలంటే చెవినపెట్టుకోదు. వయస్సులో ఉన్న అమ్మాయిచలాకీగా ఉంటోంది. మేము ఏదైనా మంచి మాటలు చెపితే మాపైనే తిరగబడుతున్నది. ఎంతసేపు టివి చూస్తావని ఆపబోతే చేతిలో ఉన్న రిమోట్ మా మీదకు విసురుతుంది. ఒక్కోసారి నన్ను కొట్టి కిందపడదోస్తుంది. ఆమె ఒకతే అమ్మాయి కావడంతో గారాబంగా పెంచాము. ఇప్పుడు ఎందుకు కొరగాకుండా పోతున్నది. ఆరు నెలల నుంచి బరువు పెరుగుతున్నది అలాగే రుతుక్రమం ఆలస్యం అవుతున్నది తనను మేము సరిగా చూసుకోవడం లేదంటుంది అసలు తాను మా బిడ్డేకాదంటుంది ఒక్కోసారి అర్థం లేని వితండ వాదానికి దిగుతుంది. ఈడు పిల్లతో కలుద్దామని ఆడుకుందామని ఉండదు. రోజు కొంతసేపు బయటికి వెళ్లి వాకింగ్ చేయమన్నా వినడం లేదు. పోనీ ఇంటిలో చిన్న, చిన్న యోగాసనాలు సాధన చేయమన్నా పట్టించుకోవడం లేదు. చదువు అంటే భయంవల్ల అలా ప్రవరిస్తుందని కొందరు అంటున్నారు. ఒక కూతురని గారాబం చేయడం వల్ల మొండిగా తయారయ్యిందని అనేవారు ఉన్నారు. ఆమె ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే దారికొస్తుందని సలహా ఇచ్చింది. అయితే మా అమ్మాయి చేత యే పనీ చేయించలేము. ఎక్కడికీ తీసుకెళ్లలేము. ఈ పరిస్థితుల్లో మాకు సరైన మార్గం చూపండి.

- ఒక సోదరి, చిలకలూరిపేట

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి ప్రవర్తనను బట్టి ఆమె ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని భావించాలి. అయితే నిపుణులు పరీక్షలు చేస్తే తప్ప సమస్య ఏదన్నది స్పష్టంగా తెలియదు. మీ అమ్మాయిలో హార్మోన్ల సమస్య కూడ ఉండవచ్చు. రుతుక్రమం ఆలస్యం అవుతున్నది. బరువుపెరుగుతున్నదంటే ఒత్తిడి, డిప్రెషన్ ఉండవచ్చు. లేదా థైరాయిడ్ సమస్య గావచ్చు. గదికే పరిమితం అవుతున్నదని, అసంబద్ధంగా మాట్లాడుతుందని, చేతిలో ఉన్న వస్తువులు మీదకు విసురుతుందని, మిమ్మల్ని కొడుతుందని చెప్పారు. ఇలాంటి లక్షణాలు తీవ్రమైన డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా ఇతర మానసిక రుగ్మతల్లోను ఉంటాయి. అయితే మీరు రాసిన లక్షణాలు, అందించిన సమాచారాన్ని బట్టి రుగ్మత ఏదన్నది స్పష్టంగా చెప్పలేము. కాగా ప్రతి మానసిక సమస్యను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించవచ్చని చెప్పలేము. శరీరంలో హార్మోన్లు, రసాయనాల అసమతుల్యత ఏర్పడినపుడు ఏర్పడే మానసిక రుగ్మతలకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించడం తప్పనిసరి. అలా కాకుండా దృక్పథం, ఆలోచనలు, ప్రవర్తన, ఉద్వేగాలలో లోపాలు తలెత్తినపుడు కౌన్సెలింగ్ ద్వారా సరిచేయవచ్చు. అలాగే జీవన శైలిలో మార్పు తీసుక రావడం, యోగ, ధ్యానం, అభిరుచులు, వ్యాయామాలు, సమతుల ఆహారం, సత్సంబంధాలు కూడా వ్యక్తిలో మార్పుకు దోహదపడుతాయి. అయితే తీవ్రమైన మానసిక రుగ్మతలకు చికిత్స తప్పనిసరి. అయితే మన సమాజంలో బాగా చదువుకున్న వారు కూడ సైకియాట్రిస్టు వద్దకు వెళ్లడానికి సంకోచిస్తున్నారు. సైకియాట్రిస్టును కలిసే పిచ్చివారని ముద్ర వేస్తారని భావిస్తున్నారు. ఈ భావన పూర్తిగా తప్పు. ప్రతి మానసిక రుగ్మత పిచ్చికాదు. మానసిక రుగ్మతల్లో వందల రకాలు ఉన్నాయి. తీవ్రమైనవి పదుల సంఖ్యలో ఉన్నాయి. సాధారణంగా మానసిక సమస్యలతో బాధపడివారిలో పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. ఏదో తెలియని బాధవెంటాడుతుంది.




ఏకాగ్రత తగ్గిపోతుంది. లేనిపోని భయాలు, వ్యాకులతకు గురవుతుంటారు. ఆలోచనలు మూడ్ (మనసు) మారి పోతుంటాయి. మిత్రులు, స్నేహితులు, బంధువులతో కలవడం మానేస్తుంటారు. నిద్ర సమస్యలు ఎదుర్కొంటుంటారు. అతిగా నిద్ర పోవడం లేదా నిద్రపట్టక పోవడం జరుగుతుంటుంది. అనుమానాలు, భ్రమలు, భ్రాంతులకు గురవుతుంటారు. ఒత్తిడి దినసరి వృత్తిలో ఎదురయే సమస్యలను తట్టుకోలేక బాధపడుతుంటారు. పరిస్థితులను సరిగా అర్థం చేసుకోలేదరు. ఆహారం తీసుకోవడంతో సమస్యలు ఎదురవుతుంటాయి. మితిమీరిన కోపం ఆదేశం ప్రదర్శిస్తుంటారు. ఒక్కోసారి హిసాత్మకంగా ప్రవర్తిస్తుంటారు. శృంగారపర సమస్యలు ఎదురవుతుంటాయి. ఆత్మ హత్యాభావాలు కలుగుతుంటాయి. కొన్ని సందర్భాలలో మానసిక సమస్యలు శరీరంపై ప్రభావం చూపుతుంటాయి. అంటే తల, మెడ, కీళ్ళ , కాళ్ళ నొప్పులు, కడపు, నడుము, వెన్నునొప్పులు కనిపిస్తుంటాయి. గుండెదడ, కళ్ళు తిరగడం లాంటివి జరుగుతుంటాయి. అంటే ఇందులో ఏదో ఒక సమస్య కనిపించగానే మానసిక రుగ్మతగా భావించి భయపడవలసిన పనిలేదు. కొన్ని లక్షణాలు, కొన్ని రోజులు వెంటాడుతుంటే మానసిక రుగ్మతగా భావించి చికిత్స చేయించాలి. మీఅమ్మాయి కొన్ని సమస్యలతో ఏడాది నుంచి బాధపడుతున్నందున మానసిక పరీక్షలు చేయించి చికిత్స ప్రారంభించండి. ❑


# ముత్యాల ముగ్గు



ఎన్. జానకి
సరూర్ నగర్
హైద్రాబాద్



17 చుక్కలు
5 వరుసలు
5 వరకుర





బి.రామలక్ష్మి
కల్లూరు
ఖమ్మం

21 చుక్కలు
మధ్య చుక్క
11 వరకు

### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్,
వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్
మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్
, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

## వన్డే ప్రపంచకప్ జట్టును నడిపించేది
# రోహిత్, పాండ్యలే
### సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో టి20, వన్డే సిరీస్‌లతో టీమిండియా 2023వ సంవత్సరాన్ని ప్రారంభించనుంది. ఇప్పటికే భారత జట్టును బిసిసిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. టి20లకు హార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తాడు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ గాయం కారణంగా పొట్టి సిరీస్‌కు అందుబాటులో ఉండటం లేదు. అయితే లంకతో వన్డే సిరీస్‌కు మాత్రం రోహిత్ వచ్చేస్తాడు. అసలే వచ్చే ఏడాది భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023 టోర్నమెంట్ జరగనుంది. కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ప్రతి మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకోకుండా ఆడనుంది. ఈ క్రమంలో వరల్డ్ కప్‌లో పోటీపడే భారత జట్టుకు రోహిత్ శర్మ డిప్యూటీగా హార్దిక్ ఉంటాడని సీనియర్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కెప్టెన్సీ సామర్థ్యం ఏంటో హార్దిక్ పాండ్య నిరూపించుకొన్నాడని, తప్పకుండా రోహిత్ తర్వాత అతడే సారథి అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కార్తిక్ తెలిపాడు. ఈ ఏడాది చాలామంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు. అయితే అందరిలోకెల్లా పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తానేంటో నిరూపించుకొన్నాడు. ఐపిఎల్‌లో గుజరాత్‌ను విజేతగా నిలిపాడు. అందుకే రోహిత్ శర్మ తర్వాత వైట్‌బాల్ క్రికెట్‌కు నాయకుడిగా అయ్యే అవకాశాలు కెఎల్ రాహుల్ కంటే హార్దిక్ పాండ్యకే ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే వైస్ కెప్టెన్సీ రేసులో కెఎల్‌తో పాండ్య పోటీ పడుతున్నాడు. ప్రపంచకప్ జట్టుకు తప్పకుండా రోహిత్‌కు డిప్యూటీగా పాండ్యనే ఉంటాడు. హార్దిక్ ప్రదర్శన కూడా అత్యుత్తమ స్థాయిలో ఉంది అని డికె వెల్లడించారు. రాహుల్ ద్రవిడ్ ప్రధాన కోచ్‌గా వచ్చిన తర్వాత భారత్ జట్టుకు చాలా మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడం లేదా ఒకేసారి రెండు సిరీస్‌లు ఉన్న సందర్భంలో ఇలా జరిగింది. ఆసియాకప్, టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో రోహిత్ ఎక్కువగా టి20 సిరీస్‌లకు నాయకత్వం వహించాడు. శ్రీలంక వంటి జట్టుతో వన్డేలు ఆడినప్పుడు శిఖర్ ధావన్ సారథ్యం చేపట్టాడు. ఇలా ఒకే ఏడాది ధావన్, హార్దిక్, రిషభ్ పంత్, కెఎల్ రాహుల్ కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించారు. అయితే విభిన్నంగా ప్రయోగాలు చేయడం పెద్ద టోర్నీల్లో టీమిండియా విఫలం కావడానికి ప్రధాన కారణమైందని క్రీడా విశ్లేషకులు అంచనా వేశారు. దీంతో రాబోయే ఆసియా కప్, వన్డే ప్రపంచకప్ వరకు ఎలాంటి ప్రయోగాలు చేపట్టకూడదని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐపిఎల్‌లో రాణించినా ట్రోఫీ నెగ్గని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
### జట్టు ముందున్న ప్రధాన సమస్య బౌలింగ్: ఆకాష్ చోప్రా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఎంత బాగా రాణించినా ఇప్పటివరకు ట్రోఫీ నెగ్గని జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఈ జట్టు ముందు ఇప్పుడు కూడా ఒక ప్రధాన సమస్య కనిపిస్తోంది. అదే బౌలింగ్. గత మూడు సీజన్లలలో వరుసగా ఐపిఎల్ నాకౌట్స్ చేరిన ఆర్సీబి ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గలేదు. గతేడాది చాలా మంది ఆటగాళ్లు ఫామ్‌లో లేకున్నా క్వాలిఫైయర్ 2 చేరింది. కానీ ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో ఓడింది. వచ్చే యేడాది ఆర్సీబీ ముందు ఉన్న ప్రధాన సమస్య బౌలింగ్ విభాగంలో లోపమేనని మాజీ దిగ్గజంఆకాష్ చోప్రా చెప్పాడు. ఆర్సీబి హోం గ్రౌండ్ అయిన చిన్నస్వామి స్టేడియం పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ రాణించే బౌలర్లు బెంగళూరు వద్ద లేరని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఆర్సీబి దగ్గర ఆరో బౌలింగ్ ఆప్షన్ ఉండాలి. లేదంటే చిన్నస్వామి స్టేడియంఆ జట్టు బౌలింగ్ విభాగంపై దయ చూపించదు. అక్కడ చాలా కష్టపడాల్సి వస్తుంది. గతంలో దుబాయ్, యూఎఇ మైదానాల్లో ఆర్సీబికి ఇది పెద్ద సమస్య కాలేదు. కానీ చిన్నస్వామి స్టేడియంలో ఇది చాలా పెద్ద సమస్య అని స్పష్టం చేశాడు. అలాగే ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హాజీల్‌వుడ్ ఈ సారి ఐపిఎల్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతున్నాడు. ఈ విషయాన్ని గుర్తుచేసిన ఆకాష్ చోప్రా అతని స్థానాన్ని తాజాగా కొనుగోలు చేసిన రీస్ టాప్లేతో ఆర్సీబీ భర్తీ చేయడానికి ప్రయత్నించాలని చెప్పాడు. అంతేకానీ డేవిడ్ విల్లేతో హాజిల్‌వుడ్ స్థానాన్ని భర్తీ చేయడం, అదీ ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో సాధ్యం కాదని అభిప్రాయపడ్డాడు. పేసర్లతో పాటు షాబాజ్ అహ్మద్, వానిందు హసరంగ మీదనే ఆధారపడినా కూడా ఆర్సీబీకి కష్టాలు తప్పవన్నాడు. హర్షల్ పటేల్, మహ్మద్ సిరాజ్‌కు కూడా చిన్నస్వామి స్టేడియంలో అంత గొప్ప రికార్డు లేదు. లంక ప్రీమియర్‌లీగ్ చూస్తే హసరంగ కూడా భారీగా పరుగులు సమర్పించుకుంటాడని కనిపిస్తోంది. ఇక చిన్నస్వామి వంటి స్టేడియంలో షాబాజ్ తన కోటా ఓవర్లు వేస్తాడా? అనేది అనుమానమే. అప్పుడు ఈ సమస్యను తీర్చడం కోసం మహిపాల్ లోమ్రోర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే గ్లెన్ మాక్స్‌వెల్ చేత కూడా బౌలింగ్ చేయించాలి. అయితే చిన్నస్వామి స్టేడియంలో బౌలర్లు ఎక్కువ లెంగ్త్ డెలివరీలు వేసే అవకాశం ఉండదు. ఎందుకంటే అది పూర్తిగా బ్యాటింగ్ పిచ్ అని చప్రా వివరించాడు.

ఆట




# సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌కు కెప్టెన్సీ
### ఐసిసి రూల్స్ తెలియక మరోసారి నవ్వుల పాలైన పాక్ ఆటగాళ్లు!

**కరాచీ:** ఐసిసి రూల్స్ తెలియక పాకిస్థాన్ ఆటగాళ్ల మరోసారి నవ్వుల పాలయ్యారు. సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌తో కెప్టెన్సీ చేయించబోయి పరువు తీసుకున్నారు. న్యూజిలాండ్‌లో జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ మూడో రోజు ఆటలో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ అనారోగ్యం కారణంగా మైదానంలోకి రాలేదు. ఈ టెస్టుకు పాక్ వైస్ కెప్టెన్‌ను ప్రకటించకపోవడంతో జట్టును ఎవరు నడిపించాలనే విషయంలో సందిగ్ధత నెలకొంది. బాబర్ స్థానంలో జట్టులోకి వచ్చిన సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ ఎంసిసి రూల్ 24.1.2 ప్రకారం సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ మైదానంలో అధికారిక కెప్టెన్‌గా వ్యవహరించలేదు. దీంతో పాకిస్థాన్ తాత్కాలికంగా కెప్టెన్సీ బాధ్యతలను సర్ఫరాజ్ ఖాన్‌కు అప్పగించింది. నౌమన్ అలీ బౌలింగ్‌లో డెవాన్ కాన్వే ఎల్బీ కోసం అప్పీల్ చేయగా అంపైర్ తిరస్కరించాడు. దీంతో డిఆర్ఎస్ కోసం రిజ్వాన్‌తో మాట్లాడకుండానే సర్ఫరాజ్ థర్డ్ అంపైర్‌కు అప్పీల్ చేశాడు. బాబర్ గైర్హాజరీలో జట్టును సర్ఫరాజ్ ముందుకు నడిపాడని రిజ్వాన్‌కు పగ్గాలు అప్పగించలేదని ఈ విధంగా పాక్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్‌లోనూ ఇలానే రూల్స్ తెలియక పాక్ ఆటగాళ్లు మూల్యం చెల్లించుకున్నారు. భారత్‌తో జరిగిన మ్యాచ్ ఆఖరి ఓవర్లో అంపైర్ నోబాల్ నిర్ణయాన్ని తప్పుబట్టడం తర్వాత డెడ్ బాల్ ఇవ్వాలని కోరడం దాని కోసం నానా యాగీ చేయడం అందరిని విస్మయానికి గురి చేసింది. నోబాల్ అనంతరం కోహ్లీ క్లీన్ బౌల్డ్ అవ్వగా భారత ఆటగాళ్లు పరుగు తీయగా పాక్ ఆటగాళ్లు వ్యతిరేకించారు. చివరకు తప్పు తెలుసుకుని సైలెంట్ అయిపోయారు. కరాచీ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్, అఘా సల్మాన్ శతకాలు చేయడంతో పాకిస్తాన్ 438 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ధీటుగా బదులిస్తోంది. టామ్ లాథమ్ సెంచరీతో చెలరేగగా దేవాన్ కాన్వే తృటిలో శతకం చేజార్చుకున్నాడు. క్రీజులో కేన్ విలియమ్సన్‌తో పాటు టామ్ బ్లండెల్ ఉన్నాడు. టీ బ్రేక్ సమయానికి 101 ఓవర్లలో 4 వికెట్లకు న్యూజిలాండ్ 356 పరుగులు చేసింది. కివీస్ ఇంకా 82 పరుగుల వెనుకంజలో ఉంది.

# ధోనీ కూతురు జీవాకు లియోనల్ మెస్సీ స్పెషల్ గిఫ్ట్!





**న్యూఢిల్లీ:** ఫుట్‌బాల్ దిగ్గజం, ఫిఫా ప్రపంచకప్ విజేత, ఆల్‌టైమ్ గ్రేట్ లియోనెల్ మెస్సీ టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ కూతురు జీవాకు ప్రత్యేక బహుమతి అందచేశాడు. ఖతర్ వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచకప్‌ను గెలిచి కెరీర్‌ను సార్థకం చేసుకున్న మెస్సీ ప్రస్తుతం ఆ సంతోషంలో మునిగి తేలుతున్నాడు. ఈ సంతోషంలో మెస్సీ తన అభిమానులు, ఫాలోవర్లను మాత్రం మరచిపోలేదు. ఇక భారత్‌లోనూ అతనికి పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే. ధోనీ, కోహ్లీ లాంటి క్రికెటర్లు కూడా అతన్ని ఫాలో అవుతుంటారు. ఈ నేపథ్యంలో ధోనీ కూతురు జీవాకు మెస్సి తాను సంతకం చేసిన అర్జెంటీనా జెర్సీని పంపి తన ప్రేమను చాటుకున్నాడు. ఆ జెర్సీని ఇన్‌స్టాలో పోస్టుచేసిన జీవా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది. ఆ జెర్సీపై జీవా కోసం' అని రాసి దాని కింద మెస్సీ సంతకం చేశాడు. గతంలో కూడా మెస్సీ బిసిసిఐ సెక్రటరీ జైషాకు ఇలాంటి జెర్సీనే పంపిన విషయాన్ని స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారుతున్నాయి. ధోనికి క్రికెట్‌తో పాటు ఫుట్‌బాల్ అంటే కూడా చాలా ఇష్టం. క్రికెట్ ప్రారంభించడానికంటే ముందు ధోనీ ఫుట్‌బాల్ ఆడేవాడని గతంలో స్వయంగా అతడే పలు ఇంటర్వ్యూలలో తెలిపాడు. తండ్రి వలె జీవాకు కూడా ఫుట్‌బాల్ అంటే ఇష్టమేనట. ఇక ఫిఫా ప్రపంచకప్ విషయానికొస్తే ఫైనల్లో మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా 4,2 తేడాతో ఫ్రాన్స్‌ను షూటౌట్‌లో చిత్తు చేసింది. నిర్ణీత సమయం, ఎక్స్‌ట్రా టైమ్‌లో ఇరు జట్లు 3,3తో గోల్స్ సమం చేయడంతో మ్యాచ్ ఫలితాన్ని షూటౌట్ ద్వారా తేల్చారు. షూటౌట్‌లో అర్జెంటీనా నాలుగు గోల్స్ చేయగా ఫ్రాన్స్ రెండు గోల్స్ మాత్రమే చేసింది. దీంతో మెస్సీ అండ్ కో. విశ్వ విజేతగా నిలిచింది. కెరీర్‌లో లోటుగా ఉన్న ప్రపంచకప్ మెస్సీ ఖాతాలో చేరింది.

## వాణిజ్యం

# బ్యాంకుల్లో తగ్గిన మొండి బకాయిలు

**ముంబై, డిసెంబరు 28:** భారత్ బ్యాంకుల స్థూల మొండిబకాయిలు సెప్టెంబర్ 2022 నాటికి 5శాతానికి తగ్గాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నివేదిక ఒకటి తెలిపింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో గరిష్టస్థాయికి చేరిన స్థూల మొండి బకాయిలు అటు తర్వాత క్రమంగా దిగి వచ్చాయి. 2022 మార్చిలో ఇది 5.8 శాతానికి తగ్గింది. చెల్లింపుల్లో వైఫల్యాలు తగ్గడం, రికవరీలు మెరుగు పడడం, బకాయిల మాఫీ వంటి అంశాలు స్థూల మొండి బకాయిలు తగ్గడానికి కారణం. ప్రస్తుతం బ్యాంకింగ్ ఒడుదుడుకులను తట్టుకొని నిలబడుతోంది. రుణ నాణ్యత పెరిగింది. మూలధన నిల్వలు పటిష్టంగా ఉన్నాయి. అయితే వడ్డీరేట్ల పెరుగుల, ఆర్థిక మందగమనం వంటి అంశాలు బ్యాంకింగ్ రంగంపై కొంత ప్రతికూల ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. రుణ వృద్ధిరేటు మరెంతో మెరుగుపడాల్సి ఉంది. రుణ పునర్వ్యవస్థీకరణ మొత్తంగా 1.1శాతం పెరిగితే, బడా రుణ గ్రహీతలకు సంబంధించి ఇది 0.5శాతంగా ఉంది. వ్యక్తిగత రుణాలు, చిన్న వ్యాపారాలకు సహాయం చేయడానికి సంబంధించి ప్రవేశపెట్టిన రుణ పునర్వ్యవస్థీకరణ స్కీమ్‌ల వల్ల తగిన ప్రయోజనాలు ఒనగూరుతున్నాయి.



దేశీయంగా బ్యాంకుల స్థూల 2020-21లో ప్రైవేట్ బ్యాంకుల జీఎన్‌పిఎలు 0.2శాతం ఉంటే, 2021-22లో 0.5శాతానికి చేరాయి. బ్యాంకింగ్‌లో 2021-22 నుంచి యూ టర్న్ తీసుకుంది. 2015-16 నుంచి 2019-20 వరకూ వరుసగా ఐదు సంవత్సరాలలో బ్యాంకింగ్ మొత్తంగా నష్టాలను నమోదు చేసుకుంది. 2017-18లో అత్యధికంగా రూ.85,370 కోట్ల నష్టం చోటు చేసుకుంది. తర్వాత స్థానాల్లోకి వెళితే, 2018-19లో రూ.66,636 కోట్లు, 2019-20లో రూ.25,941 కోట్లు, 2015-16లో రూ.17,993 కోట్లు, 2016-17లో రూ.11,389 కోట్లు బ్యాంకింగ్ నష్టాల బాట నడిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం లాభం రూ.66,539కోట్లు. 2020-21 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ.31,816 కోట్లు ఈ పరిమాణం రెట్టింపున కుపైగా పెరిగింది. 2022-23 మొదటి ఆరు నెలల్లో బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్‌లో మంచి పురోగతి నెలకొంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల మొండి బకాయిల కట్టడికి తీసుకున్న చర్యల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభంతో పోలిస్తే ఇది 50శాతం పెరిగి రూ.25,685 కోట్లుగా నమోదయింది. తొలి త్రైమాసికంలో మొత్తం 12ప్రభుత్వరంగ బ్యాంకుల బ్యాంకింగ్ రంగం లాభాలు గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 9.2 శాతం పెరిగాయి.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకు న్నాయి. కానీ వెంటనే కొనుగోళ్ల ఒత్తిడితో మళ్లీ పతనదిశలో కొనసాగాయి. ఇలా రోజంతా లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. చివరికి సెన్సెక్స్ 17.15 పాయింట్ల నష్టంతో 60,910.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.80 పాయింట్లు నష్టపోయి 18,122.50 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, విప్రో, ఐటిసి, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, హెడిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటాస్టీల్, టాటామోటార్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.82 వద్ద నిలిచింది. శీలా ఫోమ్ తమ ప్రత్యర్థి సంస్థ కర్లాన్‌ను రూ.2వేల కోట్లకు కొనుగోలు చేయనుంది. దీంతో కంపెనీ షేరు బుధవారం 1.51శాతం పెరిగి 1,294 రూపాయల వద్ద నిలిచింది. బెస్ట్ స్మార్ట్ మీటరింగ్ పేరిట అదానీ ట్రాన్స్‌మిషన్ అనుబంధ సంస్థలను ప్రారంభించింది.

## టెలికం యూజర్లపై సైబర్ నేరగాళ్ల పంజా

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఇటీవలి కాలంలో వొడాఫోన్ ఐడియా యూజర్లకు 5జి సేవల పేరుతో మోసపూరిత ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఇవి కంపెనీల నుంచి వచ్చాయనుకుంటే మోసపోవడానికి ఆస్కారం ఉంది. ఇప్పటి వరకు మన దేశంలో రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్ కంపెనీలే 5జి సేవలను అందిస్తున్నాయి. వొడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్ నుంచి ఈసేవలు ఇంకా మొదలు కాలేదు. జియో, ఎయిర్‌టెల్ కూడా కొన్ని పట్టణాల్లోనే 5జి సేవలను ఆఫర్ చేస్తున్నాయి. ఆయా పట్టణాల్లోని యూజర్లకు 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయంటూ జియో, ఎయిర్‌టెల్ సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నాయి. అచ్చం ఇదే మాదిరి ఎస్ఎంఎస్‌లు వొడాఫోన్ ఐడియా యూజర్లకు కూడా వస్తున్నాయి.



వాట్సాప్‌కు కూడా ఈ సందేశాలు వస్తున్నాయి. ఈ లింక్ పంపించి, దానిపై క్లిక్ చేయడం ద్వారా 5జి సేవలను పొందవచ్చనే సమాచారం ఉంటోంది. ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఫోన్‌లోకి మాల్వేర్‌ను జొప్పించి సున్నితమైన సమాచారాన్ని నేరగాళ్లు తస్కరిస్తారు. బ్యాంకు ఖాతా తదితర వివరాలు వారి చేతికి వెళ్లాయంటే ఉన్నదంతా వేగంగా ఊడ్చేసే ప్రమాదం లేకపోలేదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఎయిర్‌టెల్, జియో యూజర్లకు కూడా ఇలాంటి సందేశాలను పంపిస్తున్నారు. ఇప్పటి వరకు 5జి సేవలు ఇంకా చేరని పట్టణాల్లోని వారిని సందేశాలతో మోసగించేందుకు సైబర్ నేరస్థులు ప్రయత్నిస్తున్నారు. కనుక వొడాఫోన్ ఐడియా యూజర్లుకానీ, మరే ఇతర నెట్‌వర్క్ యూజర్లు అయినా సరే ఫోన్‌కు వచ్చే సందేశాలకు స్పందించకుండా ఉండడమే మేలు. అది అధికారికంగా కంపెనీ పంపించినసందేశమే అయినా పట్టించుకోవచ్చు. ఫక్షన్ సెట్టింగ్స్‌లోని నెట్‌వర్క్ ఆప్షన్‌లో ప్రిఫర్డ్ నెట్ వర్క్ టైప్ వద్ద 3జి, 4జి, 5జి ఆప్షన్లు కనిపిస్తాయి. 5జి సెలక్ట్ చేసుకుంటే కంపెనీ సేవలు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది.

# స్టార్టప్స్‌లో విదేశీ పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, స్టార్టప్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలతో దేశీయ అంకుర సంస్థల్లోకి కొత్త యేడాదిలో భారీగా విదేశీ పెట్టుబడులు రాగలవని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్యం ప్రోత్సాహ విభాగం కార్యదర్శి అనురాగ్ జైన్ ఈ విషయం తెలిపారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఉందని, మన అంకుర సంస్థల పని తీరును బట్టి చూస్తే త్వరలోనే అంతర్జాతీయగా అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన స్టార్టప్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. స్టార్టప్స్ ఫండ్ ఆఫ్‌ఫండ్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాలను మంచి ఆదరణ ఉంటోంది అని జైన్ పేర్కొన్నారు. ప్రభుత్వం సరళతరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని పాటిస్తుండడం కూడా అంకుర సంస్థల్లోకి మరిన్ని పెట్టుబడులు రావడానికి దోహదపడనుందని ఆయన చెప్పారు. మరోవైపు ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని విని యోగించుకునేందుకు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆసక్తిగా ఉన్నాయని జైన్ తెలిపారు. పలు గ్లోబల్ సంస్థలు తమ తయారీ కార్యకలాపాలను భారత్‌కు మార్చుకునే యోచనలో ఉన్నాయని ఆయన వివరించారు. 14 రంగాల్లో పిఎల్ఐ స్కీములతో రూ.2.74 లక్షల కోట్ల పెట్టుబడులు రాగలవని అంచనా వేస్తున్నట్లు జైన్ చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ, ఫార్మా, టెలికం, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన రంగాలు పెట్టుబడులు, ఉత్పత్తి, విక్రయాలు, ఉద్యోగాల కల్పనలో కీలకంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. దేశీయంగా నవకల్పనలు, అంకుర సంస్థలు, స్టార్టప్ వ్యవస్థలోకి ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం 2016 జనవరి 16న స్టార్టప్ ఇండియా ప్రణాళికను ఆవిష్కరించింది. గణాంకాల ప్రకారం నవంబరు 30 వరకూ దీని కింద 84వేలకుపైగా అంకుర సంస్థలు గుర్తింపు పొందాయి. ఇక స్టార్టప్‌లకు వివిధ దశల్లో అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించేందుకు కేంద్రం ఎఫ్ఎఫ్ఎస్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్, రుణ హామీ పథకం మొదలైనవి అమలు చేస్తోంది. ఎఫ్ఎఫ్ఎస్ కింద 93 ప్రత్యామ్నాయ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ 773 స్టార్టప్స్‌లోకి పెట్టుబడులు పెడుతున్నాయి.




## బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, డిసెంబరు 28:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కొత్త యేడాది నుంచి లాకర్ల నిబంధనలను బ్యాంకులు మార్చేస్తున్నాయి. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగించుకుంటున్న ఖాతాదారులకు బ్యాంకులు సందేశాలు పంపుతున్నాయి. లాకర్ ఒప్పందాన్ని మార్చుకోవాలని అందులో సూచిస్తున్నాయి. వాస్తవానికి ఈ యేడాది ప్రారంభంలోనే లాకర్ నిబంధనల్లో ఆర్‌బిఐ పలు మార్పులు సూచించింది. వాటి ప్రకారం నిబంధనల్లో మార్పులు చేసి, వచ్చే యేడాది ఫస్ట్ నుంచి అమల్లోకి తీసుకురావాలని బ్యాంకులు నిర్ణయించాయి. లాకర్ ఒప్పందంలో బ్యాంకులు ఎలాంటి అనైతిక షరతులు చేర్చడానికి వీల్లేదు. అదే సమయంలో బ్యాంకుల ప్రయోజనాలు దెబ్బతీసేంత ఉదారత్వమూ పనికిరాదు. స్టాంప్ పేపర్‌పై లాకర్ ఒప్పందం జరగాలి. ఇందులో లాకర్ నియమ నిబంధనలు పొందుపరిచి, నకలు కాపీని వినియోగదారుడికి అందించాలి. ఒప్పందం తప్పకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఉండాలి. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకు బిల్డింగ్ కూలిపోవడం, తదితర ప్రమాదాలు జరిగినప్పుడు లాకర్‌కు వసూలు చేసిన ఫీజుకు వంద రెట్లు ఎక్కువ మొత్తాన్ని వినియోగదారుడికి చెల్లించాలి. లాకర్‌రూమ్‌లో కచ్చితంగా సిసిటివి కెమెరాలను అమర్చాలి. వాటి డాటాను 180 రోజుల పాటు జాగ్రత్త చేయాలి. లాకర్ తెరిచిన ప్రతిసారీ వినియోగదారుడికి ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ పంపాలి. మోసాలను అరికట్టేందుకు ఇది ఉపయోగపడుతుంది. కొత్తగా లాకర్ తీసుకునే వినియోగదారుడికి నుంచి మూడేళ్ల అద్దె, ఇతర ఖర్చులకు సమానమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని బ్యాంకులు కోరవచ్చు. అయితే ఇది తప్పనిసరి కాదు. ఇప్పటికే లాకర్ సదుపాయం ఉపయోగిస్తున్న వినియోగదారుడి నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. లాకర్ తీసుకున్న వినియోగదారుడు మరణించిన సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని, నామినీకి లాకర్‌లోని వస్తువులను అప్పగించవచ్చు.




## ప్రభుత్వ రుణ భారం రూ.147 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కేంద్ర ప్రభుత్వ మొత్తం రుణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి రూ.147.19 లక్షల కోట్లకు పెరిగిందని ఆరిక శాఖ తాజా గణాంకాలు వెల్లడించాయి. జూన్ త్రైమాసికం ముగిసేనాటికి ఈ పరిమాణం 145.72 లక్షల కోట్లు. అంటే మొదటి త్రైమాసికం నుంచి రెండవ త్రైమాసికానికి ప్రభుత్వ రుణభారం ఒకశాతం పెరిగింది. మొత్తం రుణ భారంలో సెప్టెంబర్ ముగిసే నాటికి పబ్లిక్ డెట్ వాటా 89.1 శాతం. జూన్ 30 నాటికి ఈ విలువ 88.3 శాతం. దీని పరిధిలోకి వచ్చే డేటెడ్ సెక్యూరిటీల్లో 29.6శాతం మేర ఐదు సంవత్సరాల కన్నా తక్కువ కాల పరిమితిలో మెచ్యూర్ అవడానికి సంబంధించినది. డేటెడ్ సెక్యూరిటీల ద్వారా ప్రభుత్వం రెండవ త్రైమాసికంలో సమీకరించాల్సిన నోటిఫై మొత్తం రూ.4,22,000 కోట్లు కాగా, సమీకరించింది రూ.4,06,000 కోట్లు. రీపేమెంట్లు రూ.92,371.15 కోట్లు. కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల్లో కమర్షియల్ బ్యాంకుల వెయిటేజ్ సెప్టెంబర్ 38.3 శాతం ఉంటే, జూన్ త్రైమాసికానికి ఈ రేటు 38.04 శాతంగా ఉంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకుల్లో ప్రభుత్వం చేసిన మొత్తం రీకేపిటలైజేషన్ పరిమాణం మొత్తం రూ.2,90,600 కోట్లు. ప్రైవేట్ రంగ బ్యాంకుగా వర్గీకరణ జరిగిన ఐడిబిఐ బ్యాంకుకు రీకేపిట లైజేషన్ విలువ రూ.4,557 కోట్లు. 2021 సెప్టెంబరు 24 నాటికి భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వల పరిమాణం 638.64 బిలియన్ డాలర్లు అయితే, 2022 సెప్టెంబర్ 30 నాటికి ఈ విలువ 532.66 బిలియన్ డాలర్లకు తగ్గాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.